RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

# లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి

లోకల్ గైడ్ www.localguidenews.com
తెలంగాణ
విలేకరులు కావలెను
సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి
8977761499/9110308094

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,260 | పేజీలు -12 | బుధవారం -22 - జూలై - 2026 | వెల రూ.2/-

## మామిడి, అరటి వంటి ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్ కల్పనే లక్ష్యం



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ ఏడాది దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో కుదిరిన మరో కీలక ఒప్పందం కార్యరూపం దాల్చే దిశగా ముందడుగు పడింది. 2లో

## హమాస్ కొత్త అధినేతగా ఖలీల్ అల్ హయ్యా

2024 అక్టోబర్‌లో ఇజ్రాయెల్ దాడుల్లో యాహ్యా సిన్వర్ హతం



- అంతర్గత ఎన్నికల ద్వారా బాధ్యతలు చేపట్టిన హమాస్ సీనియర్ నేత
- ఖతార్ కేంద్రంగా పనిచేస్తున్న ఖలీల్ అల్ హయ్యా
- చర్చల్లో హమాస్ తరపున ముఖ్య సంప్రదింపులకర్తగా హయ్యా
- ఇజ్రాయెల్ దాడుల నుంచి ప్రాణాలతో బయటపడిన 64 ఏళ్ల నేత

2లో

## ఇరాన్‌పై ఆగని అమెరికా దాడులు.. హర్మూజ్ జలసంధిలో తీవ్ర ఉద్రిక్తత

ఇరాన్‌పై మరోసారి సైనిక దాడులు చేపట్టిన అమెరికా



- వరుసగా పదో రోజు కూడా కొనసాగిన దాడుల పరంపర
- అమెరికా స్థావరాలపై ప్రతీకార దాడులు చేశామన్న ఇరాన్
- హోర్ముజ్ జలసంధిలో వాణిజ్య నౌకలపై ఆంక్షలు

2లో

# యువత భవిష్యత్ కోసం రాహుల్ గాంధీ పోరాటం

### ఢిల్లీలో విద్యార్థులపై లాఠీఛార్జీకి బాధ్యత వహిస్తూ ప్రధాని మోదీ రాజీనామా చేయాలి

- ★ రాహుల్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రధాని నివాసం వద్ద ధర్నా
- ★ దేశవ్యాప్తంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంకా గాంధీ మద్దతుగా నిలిచారు



హైదరాబాద్: యువత భవిష్యత్ కోసం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఢిల్లీలో విద్యార్థులపై లాఠీఛార్జీకి బాధ్యత వహిస్తూ ప్రధాని మోదీ రాజీనామా చేయాలని రాహుల్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రధాని నివాసం వద్ద ధర్నా చేపట్టారు. ఈ ఆందోళనకు మద్దతు తెలుపుతూ సీఎం రేవంత్‌రెడ్డి 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. దేశవ్యాప్తంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంకా గాంధీ మద్దతుగా నిలిచారని చెప్పారు. యంగ్ ఇండియాకు కాంగ్రెస్ అండగా ఉంటుందని సీఎం పేర్కొన్నారు.

# నీట్ పేపర్ లీక్ దోషులకు అత్యంత కఠిన శిక్ష విధించాలి

### విద్యార్థుల ఆందోళనల వేళ.. నీట్ లీక్‌పై ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు

- పరీక్షల నిర్వహణకు పటిష్ఠమైన వ్యవస్థను నిర్మించాలని సూచన
- పార్లమెంటు ముట్టడికి యత్నించిన విద్యార్థులపై లాఠీఛార్జ్, టియర్ గ్యాస్ ప్రయోగం
- విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ఆందోళనకారుల డిమాండ్
- నిరసనకారులతో కేంద్ర మంత్రి జేపీ నడ్డా చర్చలు.. కొనసాగుతున్న ఉత్కంఠ



ఢిల్లీ: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఈ ఘటనకు బాధ్యులైన మిగతా 2 లో



## మంగళగిరిలో శాశ్వత ఇంటి పట్టాలు పంపిణీ చేసిన మంత్రి నారా లోకేశ్

- నారా లోకేశ్ వచ్చిన తర్వాతే మాకు గుర్తింపు వచ్చింది...
- మంగళగిరిలో ఇంటి పట్టాల లబ్ధిదారుల హర్షం
- ఎన్నికల హామీని నిలబెట్టుకున్నారని లబ్ధిదారుల హర్షం
- లోకేశ్ వచ్చిన తర్వాతే తమకు గుర్తింపు దక్కిందని స్థానికుల ఆనందం
- దశాబ్దాల తమ నిరీక్షణకు తెరపడిందని లబ్ధిదారుల భావోద్వేగం

మంగళగిరి: మంగళగిరి నియోజకవర్గంలో పేదలకు 2లో



## సనాతన ధర్మం గురించి మాట్లాడే కూటమి నేతలు ఇక్కడకు వచ్చి అక్రమ మైనింగ్ చూడాలి: బొత్స

- యలమంచిలి నియోజకవర్గంలో పంచదార్ల కొండపై కూటమి నేతలు అక్రమ మైనింగ్ చేస్తున్నారన్న బొత్స
- కొండల రక్షణ కోసం తాము ధర్మ పోరాటం చేస్తున్నామని వెల్లడి
- స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే ఇద్దరూ కలిసి దోపిడీ చేస్తున్నారని ఆరోపణ

2లో



## ఆగస్టు 30లోగా తనిఖీలు పూర్తి కావాలి బీసీ గురుకులాలపై మంత్రి పొన్నం ఆదేశాలు

- విద్యార్థులకు విద్యతో పాటు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడమే లక్ష్యమన్న పొన్నం
- ప్రతి ఆర్‌సీవో కచ్చితంగా వారానికి మూడు రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆదేశం
- తాను కూడా ప్రతి నెల కనీసం 15 గురుకులాల్లో తనిఖీలు నిర్వహిస్తానని వెల్లడి

2లో

# నీట్ అక్రమాలపై ప్రధాని సమాధానం చెప్పాలి

### ప్రధాని నివాసం వద్ద కాంగ్రెస్ భారీ నిరసన

- మోదీ నివాసం వద్ద ధర్నా చేస్తున్న రాహుల్ గాంధీతో కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ భేటీ
- ఆందోళనలో రాహుల్ గాంధీని కలిసిన కేంద్రమంత్రి జితేంద్ర సింగ్
- ర్యాలీలో పాల్గొన్న ప్రియాంక గాంధీ, ఖర్గే, ఇతర ముఖ్య నేతలు
- పార్లమెంటులో చర్చకు పట్టుబడుతున్న విపక్షాలు



ఢిల్లీ: నీట్ పరీక్ష అక్రమాలు, విద్యార్థులపై లాఠీచార్జి అంశాలపై దేశ రాజధాని ఢిల్లీలో కాంగ్రెస్ చేపట్టిన నిరసన కార్యక్రమం ఆసక్తికర పరిణామాలకు వేదికైంది. లోక్ కల్యాణ్ మార్గ్‌ఓ ప్రధాని నరేంద్ర మోదీ నివాసం వద్ద ధర్నా చేస్తున్న రాహుల్ గాంధీని కేంద్ర సహాయ మంత్రి మిగతా 2 లో



## ఉత్తమ్ కుమార్ రెడ్డి మాటలు నమ్మిన రైతులు తీవ్రంగా నష్టపోయారు: హరీశ్ రావు

- దేవాదుల నుంచి నీళ్లు రాక రైతులు నష్టపోయారన్న హరీశ్
- దేవాదుల కింద ఎన్ని రిజర్వాయర్లు ఉన్నాయో కూడా ఉత్తమ్ కు తెలియదని ఎద్దేవా
- నీళ్ల నిర్వహణపై ప్రభుత్వానికి అవగాహన లేదని విమర్శ

హైదరాబాద్: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యలను నమ్మి దేవాదుల ప్రాజెక్టు కింద నారుమడులు పోసుకున్న రైతులు ఇప్పుడు నీళ్లు లేక మిగతా 2 లో

# వరికి ప్రత్యామ్నాయంగా ఇతర పంటలు సాగుచేయాలి

### పంటల నిర్వహణ, గృహ అవసరాల కోసం సంప్రదాయేతర ఇంధన వనరులు వినియోగించుకోవాలి

**లోటు వర్షపాతం, విద్యుత్తు వినియోగం, ఉత్పత్తి, జలాశయాల్లో నీటి నిల్వలు, భూగర్భ జలాల లభ్యత, తాగునీరు వంటి అంశాలపై ఎప్పటికప్పుడు ప్రభుత్వం సమీక్షిస్తోంది**



హైదరాబాద్: రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై సీఎం రేవంత్‌రెడ్డి నిరంతరం సమీక్ష నిర్వహిస్తున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో ప్రణాళికా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. లోటు వర్షపాతం, విద్యుత్తు వినియోగం, ఉత్పత్తి, జలాశయాల్లో నీటి నిల్వలు, భూగర్భ జలాల లభ్యత, తాగునీరు వంటి అంశాలపై ఎప్పటికప్పుడు ప్రభుత్వం సమీక్షిస్తోందని చెప్పారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో వరి, పత్తికి ప్రత్యామ్నాయంగా ఇతర పంటలు సాగు చేసుకోవాలని భట్టి విక్రమార్క సూచించారు. వేసవిని తలపించే రీతిలో విద్యుత్తు వినియోగం పెరిగిపోతున్న దృష్ట్యా పంటల నిర్వహణ, గృహ అవసరాల కోసం సంప్రదాయేతర ఇంధన వనరులు వినియోగించుకోవాలన్నారు. ఇలాంటి సదస్సులు జిల్లాల వారీగా నిర్వహించి అన్నివర్గాల ప్రజలను భాగస్వాములను చేసి పూర్తిస్థాయి చైతన్యం తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.



## 'సమాధానం చెప్పాల్సింది లాఠీలతో కాదు'.. కాక్రోచ్ పార్టీ ర్యాలీకి కేటీఆర్ మద్దతు

- విద్యార్థులపై పోలీసు చర్యలను ఖండించిన కేటీఆర్
- ప్రతి పౌరుడికి ప్రశ్నించే హక్కు ఉందని వ్యాఖ్య
- విభేదాల గొంతు నొక్కే ప్రయత్నం ఆపాలంటూ కేంద్రానికి చురకలు
- విద్యార్థులకు సంఘీభావం ప్రకటించిన బీఆర్ఎస్ నేత
- ఈ ప్రతిఘటనను పది నెలల క్రితమే ఊహించినట్లు వెల్లడి

2లో

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



# మంగళగిరిలో శాశ్వత ఇంటి పట్టాలు పంపిణీ చేసిన మంత్రి నారా లోకేశ్



మంగళగిరి: మంగళగిరి నియోజకవర్గంలో పేదలకు శాశ్వత ఇంటి పట్టాలు అందిస్తామన్న హామీని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ నిలబెట్టుకున్నారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో మంగళవారం నిర్వహించిన 'మన ఇల్లు-మన లోకేశ్' కార్యక్రమంలో ఆయన వందలాది మంది లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా, దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న తమ కల నెరవేరిందంటూ లబ్ధిదారులు ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు. లోకేశ్ వచ్చిన తర్వాతే తమకు ఓ గుర్తింపు లభించిందని పలువురు భావోద్వేగంతో తెలిపారు. గతంలో ఎన్నికల ప్రచార సమయంలోనూ, యువగళం పాదయాత్ర సందర్భంగానూ మంగళగిరిలో అర్హులైన పేదలందరికీ శాశ్వత గృహ హక్కు పట్టాలు అందిస్తానని లోకేశ్ హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ హామీని నెరవేర్చే దిశగా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులకు పట్టాలతో పాటు నూతన వస్త్రాలు అందించి, భోజన సౌకర్యం కల్పించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు తమ అనుభవాలను, ఆనందాన్ని పంచుకున్నారు.

లబ్ధిదారులు ఏమన్నారంటే..

1. వల్లా భవాని (సలాం సెంటర్, తాడేపల్లి): గత 15 ఏళ్లుగా తాడేపల్లిలో ఉంటున్నాం. లోకేశ్ గారు ఇంటి పట్టాలు ఇస్తారని ఆశగా ఎదురుచూశాం. మొదట్లో కొంచెం అనుమానం ఉన్నా, మా ఆకాంక్షలను ఆయన నెరవేర్చారు. మాకు నూతన వస్త్రాలు బహూకరించి పట్టా అందించిన లోకేశ్ గారికి ధన్యవాదాలు.

2. తురకా శివగురవమ్మ (తాడేపల్లి): 20 ఏళ్లుగా ఇంటి పట్టా కోసం ఎదురుచూస్తున్నాం. పేదలకు శాశ్వత ఇంటి పట్టాలు అందిస్తామని లోకేశ్ గారు ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నారు. చాలా సంతోషంగా ఉంది. మంగళగిరి నుంచి ఆయనే మళ్లీ మళ్లీ గెలవాలి.

3. షేక్ మోతి (ఉండవల్లి): మొదటి విడతలో పట్టా రాక బాధపడ్డాం. ఇప్పుడు రెండో విడతలో మాకు లోకేశ్ గారు మాకు పట్టా ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది. లోకేశ్ గారు మంగళగిరిని, రాష్ట్రాన్ని బాగా అభివృద్ధి చేస్తున్నారు. ఈ సారి నా ఓటు ఆయనకే.

4. ఎన్.హరినాథ్(ప్రసాదరావు, ప్రభావతి (పోలకంపాడు, తాడేపల్లి): గత పదేళ్లుగా పోలకంపాడులో ఉంటున్నాం. మాకు శాశ్వత పట్టా అందించి లోకేశ్ గారు ఎంతో మేలు చేశారు. ఆయనకు జీవితాంతం రుణపడి ఉంటాం. మళ్లీ ఆదే ప్రభుత్వం రావాలి.

5. ఫాతిమున్నీసా (ప్రకాష్ నగర్ క్వారీ): ఈ రోజు మాకు, మా కుమారులకు లోకేశ్ గారు శాశ్వత ఇంటి పట్టా ఇచ్చారు. ఇప్పటివరకు మాకు గుర్తింపు లేదు. లోకేశ్ గారు వచ్చాకే గుర్తింపు వచ్చింది. మళ్లీ తండ్రీకొడుకులు చంద్రబాబు గారు, లోకేశ్ గారే రావాలి.

6. తన్నీరు వెంకటేశ్వరరావు, జనమ్మ (తాడేపల్లి): 40 ఏళ్లుగా తాడేపల్లిలో ప్రభుత్వ భూమిలో ఉంటున్నాం. గతంలో మమ్మల్ని ఎవరూ పట్టించుకోలేదు. నీరు, కరెంట్ లేక ఇబ్బంది పడ్డాం. ఇప్పుడు లోకేశ్ గారు శాశ్వత పట్టా అందించి అన్నీ సమకూర్చారు.

7. మనిపల్లి బుజ్జి, సీత (డ్రైవర్ కాలనీ, ప్రకాష్ నగర్): 15 ఏళ్లుగా ప్రకాష్ నగర్‌లో ఉంటున్నాం. లోకేశ్ గారు ఎన్నికల ముందు మాట ఇచ్చారు, నిలబెట్టుకున్నారు. ఇంటికి పెద్ద కొడుకులా అండగా నిలిచారు. మేం ఆయన వెంటే ఉంటాం.

8. బాయిన సాయి కుమారి (నులకపేట): గత 40 ఏళ్లుగా నులకపేటలో ఉంటున్నాం. ఇంటి పట్టా లేక ఎన్నో ఇబ్బందులు పడ్డాం. లోకేశ్ గారు ఇచ్చిన మాట నిలబెట్టుకుని శాశ్వత ఇంటి పట్టా అందించారు. ఆయనకు మా ధన్యవాదాలు.

9. షేక్ గౌసియా (తాడేపల్లి): 20 ఏళ్లుగా తాడేపల్లిలో ఉంటున్నా, మాకు గుర్తింపు లేదు. ఎవరు వచ్చి ఇల్లు కూలగొడతారోనని భయంతో బతికాం. లోకేశ్ గారు వచ్చి మాకు గుర్తింపు ఇచ్చారు. సొంత ఇంట్లో ఉంటున్నామనే భావన ఇప్పుడే కలిగింది.

10. షేక్ ఆయేషా బేగం, షేక్ బాజి బాబు (సర్వశాలీ బజారు, తాడేపల్లి): 20 ఏళ్లుగా ఇక్కడే ఉంటున్నాం. గతంలో చాలా మంది హామీ ఇచ్చినా ఎవరూ నెరవేర్చలేదు. లోకేశ్ గారు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. మంగళగిరి అభివృద్ధి చెందాలంటే ఆయనే మళ్లీ మళ్లీ రావాలి.

## ఇరాన్‌పై ఆగని అమెరికా దాడులు..
# హార్ముజ్ జలసంధిలో తీవ్ర ఉద్రిక్తత

ఢిల్లీ: అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు పరాకాష్ఠకు చేరుకున్నాయి. హార్ముజ్ జలసంధిలో వాణిజ్య నౌకలకు ముప్పుగా పరిణమించిన ఇరాన్ సైనిక సామర్థ్యాన్ని దెబ్బతీసే లక్ష్యంతో అమెరికా సోమవారం మరోసారి దాడులకు తెగబడింది. వరుసగా పదో రోజు కూడా ఈ దాడులు కొనసాగడం గమనార్హం. అమెరికా సెంట్రల్ కమాండ్ (సెంట్‌కామ్) ఈ వివరాలను వెల్లడించింది. తమ కమాండర్-ఇన్-చీఫ్ ఆదేశాల మేరకు ఈ దాడులు నిర్వహించినట్లు పేర్కొంది. ఇరాన్‌కు చెందిన సైనిక కమాండ్ కేంద్రాలు, వాయు రక్షణ వ్యవస్థలు, తీరప్రాంత నిఘా కేంద్రాలు, నౌకాదళ ఆస్తులు, క్షిపణి మరియు డ్రోన్ ప్రయోగ కేంద్రాలే లక్ష్యంగా ఈ దాడులు జరిగాయని తెలిపింది. మరోవైపు, అరేబియా సముద్రంలో అమెరికా నౌకాదళం తన దిగ్బంధనాన్ని కొనసాగిస్తోంది. సోమవారం నాటికి, ఇరాన్ ఓడరేవులకు రాకపోకలను నియంత్రించే క్రమంలో ఏడు వాణిజ్య నౌకలను దారి మళ్లించినట్లు అధికారులు వెల్లడించారు.

అమెరికా దాడులకు ప్రతీకారంగా జోర్డాన్, కువైట్‌లోని అమెరికా సైనిక స్థావరాలపై క్షిపణులు, డ్రోన్లతో దాడులు చేసినట్లు ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ ప్రకటించింది. ఈ దాడుల వల్ల అమెరికాకు చెందిన విమానాలు, రాడార్ వ్యవస్థలు దెబ్బతిన్నాయని పేర్కొంది. అమెరికా జరిపిన తాజా దాడుల నేపథ్యంలో ఇరాన్‌లోని పలు ప్రాంతాల్లో భారీ పేలుళ్లు సంభవించినట్లు స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ప్రయత్నాలు విఫలమైన నేపథ్యంలో, ఈ పరస్పర దాడులు మరింత తీవ్రతరమయ్యాయి.

# హమాస్ కొత్త అధినేతగా ఖలీల్ అల్ హయ్యా

ఢిల్లీ: పాలస్తీనా సాయుధ పోరాట గ్రూప్ హమాస్ తమ నూతన అత్యున్నత నాయకుడిగా ఖలీల్ అల్ హయ్యాను అధికారికంగా ఎన్నుకుంది. 2024 అక్టోబర్‌లో ఇజ్రాయెల్ సైన్యంతో జరిగిన ఎదురుకాల్పుల్లో హమాస్ అధినేత యాహ్యా సిన్వర్ మరణించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఐదుగురు సభ్యుల కౌన్సిల్ నేతృత్వంలో కొనసాగిన హమాస్, ఇప్పుడు తన అంతర్గత ఎన్నికల ద్వారా 64 ఏళ్ల ఖలీల్ అల్ హయ్యాను పూర్తిస్థాయి అధినేతగా ప్రకటించింది. ఇస్మాయిల్ హనియే, యాహ్యా సిన్వర్ వంటి అగ్రనేతలు వరుసగా మరణించిన నేపథ్యంలో, ఖతార్ రాజధాని దోహా కేంద్రంగా హమాస్ రాజకీయ వ్యవహారాలను నడిపిస్తున్న అల్ హయ్యా చేతికి సంపూర్ణ నాయకత్వ బాధ్యతలు వచ్చాయి. హమాస్ వ్యవస్థాపక సభ్యుడైన అల్ హయ్యా, గాజాలో ఇజ్రాయెల్ దాడుల వేళ కాల్పుల విరమణ ఒప్పందాలు, బందీల విడుదల అంశాలపై మధ్యవర్తిత్వ చర్చల్లో హమాస్ తరఫున ప్రధాన ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారు. ఇజ్రాయెల్ దాడుల్లో తన కుమారులు, మనవళ్లు సహా కుటుంబ సభ్యులను కోల్పోయిన ఆయన, పలుమార్లు తనపై జరిగిన హత్యాయత్నాల నుంచి సురక్షితంగా బయటపడ్డారు. 2025లో దోహాలో ఆయన ఉన్న ప్రాంగణంపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు జరిపినప్పటికీ ఆయన ప్రాణాలతో బయటపడ్డారు. ఇరాన్, సిరియా వంటి దేశాలతో అత్యంత సన్నిహిత సంబంధాలు కలిగిన అల్ హయ్యా ఎంపికతో, ఇజ్రాయెల్-హమాస్ పోరాటంలో ముందుముందు ఎలాంటి మార్పులు రానున్నాయన్న అంశంపై ఆసక్తి నెలకొంది.

## ఉగ్రవాదం ఆపితేనే నదీ జలాలపై కొత్త ఒప్పందం..
# పాక్‌కు తేల్చి చెప్పిన భారత్

ఢిల్లీ: ఆరు దశాబ్దాలకు పైగా కొనసాగుతున్న సింధూ నదీ జలాల ఒప్పందంపై భారత్ కీలక వైఖరి వెల్లడించింది. ప్రస్తుత అమల్లో ఉన్న రూపంలో ఈ ఒప్పందం మళ్లీ అమల్లోకి వచ్చే అవకాశమే లేదని ప్రభుత్వ వర్గాలు తేల్చి చెప్పాయి. భవిష్యత్తులో నదీ జలాల పంపిణీపై ఏదైనా కొత్త వ్యవస్థ ఏర్పడాలంటే.. పాకిస్థాన్ ఉగ్రవాదానికి పూర్తిగా స్వస్తి చెప్పాల్సిందేనని స్పష్టం చేశాయి. ప్రస్తుత ఒప్పందం నుంచి పూర్తిగా వైదొలగే ఆలోచన కూడా భారత్‌కు లేదని సంబంధిత వర్గాలు తెలిపాయి. అయినప్పటికీ దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా ఉండే ఏ అంతర్జాతీయ ఒప్పందాన్నైనా రద్దు చేసుకునే హక్కు సార్వభౌమ దేశంగా భారత్‌కు ఉంటుందని పేర్కొన్నాయి. ఇకపై పాకిస్థాన్ తీసుకునే చర్యలపైనే ఒప్పంద భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని తెలిపాయి. ఒప్పందం నిలిపివేయడం వల్ల పాక్‌లో నీటి కొరత ఏర్పడిందన్న ఆరోపణలను కూడా భారత్ కొట్టిపారేసింది. ఆ దేశంలో నీటి నిల్వ సామర్థ్యం తక్కువగా ఉండటం, లీకేజీలు, రాష్ట్రాల మధ్య జల వివాదాలే అసలు సమస్యలని వివరించింది. అంతర్గత వైఫల్యాలను భారత్‌పై నెట్టివేసేందుకు ఇస్లామాబాద్ తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపించింది. ఉగ్రవాద నిర్మూలన విషయంలో కూడా పాకిస్థాన్ ఎలాంటి విశ్వసనీయ చర్యలు తీసుకోలేదని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. ఐక్యరాజ్యసమితి నిషేధిత జాబితాలో ఉన్న వ్యక్తులు, సంస్థలు ఇప్పటికీ అక్కడ బహిరంగంగా కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయని తెలిపాయి. నియంత్రణ రేఖ వెంబడి ఉగ్రవాద కదలికలు కొనసాగుతున్నట్లు భారత భద్రతా సంస్థలకు సమాచారం అందుతోందని వెల్లడించాయి. సింధూ నదీ జలాల ఒప్పందంలోని వివాద పరిష్కార విధానాన్ని కూడా పాకిస్థాన్ దుర్వినియోగం చేస్తోందని భారత్ ఆరోపించింది. కిషన్‌గంగా, రాట్లే, బగ్లిహార్, సలాల్, పాకల్‌దుల్ వంటి జలవిద్యుత్ ప్రాజెక్టులపై పదేపదే అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ భారత అభివృద్ధి పనులను ఆలస్యం చేసిందని పేర్కొంది. చిన్న జలవిద్యుత్ ప్రాజెక్టులను కూడా వివాదాల పేరుతో అడ్డుకునేందుకు ప్రయత్నించిందని తెలిపింది.

## ఆగస్టు 30లోగా తనిఖీలు పూర్తి కావాలి బీసీ
# గురుకులాలపై మంత్రి పొన్నం ఆదేశాలు

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలోని బీసీ గురుకుల విద్యాసంస్థల నిర్వహణ, విద్యార్థుల వసతులపై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కఠిన నిబంధనలు విధించారు. బీసీ గురుకుల రీజనల్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్‌లతో (ఆర్‌సీఓ) కీలకమైన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన... రాబోయే ఆగస్టు 30వ తేదీ నాటికి రాష్ట్రంలోని అన్ని బీసీ గురుకుల విద్యాసంస్థల్లో క్షేత్రస్థాయి తనిఖీలను పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన గడువు విధించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పూర్తి సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడమే ప్రభుత్వ ప్రాధాన్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ విధివిధానాల్లో భాగంగా ప్రతి ఆర్‌సీఓ కచ్చితంగా వారానికి మూడు రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించి, కనీసం ఆరు గురుకుల విద్యాసంస్థలను తనిఖీ చేయాలని మంత్రి ఆదేశించారు. విధుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని హెచ్చరించిన ఆయన, స్వయంగా తాను కూడా ప్రతి నెలా కనీసం 15 గురుకులాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని వెల్లడించారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా ఎక్కడా ఫుడ్ పాయిజనింగ్ వంటి ఘటనలు జరగకుండా ఆహార నాణ్యతపై ప్రత్యేక నిఘా పెట్టాలని అధికారులకు సూచించారు. చదువుతో పాటు క్రీడలు, కళలు, వ్యక్తిత్వ వికాసానికి ప్రాధాన్యమిస్తూ, ఒత్తిడి తగ్గించేందుకు సైకాలజిస్టులతో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించాలని కోరారు. మరోవైపు సొంత భవనాలు లేని గురుకులాలకు భూముల సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా మూసీ గురుకులానికి సొంత భవన నిర్మాణానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాలకు కేటాయించే నిధుల్లో ఆరు శాతాన్ని అత్యవసర మరమ్మతులకు వినియోగించుకునేలా అనుమతించారు. పర్యవరణ పరిరక్షణలో భాగంగా ప్రతి గురుకులంలో రెయిన్‌వాటర్ హార్వెస్టింగ్ విధానాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని, విద్యార్థుల భాగస్వామ్యంతో విస్తృతంగా మొక్కలు నాటించి వాటిని సంరక్షించే బాధ్యతలను కూడా వారికి అప్పగించాలని ఆర్‌సీవోలకు మంత్రి పొన్నం ప్రభాకర్ దిశానిర్దేశం చేశారు.

## సనాతన ధర్మం గురించి మాట్లాడే కూటమి నేతలు
# ఇక్కడకు వచ్చి అక్రమ మైనింగ్ చూడాలి: బొత్స

అమరావతి: అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం, రాంబిల్లి మండలంలోని పంచదార్ల గ్రామంలో ఉన్న ప్రతిగిరి కొండపై కూటమి నేతలు అక్రమ మైనింగ్‌కు పాల్పడుతున్నారంటూ వైసీపీ నేతలు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. 'ఛలో పంచదార్ల' పేరిట భారీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. యలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఆధ్వర్యంలో వైసీపీ నేతలు, కార్యకర్తలు భారీ ర్యాలీగా తరలివచ్చి పంచదార్ల కొండలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ, రీజనల్ కోఆర్డినేటర్లు కురసాల కన్నబాబు, బూడి ముత్యాలనాయుడు, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ తదితర ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ... పంచదార్ల కొండల రక్షణ కోసం తాము ధర్మ పోరాటం చేస్తున్నామని స్పష్టం చేశారు. స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే ఇద్దరూ కలిసి ఈ కొండలను దారుణంగా దోపిడీ చేస్తున్నారని, ఇది చిన్న చిన్న వ్యక్తులు చేస్తున్న అక్రమ మైనింగ్ కాదని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "నిత్యం సనాతన ధర్మం గురించి మాట్లాడే కూటమి పెద్దలకు కళ్లు ఉంటే ఇక్కడ జరుగుతున్న అక్రమ మైనింగ్‌ను వచ్చి చూడాలి. ఈ ధర్మ పోరాటం ప్రజా ఉద్యమంగా మారకముందే జిల్లా కలెక్టర్ స్పందించి తగిన చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు. పంచదార్ల కొండల దోపిడీపై తాము ప్రశ్నిస్తుంటే కూటమి నేతలు ఇందులో ఏదో కుట్ర దాగి ఉందని అనడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. పవిత్రమైన కొండలను దోచుకుంటున్న కూటమి నేతలకు ఆ దేవుడే పాపం తప్పక తగులుతుందని, శిక్షను మూడో కన్ను తెరిస్తే ఏమవుతుందో గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. రేపటి కల్లా పంచదార్ల కొండపై మైనింగ్ వాహనాలు కనిపిస్తే అక్రమ మైనింగ్ ఆపే వరకు నడిరోడ్డుపైనే ధర్నాలు చేస్తామని, ఎంతటి పోరాటానికైనా వెనుకాడేది లేదని బొత్స స్పష్టం చేశారు.

## భర్తల ఉద్యోగాలు ఊడేలా భార్యల ఫిర్యాదులు
# సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన

ఢిల్లీ: వైవాహిక వివాదాల నేపథ్యంలో కొందరు మహిళలు తమ భర్తల పనిచేసే సంస్థలకు ఫిర్యాదులు చేస్తూ, వారి జీవనోపాధి దెబ్బతినేలా ప్రవర్తించడంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఇలాంటి ఫిర్యాదుల వల్ల భర్తలు ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉందని, అది చివరికి భార్యలకు అందే భరణం (జీవనభృతి)పై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని అత్యున్నత కోర్టు స్పష్టం చేసింది. ఐసోలో నమోదైన ఒక వరకట్నం కేసును ఉత్తర ప్రదేశ్‌కు బదిలీ చేయాలని కోరుతూ ఒక మహిళ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఆర్. మహాదేవన్‌ల ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ విచారణ సందర్భంగా జస్టిస్ నాగరత్న వ్యాఖ్యానిస్తూ... "ఇటీవలి కాలంలో వివాహ సంబంధిత గొడవల వల్ల భర్తల పనిచేసే కంపెనీలు లేదా సంస్థలకు భార్యలు ఫిర్యాదు చేయడం ఒక ధోరణిగా మారింది. విడాకులు కోరడం వేరు. కానీ జీవిత భాగస్వామి జీవనోపాధిని దెబ్బతీయడం అత్యంత తీవ్రమైన అంశం" అని అభిప్రాయపడ్డారు. ఈ కేసులో ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ అధికారిగా ఉన్న భర్త సేవా నియమాలకు విరుద్ధంగా వ్యక్తిగత వ్యాపారం నడుపుతున్నాడంటూ సదరు మహిళ ఎయిర్‌ఫోర్స్ అధికారులకు ఫిర్యాదు చేయగా, ఆమెపై భర్త స్వీకారకు పరువునష్టం కేసు దాఖలు చేశారు. ఇరువైపులా వాదనలు విన్న సుప్రీంకోర్టు, ఈ వివాదంలో సామరస్యపూరిత పరిష్కారానికి అవకాశం ఉందేమో పరిశీలించేందుకు కేసును మధ్యవర్తిత్వ కేంద్రానికి పంపింది. పరస్పర ఆరోపణలకన్నా విభేదించుకుని సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని మహిళకు అత్యున్నత కోర్టు సూచించింది.

## మామిడి, అరటి వంటి ఉత్పత్తులకు
# అంతర్జాతీయ మార్కెట్ కల్పనే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలో ఫుడ్ క్లస్టర్ ఏర్పాటు చేసేందుకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో యూఏఈ ఆర్థిక, పర్యాటక శాఖ మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రీ నేతృత్వంలోని ప్రతినిధి బృందం భేటీ అయింది. ఈ ఏడాది దావోస్ పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో జరిగిన చర్చల సందర్భంగా ఏపీలో ఫుడ్ క్లస్టర్ ఏర్పాటుకు యూఏఈ సంసిద్ధత వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఆ ఒప్పందాన్ని ఆచరణలోకి తీసుకురావడంలో భాగంగా యూఏఈ ప్రతినిధులు అమరావతికి వచ్చారు. ఆహార శుద్ధి రంగంలో ఆంధ్రప్రదేశ్‌లో ఒక పూర్తిస్థాయి వ్యాల్యూచైన్ ఏర్పాటు చేయాలని యూఏఈ నిర్ణయించింది. దీనికోసం ఏపీ ప్రభుత్వం, యూఏఈ మధ్య అధికారికంగా భాగస్వామ్యం కుదిరింది. ఈ భాగస్వామ్యం ద్వారా రాష్ట్రంలో అధికంగా పండే మామిడి, అరటి, కోకో వంటి ఉద్యాన ఉత్పత్తులను శుద్ధి చేసి, నాణ్యతా ప్రమాణాలతో ప్యాక్ చేసి, అంతర్జాతీయ మార్కెట్లకు తరలించేందుకు అవసరమైన వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. ఇది రాష్ట్రంలోని రైతులకు మేలు చేయడంతో పాటు, ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ కీలక సమావేశంలో యూఏఈ ప్రతినిధులతో పాటు రాష్ట్ర మంత్రి టీజీ భరత్, ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమల శాఖల ఉన్నతాధికారులు, ఏపీ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు (ఈడీబీ) అధికారులు పాల్గొన్నారు.

## ఉత్తమ్ కుమార్ రెడ్డి మాటలు నమ్మిన
# రైతులు తీవ్రంగా నష్టపోయారు: హరీశ్ రావు

హైదరాబాద్: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యలను నమ్మి దేవాదుల ప్రాజెక్టు కింద నారుమడులు పోసుకున్న రైతులు ఇప్పుడు నీళ్లు లేక తీవ్రంగా నష్టపోయారని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి మాటలు నమ్మి నాట్లు వేసుకుంటే, ఇప్పుడు నీళ్లు రాక ఆ నారుమడులన్నీ ఎండిపోయే పరిస్థితి వచ్చిందని మండిపడ్డారు. దేవాదుల నుంచి 38.16 టీఎంసీల నీటిని ఎత్తిపోసి, 22 రిజర్వాయర్లను నింపి ప్రతి ఎకరాకు సాగునీరు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం డైలాగులు కొట్టిందని విమర్శించారు. అసలు ఆ నీళ్ల మంత్రికి దేవాదుల కింద ఎన్ని రిజర్వాయర్లు ఉన్నాయో కూడా తెలియదని హరీశ్ ఎద్దేవా చేశారు. అసలు కాంగ్రెస్ ప్రభుత్వానికి నీళ్ల నిర్వహణపై కనీస అవగాహన లేదని విమర్శించారు. దేవాదుల అనేది బీఆర్‌ఎస్ నిర్మించిన ప్రాజెక్టు అని, ఆ విషయం కూడా కాంగ్రెస్ నాయకులకు తెలియకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. కాళేశ్వరం విషయంలో కుంటిసాకులు చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేసిన ప్రభుత్వం... మరి దేవాదుల వద్ద నీళ్లు ఎత్తడానికి ఏం అడ్డంకి వచ్చిందో సమాధానం చెప్పాలని నిలదీశారు. తాను ప్రెస్ మీట్ పెట్టి నిలదీసిన తరవాతే మంత్రులు హెలికాప్టర్ వేసుకుని అక్కడికి పరిగెత్తారని తెలిపారు. రేపే మోటార్లు నడుపుతామని మంత్రులు ఒకరిని మించి ఒకరు ఉపన్యాసాలు దంచారని, కానీ ఎనిమిది రోజులు గడిచినా ఇప్పటికీ 10 మోటార్లు కూడా స్టార్ట్ కాలేదని ఎద్దేవా చేశారు. మంత్రులు వెళ్లిన రోజు ఏదో మోటార్లు నడిస్తే, తెల్లారేసరికి అవి ఐదుకి పడిపోయాయని, కాంగ్రెస్ మంత్రుల మాటలు కోటలు దాటుతున్నాయే తప్ప చేతల్లో శూన్యమని అన్నారు.

# నీట్ అక్రమాలపై ప్రధాని సమాధానం చెప్పాలి

మొదటి పేజీ తరువాయి

రాహుల్ గాంధీని కేంద్ర సహాయ మంత్రి జితేంద్ర సింగ్ కలుసుకుని కొద్దిసేపు మాట్లాడారు. నిరసన ఉద్రిక్తతల నడుమ చోటుచేసుకున్న ఈ ఘటన రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళితే, నీట్ పరీక్షల్లో జరిగిన అవకతవకలపై ప్రధాని నరేంద్ర మోదీ జవాబుదారీతనం వహించాలని, విద్యార్థులపై జరిగిన పోలీసు చర్యపై వివరణ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ మంగళవారం భారీ నిరసన కార్యక్రమం చేపట్టింది. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్ర నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా, కేసీ వేణుగోపాల్, పవన్ ఖేరా సహా పలువురు ఎంపీలు, నాయకులు లోక్ కళ్యాణ్ మార్గ్‌లోని ప్రధాని నివాసం వైపు ర్యాలీగా బయలుదేరారు. అయితే, పోలీసులు భారీ బారికేడ్లు ఏర్పాటు చేసి వారిని అడ్డుకున్నారు. ఈ సమయంలో అక్కడికి వచ్చిన కేంద్ర సహాయ మంత్రి జితేంద్ర సింగ్, నేరుగా రాహుల్ గాంధీ వద్దకు వెళ్లి ఆయనతో మాట్లాడారు. వారిద్దరి మధ్య ఏం చర్చ జరిగిందనే వివరాలు వెంటనే తెలియరాలేదు. అయినప్పటికీ, ఒకవైపు నిరసన జరుగుతుండగానే ప్రభుత్వ ప్రతినిధి, ప్రతిపక్ష నేత మాట్లాడుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. వర్షాకాల సమావేశాల నేపథ్యంలో పార్లమెంటులో నీట్ అంశంపై చర్చకు విపక్షాలు పట్టుబడుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే కాంగ్రెస్ తమ ఆందోళనను పార్లమెంట్ నుంచి వీధులకు విస్తరించింది. నీట్ వ్యవహారంలో ప్రధాని మోదీ నుంచి సమాధానం రాబట్టే వరకు తమ పోరాటం ఆగదని కాంగ్రెస్ నేతలు స్పష్టం చేశారు. ఈ నిరసనతో ఢిల్లీలోని కీలక ప్రాంతాల్లో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# నీట్ పేపర్ లీక్ దోషులకు అత్యంత కఠిన శిక్ష విధించాలి

ఈ ఘటనకు బాధ్యులైన వారికి అత్యంత కఠినమైన శిక్ష విధించాలని ఆయన పిలుపునిచ్చారు. పేపర్ లీక్‌లను నిరోధించడం జాతీయ బాధ్యత అని ఉద్ఘాటించారు. ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ 'మంగళ్ మిలన్' సమావేశం అనంతరం కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావులేని పటిష్ఠమైన (ఫూల్‌ప్రూఫ్) వ్యవస్థను నిర్మించేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ప్రధాని కోరినట్లు రిజిజు తెలిపారు. చట్టసభల్లో ప్రభుత్వానికి మద్దతుగా ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు ఐక్యంగా ఉండాలని ప్రధాని కోరారు. అదే సమయంలో ప్రతిపక్షాలు కూడా పార్లమెంటులో నిర్మాణాత్మకంగా వ్యవహరించాలని, దేశ భవిష్యత్తు, యువత సంక్షేమం కోసం ఎంపీలందరిపైనా ఉమ్మడి బాధ్యత ఉందని మోదీ అన్నట్లు రిజిజు వివరించారు. నీట్ కుంభకోణంపై విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున నిరసనలు తెలుపుతున్న నేపథ్యంలో ప్రధాని వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. నిన్న పార్లమెంటు వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించిన వందలాది మంది విద్యార్థులపై పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించి, లాఠీఛార్జ్ చేశారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. గతంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నిరుద్యోగ యువతను 'బొద్దింకలతో' పోల్చిన వ్యాఖ్యల నేపథ్యంలో ఏర్పడిన 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) ఈ నిరసనలకు నాయకత్వం వహిస్తోంది. నీట్ పేపర్ లీక్ విషయం తెలిసిన వెంటనే ప్రభుత్వం స్పందించిందని, నిందితుల అరెస్టులను దారితీసిందని ప్రధాని చెప్పినట్లు రిజిజు వెల్లడించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వెంటనే తిరిగి పరీక్ష నిర్వహించామని మోదీ నొక్కిచెప్పారన్నారు. మరోవైపు ఈ ఉద్యమానికి మద్దతుగా 21 రోజుల పాటు నిరాహార దీక్ష చేసిన సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్‌ను పోలీసులు బలవంతంగా ఆసుపత్రికి తరలించారు. విద్యార్థులపై పోలీసుల దమనకాండను చూశాక, ఆసుపత్రి నుంచే తన దీక్షను కొనసాగిస్తానని ఆయన ప్రకటించారు. ఇదిలా ఉంటే.. తమను ప్రభుత్వం చర్చలకు పిలిచిందని, కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో తమ నేతలు సమావేశమై డిమాండ్లతో కూడిన లేఖను సమర్పించారని సీజేపీ తెలిపింది. ఈ సమావేశం స్నేహపూర్వక వాతావరణంలో జరిగిందని అంగీకరించిన నడ్డా, చర్చల ప్రతిపాదన నిరసనకారుల నుంచే వచ్చిందని స్పష్టం చేశారు.

# గల్లా మాధవి ఏ దావా వేసినా ఎదుర్కొంటా
## అంబటి రాంబాబు

అమరావతి: గుంటూరులో మహిళను వివస్త్రను చేసి దాడి చేసిన ఘటనపై ఎమ్మెల్యే గల్లా మాధవిపై తాను చేసిన ఆరోపణలకు పూర్తిస్థాయిలో కట్టుబడి ఉన్నానని వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు స్పష్టం చేశారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఎమ్మెల్యే మాధవి స్వయంగా ఈ వ్యవహారాన్ని సెటిల్‌మెంట్ చేయడానికి ప్రయత్నించారని సంచలన వ్యాఖ్యలు చేశారు. తనపై పరువునష్టం దావా వేస్తానని చెబుతున్న సోదరి మాధవికి, నిరభ్యంతరంగా దావా వేసుకోవచ్చని తాను సవాల్ విసురుతున్నానని, ఎలాంటి న్యాయపరమైన దావానైనా ఎదుర్కొనేందుకు తాను సిద్ధంగా ఉన్నానని తేల్చిచెప్పారు. మహిళపై దాడి జరిగిన వెంటనే పోలీసులు ఎందుకు కేసు నమోదు చేయలేదని నిలదీశారు. ఎమ్మెల్యే మాధవి నేరుగా ఫోన్ చేసి చెప్పడం వల్లే పోలీసులు చర్యలు తీసుకోకుండా ఉపేక్షించారని ఆరోపించారు. గుంటూరు నడిరోడ్డుపై ఒక మహిళను వివస్త్రను చేయడానికి ప్రధాన కారణం ఎమ్మెల్యే మాధవేనని, ఒక టీడీపీ నేత ఒక మహిళ బట్టలిప్పడిని కూర్చోబెట్టడం అత్యంత దారుణమైన విషయమని మండిపడ్డారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు ఒక మహిళకు రాగా, ఆమె వాటిని అందరికీ పంపించిందని, కానీ ఇప్పుడు ఆ మహిళనే టార్గెట్ చేస్తూ ఆమె సెల్ ఫోన్‌ను లాక్కున్నారని అంబటి తెలిపారు. ఆ వీడియోలు బయటకు రాకపోతే అసలు పోలీసులు కేసే నమోదు చేసేవారు కాదని దుయ్యబట్టారు. చట్టప్రకారం నడుచుకోకుండా ఎమ్మెల్యే చెప్పినట్లు వింటే భవిష్యత్తులో పోలీసులపైనే నిందలు పడతాయని హెచ్చరించారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని... హోంశాఖ, పోలీస్ వ్యవస్థ పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించిన ఆయన, వచ్చే ఎన్నికల్లో ప్రజలే, ముఖ్యంగా మహిళలు ఈ ప్రభుత్వానికి పెద్ద దావా వేస్తారని వ్యాఖ్యానించారు.

## కెనడాకు ట్రంప్ షాక్..
# భారీ సుంకాలు విధించిన అమెరికా

ఢిల్లీ: అమెరికా, కెనడా మధ్య వాణిజ్య సంబంధాలు మరోసారి తీవ్ర ఉద్రిక్తతలకు దారితీశాయి. తమ దేశానికి చెందిన మద్యం, ఆటోమొబైల్, డెయిరీ ఉత్పత్తులపై కెనడా ప్రభుత్వం వివక్షాపూరిత వైఖరి అవలంబిస్తోందని ఆరోపిస్తూ.. ఆ దేశం నుంచి దిగుమతి అయ్యే పలు ఉత్పత్తులపై 50శాతం మేర భారీ సుంకాలు విధిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ఉత్తర్వులపై సంతకాలు చేశారు. ఈ నిర్ణయంతో ఇరు మిత్రదేశాల మధ్య వాణిజ్య యుద్ధం మరింత ముదిరే సూచనలు కనిపిస్తున్నాయి. వైట్ హౌస్ వెల్లడించిన వివరాల ప్రకారం ఈ కొత్త సుంకాలు 30 రోజుల్లో అమల్లోకి వస్తాయి. ప్రధానంగా వైన్, హాకీ స్టిక్స్, సిమెంట్ వంటి అనేక వస్తువులు ఈ జాబితాలో ఉన్నాయి. ఇంధనం, పొటాష్‌తో పాటు ఇప్పటికే ప్రత్యేక సుంకాల అమలవుతున్న వస్తువులకు ఈ కొత్త నిబంధన నుంచి మినహాయింపు ఇచ్చారు. అయితే, అమెరికా-మెక్సికో-కెనడా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (యూఎస్ఎంసీఏ) పరిధిలోకి వచ్చే ఉత్పత్తులపై కూడా ఈ సుంకాలు ప్రభావం చూపనుండటం గమనార్హం. ట్రంప్ ఈ సుంకాలను విధించేందుకు 1930 నాటి టారిఫ్ చట్టంలోని సెక్షన్ 338 అనే పాత, ఇప్పటివరకు పెద్దగా ఉపయోగించని ఒక నిబంధనను ప్రయోగించడం చర్చనీయాంశంగా మారింది. గతంలో ఆయన విధించిన అనేక సుంకాలను సుప్రీంకోర్టు కొట్టివేసిన నేపథ్యంలో ట్రంప్ ఈసారి కొత్త చట్టపరమైన మార్గాన్ని ఎంచుకున్నారు.

కెనడా తీవ్ర అభ్యంతరం..

ట్రంప్ నిర్ణయంపై కెనడా ప్రధాని మార్క్ కార్నీ తీవ్రంగా స్పందించారు. అమెరికా ఏకపక్ష చర్యలను ఖండిస్తూ, ఈ వివాదాలను పరిష్కరించుకోవడానికి చర్చలను మరింత 'ముమ్మరం' చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. "యూఎస్ఎంసీఏ ఒప్పందాన్ని నేరుగా ఉల్లంఘిస్తూ అమెరికా ఏకపక్షంగా సుంకాలు విధించడం మాకు నిరుత్సాహాన్ని కలిగించింది. దానికి ప్రతిస్పందనగా మాత్రమే కెనడా చట్టబద్ధంగా సమానమైన చర్యలు తీసుకుంది" అని కార్నీ స్పష్టం చేశారు.

పైచేయి కోసమేనా?

కెనడా తమ దేశ మద్యం ఉత్పత్తులను బహిష్కరించిందని, యూరోపియన్ యూనియన్ డెయిరీ ఉత్పత్తులకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తోందని, అమెరికాకు తిరిగి వస్తున్న కంపెనీల వాహన ఎగుమతులపై పరిమితులు విధించిందని యూఎస్ ట్రేడ్ ప్రతినిధి జేమీసన్ గ్రీర్ ఆరోపించారు. కెనడా ప్రతీకార చర్యలకు, వివక్షకు జవాబుదారీ చేయడానికే ఈ సుంకాలు విధిస్తున్నట్లు ఆయన తెలిపారు.

అయితే, నిపుణులు దీనిని మరో కోణంలో విశ్లేషిస్తున్నారు. కెనడాతో కొనసాగుతున్న వాణిజ్య చర్చల్లో పైచేయి సాధించేందుకే ట్రంప్ ఈ ఎత్తుగడ వేశారని భావిస్తున్నారు. ఈ సుంకాలు వెంటనే అమల్లోకి రాకపోవడం, 30 రోజుల గడువు ఇవ్వడం వెనుక ఉన్న వ్యూహం ఇదేనని కెన్ ఓ స్ట్రాటజిక్ సంస్థ భాగస్వామి, మాజీ వాణిజ్య అధికారి రాబర్ట్ మజెరస్ అభిప్రాయపడ్డారు. ఈ చట్టపరమైన నిబంధన న్యాయస్థానాల్లో నిలబడటం కష్టమని, దీనిపై అనేక వ్యాజ్యాలు దాఖలయ్యే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు.

వ్యాపార వర్గాల్లో ఆందోళన

ఈ చర్యలతో వ్యాపార వర్గాల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ఇది మరిన్ని ప్రతీకార చర్యలకు దారితీయవచ్చని, ఇప్పటికే అధిక ఇబ్బందుల్లో ఉన్న వ్యాపారాలపై మరింత భారం మోపుతుందని వారు ఆందోళన చెందుతున్నారు. మొత్తంమీద ఈ సుంకాల ప్రకటనతో ఇరు దేశాల మధ్య తీవ్ర అనిశ్చితి నెలకొంది. రాబోయే 30 రోజుల్లో చర్చల ద్వారా సమస్య పరిష్కారమవుతుందా? లేదా వాణిజ్య యుద్ధం మరింత ముదురుతుందా? అనేది వేచి చూడాలి.

## 'సమాధానం చెప్పాల్సింది లాఠీలతో కాదు'..
# కాక్రోచ్ పార్టీ ర్యాలీకి కేటీఆర్ మద్దతు



హైదరాబాద్: నీట్ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంపై దేశవ్యాప్తంగా విద్యార్థుల ఆందోళనలు కొనసాగుతున్న వేళ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. యువత ఆవేదనను పట్టించుకోకపోతే దేశంలో 'జెన్-జెడ్' ఉద్యమం తప్పదని తాను పదిరోజుల కిందటే చెప్పానని గుర్తుచేశారు. ఢిల్లీలో జరిగిన నిరసనల తర్వాతైనా కేంద్రం జవాబుదారీతనం చూపించి, విద్యా వ్యవస్థలో సంస్కరణలు చేపట్టాలని ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు. ఢిల్లీలో నిరసన వ్యక్తం చేసిన విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జ్ చేయడం, బాష్పవాయు గోళాలు ప్రయోగించడాన్ని కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సింది లాఠీలతో కాదని, రాజ్యాంగం ప్రతి పౌరుడికి ప్రశ్నించే హక్కు కల్పించిందని పేర్కొన్నారు. విభేదాల గొంతు నొక్కే ప్రయత్నాలను కేంద్రం వెంటనే ఆపాలని, జవాబుదారీతనం కోసం పోరాడుతున్న విద్యార్థులకు తాను సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఇదే అంశంపై తెలంగాణ కాంగ్రెస్ కూడా సోమవారం రాత్రి హైదరాబాద్‌లో ర్యాలీ నిర్వహించింది. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజారుద్దీన్ పాల్గొన్నారు. నీట్ ప్రశ్నపత్రం లీక్‌కు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని పొన్నం డిమాండ్ చేశారు. మరోవైపు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా ఢిల్లీలో నిరసన తెలిపిన విద్యార్థులకు మద్దతు ప్రకటిస్తూ, పోలీసుల చర్యలను ఖండించారు.

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com



బుధవారం - 22 - జూలై - 2026

## శ్రీ జయ శ్లోక హైస్కూల్లో ఫ్రెషర్స్ డే ఘనంగా శ్రీకారం- ది ఫ్రెషర్స్ డే కార్యక్రమం



ఖమ్మం :లోకల్ గైడ్ :స్థానిక శ్రీ జయ శ్లోక (రాజీూ) హై స్కూల్ లో "శ్రీకారం-ది ఫ్రెషర్స్ డే" అనే కార్యక్రమం చాలా ఉల్లాసంగా సాగింది. ఇది కొత్తగా స్కూల్ లో చేరిన విద్యార్థులకు స్కూల్ గురించి, ఇక్కడి విధానాలు, డిసిప్లైన్ మరియు ఇక్కడ పాటించే వినూతన విద్యా విధానం గురించి పరిచయం చేసే కార్యక్రమం గా రూపొందించారు. నూతనం గా చేరిన విద్యార్థులు, వారు ఈ స్కూల్ లో గమనించిన విధానాల గురించి, తమ కొత్త స్నేహితుల గురించి, ఆహ్లాదమైన స్నేహపూర్వక వాతావరణం గురించి తెలియచేసారు. ఇంతకుమునుపు ఈ స్కూల్ లో చేరి ఉంటె బాగుండేది అని తమ అభిప్రాయాన్ని తెలియజేశారు. టీచర్స్ మాట్లాడుతూ ఈ స్కూల్ లో ప్రేమగా పిల్లలకి చదువు నేర్పిస్తామని, చదువుకోవడం ఒక అలవాటు గా మారేలా చేస్తామని, పిల్లలకి చదువుతో బాటు ఎన్నో మంచి విషయాలు నేర్చుకునే అవకాశం ఇక్కడ వుంటుందని వివరించారు. ప్రిన్సిపాల్ శ్రీ షిఫాలి జగదీష్ శర్మ , పిల్లలతో సరదాగా సంభాషించారు. వారికి ఈ స్కూల్ ఒక దేవాలయం వంటిదని అందరు టీచర్స్ ఎంతో శ్రద్ధగా ప్రేమగా విద్యార్థులకు విద్యని బోధిస్తారని, భక్తిని, తల్లిదండ్రుల పట్ల గౌరవంని పెంచేలా ప్రోగ్రామ్స్ కూడా ఉంటాయని చెప్పారు. స్పోర్ట్స్ లో కూడా విద్యార్థులను ప్రోత్సహిస్తామని తెలిపారు. రాబోయే కాంపిటీషన్ మార్కెట్ తగ్గట్లుగా విద్యార్థులను తీర్చి దిద్దుతామని చెప్పారు. సాంస్కృతిక కార్యక్రమాలు తో కార్యక్రమానికి మరింత శోభ వచ్చింది. స్కూల్ యాజమాన్యం పిల్లలకి ప్రోత్సాహకంగా వెల్కమ్ గిఫ్ట్ కూడా అందించారు.

## క్రిస్టియన్ మైనారిటీల స్వయం ఉపాధి పథకాల దరఖాస్తుల గడువు జూలై 31 వరకు పొడిగింపు... జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ముజాహిద్

**కుట్టు మిషన్, చిన్న వ్యాపారం, ఈ-బైక్, ఈ-స్కూటీ, మోటార్ బైక్ పథకాల కోసం దరఖాస్తుల స్వీకరణజూలై 31 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే అవకాశం**



ఖమ్మం, జూలై- 21:లోకల్ గైడ్ :తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 2026--27 సంవత్సరానికి అర్హులైన క్రిస్టియన్ మైనారిటీల నుంచి స్వయం ఉపాధి పథకాల కోసం ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ గడువును జూలై 31 వరకు పొడిగించినట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ముహమ్మద్ ముజాహిద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్హులైన క్రిస్టియన్ మైనారిటీల నుంచి కుట్టు మిషన్, చిన్న వ్యాపారం, ఈ-బైక్, ఈ-స్కూటీ, మోటార్ బైక్ స్వయం ఉపాధి పథకాల కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను స్వీకరిస్తున్నామని తెలిపారు.దరఖాస్తుదారులు క్రిస్టియన్ మైనారిటీకి చెందినవారై ఉండాలని, పట్టణ ప్రాంతాలకు చెందిన అభ్యర్థుల వార్షిక కుటుంబ ఆదాయం రూ.2 లక్షల లోపు, గ్రామీణ ప్రాంతాలకు చెందిన అభ్యర్థుల వార్షిక కుటుంబ ఆదాయం రూ.1.50 లక్షల లోపు ఉండాలని పేర్కొన్నారు.కుట్టు మిషన్, చిన్న వ్యాపారం పథకాలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయస్సు 21 నుంచి 55 సంవత్సరాల మధ్య, ఈ-బైక్, ఈ-స్కూటీ, మోటార్ బైక్ పథకాలకు 21 నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్సు ఉండాలని తెలిపారు.అర్హులైన క్రిస్టియన్ మైనారిటీలు జూలై 31 వరకు ్త్రశీఎఎం.ఎస్త్రస్త్ర. స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9704003002 మొబైల్ నంబర్‌ను సంప్రదించాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ముహమ్మద్ ముజాహిద్ ఆ ప్రకటనలో కోరారు.

## నిరుద్యోగ యువత విద్యార్థుల పై లారి చార్జీ చేయడమేనా దేశభక్తి..?

**నీట్ పేపర్ లీకెజి కి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ రాజీనామా చేయాలిమోడీ గారికి అంబాని -ఆధాని పట్ల ఉన్న భక్తి,నిరుద్యోగుల పై, విద్యార్థుల పై లేదు రాజీనామా చేయకుంటే రైతాంగా పోరాట స్పూర్తితో మరో ఉద్యమం ఉద్యమం**

**సీపీఐ (ఎంఎల్ ) న్యూ డెమోక్రసీ పార్టీ వైరా ఇన్చార్జి నాయకులు భూక్యా శివ నాయక్ డిమాండ్**

ఖమ్మం జిల్లా, కారేపల్లి ( సింగరేణి ) : లోకల్ గైడ్, జులై 21 : నీట్ పేపర్ లికేజ్ కి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలనీ డిమాండ్ చేస్తూ దేశ రాజధాని ఢిల్లీ లొ శాంతియుతంగా ఆందోళన చేస్తున్న నిరుద్యోగులు - విద్యార్థు ల పైన లాఠి చార్జీ, టియ్యర్ గ్యాస్ ప్రయోగించడాన్ని ఖండిస్తున్నాం... బుఖ్య శివ నాయక్ మాట్లాడుతూ గత 2 నెలల నుండి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనీ డిమాండ్ చేస్తూ, రాజ్యాగం ని చేతులో పట్టుకొని, అంబేద్కర్ ఫోటో తో దేశ వ్యాప్తంగా శాంతి యుతంగా ఆందోళన, నిరసన కార్యక్రమం చేస్తున్న నిరుద్యోగ యువత పై, నీట్ విద్యార్థుల పై లాఠి ఛార్జి చేయడం, టియ్యారు గ్యాస్ తో కాల్పులు జరపడం సిగ్గు చేటు అని, దేశభక్తి అంటే లాఠి ఛార్జి చేసి,కాల్పులు జరపాడమేనా ? అని, నరేంద్ర మోడీ గారు విద్యార్థుల పట్ల ఏమాత్రం చిత్త శుద్ధి ఉన్న ధర్మేంద్ర ప్రధాన్ ని భర్తరఫ్ చేయాలనీ,భారత రాజ్యాంగం పట్ల ఏ మాత్రం గౌరవశీ ఉన్న ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనీ, దేశం లొ రోజు రోజు కి నిరుద్యోగ సమస్య పెరిగిపోతుందని, నిరుద్యోగ సమస్య పరిష్కారం చేయడం లొ బీజేపీ, మోడీ ప్రభుత్వం విఫలం అయిందని, ఒక సంవత్సరశీ లొ కోటి ఉద్యోగాలు ఎందుకు ఇవ్వలేదో ప్రజలకు నరేంద్ర మోడీ గారు సమాధానం చెప్పాలని, మోడీ గారికి అంబానీ, ఆధాని పట్ల ప్రేమ,భక్తి ఉన్నట్లు దేశ భవిష్యత్తు పట్ల, విద్యార్థుల పట్ల భక్తి లేదని, ఎన్టీఏ ను రద్దు చేయాలనీ,విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలనీ,లేకుంటే ఢిల్లీ లొ రైతులు చేసిన ఉద్యమ స్పూర్తితో, అదే తరహా లొ నిరుద్యోగ యువత, విద్యార్థులు కలిసి దేశ వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ సబ్ డివిజన్ కార్యదర్శి శివనాయక్ కేంద్ర ప్రభుత్వంపై డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా నాయకులు మంగన్న , రామ్ చందర్ , పాపారావు , శ్రీను, లాలు , గణేష్ , తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసుల చర్య ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం: ఊటుకూరి రంజిత్,



కొణిజర్ల, జూలై 21: లోకల్ గైడ్ :ఢిల్లీలో శాంతియుతంగా ఆందోళన చేపడుతున్న విద్యార్థులపై పోలీసులు బలప్రయోగం చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని,కొణిజర్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊటుకూరి రంజిత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు,ప్రజాస్వామ్య దేశంలో తమ సమస్యలను శాంతియుతంగా వ్యక్తపరచుకునే హక్కు ప్రతి పౌరుడికీ, ముఖ్యంగా విద్యార్థులకు రాజ్యాంగం కల్పించిందని ఆయన అన్నారు. అలాంటి విద్యార్థులపై పోలీసుల ద్వారా దాడులు చేయించడం ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీసే చర్య అని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను అణచివేసే విధానాన్ని విడనాడి, వారి డిమాండ్లను సానుకూలంగా పరిశీలించి పరిష్కరించాలని ఆయన కోరారు. విద్యార్థులపై నమోదైన కేసులను వెంటనే ఉపసంహరించుకోవడంతో పాటు, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.విద్యార్థుల హక్కులను పరిరక్షించడం ప్రతి ప్రభుత్వ బాధ్యత అని, ప్రజాస్వామ్య పద్ధతుల్లో జరిగే ఆందోళనలను గౌరవించాలని ఊటుకూరి రంజిత్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలి... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**బ్లాక్‌స్పాట్లలో శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలి**

**జాతీయ రహదారులపై ఆక్రమణలు, అక్రమ ప్రవేశ మార్గాలను పూర్తిగా తొలగించాలి**

**ప్రతి నెల మూడవ శుక్రవారం జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించాలి**

**రోడ్డు భద్రతపై రవాణ శాఖ కమీషనర్ ఇల్లంబర్తి నిర్వహించిన వీసీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్**




ఖమ్మం, జూలై- 21:లోకల్ గైడ్ :ఖమ్మం జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టి జాతీయ రహదారులపై రోడ్డు భద్రతా ప్రమాణాలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు.మంగళవారం రాష్ట్ర రవాణ శాఖ కమీషనర్ ఇల్లంబర్తి హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమీషనర్లు, సంబంధిత శాఖల అధికారులతో జాతీయ రహదారులపై రోడ్డు భద్రత చర్యలు, ప్రమాదాల నివారణ, సుప్రీం కోర్టు మార్గదర్శకాల అమలు, అనుసరణ (కంప్లయన్స్) నివేదికల సమర్పణ, ప్రమాదాల తగ్గింపునకు తీసుకోవాల్సిన చర్యలు, జాతీయ రహదారుల వెంట ఉన్న ఆసుపత్రుల మ్యాపింగ్, ఆక్రమణల తొలగింపు, అత్యవసర స్పందన వ్యవస్థ, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లా అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఖమ్మం పోలీస్ కమీషనరేట్ కార్యాలయం నుండి సిపి సునీల్ దత్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జిల్లాలో ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను ఇప్పటికే గుర్తించినవి, ఆయా ప్రాంతాల్లో ప్రమాదాల నివారణకు అవసరమైన అన్ని చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు. మున్సిపల్ ప్రాంతాల్లోని ప్రధాన రహదారులు, క్రిటికల్ జంక్షన్లలో అవసరమైన రోడ్డు భద్రతా పనులను తక్షణమే చేపట్టాలని సూచించారు.జిల్లా పరిధిలోని జాతీయ రహదారుల వెంట వాహనాల కోసం అవసరమైన పార్కింగ్ ప్రాంతాలు, ప్రతి 40 నుంచి 50 కిలోమీటర్ల కు ఒకసారి ప్రజలకుఅవసరమైన పార్కింగ్, మరుగుదొడ్లు, ఇతర వే సైడ్ సదుపాయాల వివరాలతో కూడిన అనుసరణ నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు.పోలీస్ శాఖతో సమన్వయం చేసుకుని ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ప్రతి ట్రాఫిక్ ఉల్లంఘనను నమోదు చేసి నిబంధనల ప్రకారం జరిమానాలు విధించే వ్యవస్థను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. పెట్రోలింగ్ వాహనాలు అందుబాటులో ఉంచి, జాతీయ రహదారులపై అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందన అందించాలని, అంబులెన్స్ సేవలు కూడా దానికి అనుసంధానమై ఉంచాలని తెలిపారు. జాతీయ రహదారు లకు సమీపంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల మ్యాపింగ్ పూర్తిస్థాయిలో ఉండాలని ఆదేశించారు.జాతీయ రహదారులపై ఉన్న ఆక్రమణలను గుర్తించి వెంటనే తొలగించాలని, జాతీయ రహదారులకు అక్రమంగా ప్రవేశ మార్గాలు కల్పిస్తున్న దాబాలు, వాణిజ్య సంస్థలు, ఇతర నిర్మాణాలను కేంద్ర జాతీయ రహదారుల చట్టం ప్రకారం తొలగించాలని సూచించారు. జాతీయ రహదారుల సేఫ్టీ జోన్ పరిధిలో ఎలాంటి వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జిల్లాలో గుర్తించిన బ్లాక్‌స్పాట్లను శాశ్వతంగా సరిదిద్దేందుకు అందుబాటులో ఉన్న నిధులను పూర్తిస్థాయిలో వినియోగించాలని కలెక్టర్ సూచించారు. బ్లాక్‌స్పాట్ల అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలను పోలీసు శాఖతో సమన్వయం చేసుకుని వెంటనే సిద్ధం చేసి అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.ఎన్‌హెచ్‌ఏఐ, రోడ్లు-భవనాల శాఖ అధికారులు ఏటీఎంలు (అడ్వాన్స్ ట్రాఫిక్ మేనేజ్మెంట్ సిస్టమ్), ఆక్రమణలు, ఎమర్జెన్సీ రెస్పాన్స్ ప్లాన్, లే-బైలు (ఖుఎ-ఎవం), వే సైడ్ అమెనిటీస్, బ్లాక్‌స్పాట్లు, తదితర అంశాలపై చేపట్టిన చర్యలకు సంబంధించిన సమగ్ర అనుసరణ నివేదికను సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించాలని సూచించారు.ఇకపై ప్రతి నెల మూడవ శుక్రవారం జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశాన్ని తప్పని సరిగా నిర్వహించి రోడ్డు భద్రత చర్యల పురోగతిని సమీక్షించాలని, ప్రతి శాఖ తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో ఆర్ అండ్ ఎస్ఇ యుగంధర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రామారావు, నేషనల్ హైవే పిడి దివ్య, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## యాత్ర విషాద బాధితుల పట్ల మానవత్వం చాటిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి .

**మృతదేహం తరలింపు, క్షతగాత్రుల చికిత్సకు రూ.1.15 లక్షల ఆర్థిక సాయం.**

**బాధిత కుటుంబాలకు అండగా నిలిచిన ఎమ్మెల్యే .**



వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి జులై 21:తమిళనాడులో ఆధ్యాత్మిక యాత్రలో సోమవారం రోడ్డు ప్రమాదంలో వనపర్తి పట్టణానికి చెందిన చీర్ల శ్యామ్ సాగర్ (స్వామి) మృతి చెందడం తీవ్ర విషాదాన్ని మిగిల్చిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో గాయపడిన వనపర్తికి చెందిన బాధితులను స్వస్థలానికి తీసుకురావడం, మృతదేహాన్ని వనపర్తికి తరలించడం, బాధిత కుటుంబాలపై పడిన ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వెంటనే స్పందించారు. బాధితుల రవాణా, చికిత్స, మృతదేహం తరలింపు తదితర అత్యవసర ఖర్చుల కోసం మొత్తం రూ.1.15 లక్షల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడిన ఎమ్మెల్యే, ఇలాంటి క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయ సహకారాల కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబాలు ధైర్యంగా ఉండాలని, తాను ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటానని ఎమ్మెల్యే భరోసా కల్పించారు. ఎమ్మెల్యే మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి అందించిన సహాయానికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక ప్రజలు కూడా ఎమ్మెల్యే స్పందనను అభినందించారు.

## ఖానాపురం హవెలి పోలీస్ స్టేషన్ ఖమ్మం..



లోకల్ గైడ్. ఖమ్మంచోరీ కేసులో నిందితుడు అరెస్ట్ రిమాండ్ కు తరలింపు : ఇన్స్పెక్టర్ భానుప్రకాష్నిందితుడు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో తాళం వేసి ఉన్న ఇళ్లను ముందుగానే గుర్తించి, వాటి లొకేషన్‌ను తన సెల్‌ఫోన్‌లో సేవ్ చేసుకొని, రాత్రి సమయంలో రుద్రంకోట లోని ఓ ఇంటి తాళాలు పగులగొట్టి బంగారు, వెండి ఆభరణాలు ఇతర విలువైన వస్తువులను చోరీ చేసిన కేసులో నిందితుడు లంజపల్లి శేఖర్ ఏ టోనీ (31), ఆటో డ్రైవర్, నివాసం చర్చి కాంపౌండ్, ఖమ్మం, స్వస్థలం ముత్తారం గ్రామం, ముదిగొండ మండలం ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఇన్స్పెక్టర్ భానుప్రకాష్ తెలిపారు. దొంగతనాలకు ఉపయెగించే 04 ఖూ 6914 నంబరు గల బజాజ్ డీజిల్ ఆటోను, 31.263 గ్రాముల బంగారు స్వాతిహారం, 9.530 గ్రాముల బంగారు జూకాలు, మాటీలు, ఒక మోటరోలా ఆండ్రాయిడ్ సెల్‌ఫోన్, ఒక వివో సెల్‌ఫోన్, స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడు గతంలో ఖమ్మం అర్బన్, కొనిజర్ల, చింతకాని, రఘునాథపాలెం తదితర ప్రాంతాల్లో జరిగిన పలు ఇంటి దొంగతనాలు మరియు గొలుసు లాక్కెళ్లిన కేసుల్లో కూడా తన ప్రమేయం ఉన్నట్లు అంగీకరించాడని,నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం 2అ౨ జీఖీజవీ కోర్టులో హాజరుపరచడం జరిగినదని తెలిపారు. ప్రజలు తమ ఇళ్లను విడిచి బయటకు వెళ్లే సమయంలో తలుపులకు నాణ్యమైన తాళాలు వేయడం, సమీప బంధువులు లేదా పొరుగువారికి సమాచారం ఇవ్వడం, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వంటి భద్రతా చర్యలు తప్పనిసరిగా పాటించాలనిసూచించారు.

## కుకునూరుపల్లి పీహెచ్‌సీ తనిఖీ, వర్షాకాల వ్యాధుల అప్రమత్తతపై ఆరోగ్య సిబ్బందికి ఆదేశించిన: డీఎంహెచ్ఓ డా.సిహెచ్.ధనరాజు



లోకల్ గైడ్ సిద్దిపేట, జూలై 21: వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల ప్రబలకుండా ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడంతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఒ ఆరోగ్యశాఖ అధికారి డా. సి.హెచ్. ధనరాజు అధికారులను ఆదేశించారు. మంగళవారం కుకునూరుపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన ఆయన వైద్య సేవలు, జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు, రికార్డులు, ఔషధ నిల్వలను పరిశీలించారు.జ్వరం వంటి లక్షణాలతో వచ్చే ప్రతి రోగికి వెంటనే పరీక్షలు నిర్వహించి తక్షణ చికిత్స అందించాలని, అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గర్భిణులను నమోదు చేసిన నాటి నుంచి సురక్షిత ప్రసవం వరకు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలను 100 శాతం పూర్తి చేయాలని ఆదేశించారు.వర్షాకాలంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడం, ఇళ్ల వద్ద నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవడం, ప్రతి మంగళవారం, శుక్రవారం "డ్రై డే" కార్యక్రమాన్ని తప్పనిసరిగా నిర్వహించి దోమల ఉత్పత్తి స్థలాలను నిర్మూలించాలని సూచించారు. అనంతరం వైద్యాధికారి డా. కిరణ్ కుమార్‌తో పాటు సిబ్బందికి పలు సూచనలు చేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీకి సిద్ధం.



లోకల్ గైడ్: ఖమ్మం రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరావు సిఫారసు మేరకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంత్రి క్యాంప్ కార్యాలయంలో డాక్టర్ తుమ్మల యుగంధర్సమక్షంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు చేతుల మీదుగా ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు 3 టౌన్ ఏరియా పార్టీ కోఆర్డినేటర్ యర్రం బాలాగంగాధర్ తిలక్ స్వీకరించారు. త్వరలో చెక్కులను సంబంధిత లబ్ధిదారులకు అందజేస్తామని బాలగంగాధర్ తిలక్ తెలియజేశారు.

## సర్ ప్రక్రియ కు అఖిల పక్ష నాయకులు సహకరించాలి తహసీల్దార్ అబ్దుల్ రహమాన్



నారాయణ పేట జులై 21:మండలం లో అన్ని గ్రామ పంచాయతీ లలో జరుగు తున్న సర్ ప్రక్రియ కు అఖిల పక్ష నాయకులు, బియల్ ఏ లు సహకారం అందించాలని మండల తహసీల్దార్ అబ్దుల్ రహమాన్ కోరారు, మంగళవారం మండల పరిషత్ సమావేశ మంది రం లో అఖిల పక్ష నాయ కుల తో సర్ పై సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు, కొన్ని గ్రామాలలో ఓటర్ లు నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు, వలస వెళ్లిన వారు గ్రామానికి చేరుకొని స్థానిక బి యల్ ఓ లకు ఓటర్ ఫామ్స్ అందజే య్యాలని తెలిపారు, కొన్ని బూతులలో 60,70 శాతం పూర్తి అయ్యిందని వెంటనే బియల్ ఓ లకు సహకారం అందించి వంద శాతం పూర్తి అయ్యే విదంగా సహకారం అందించాలని కోరారు, ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ శ్రీనివాస్, ఆర్ ఐ సుధాకర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు ఆనంద్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శంకర్ లింగం, సర్పంచ్ నర్సిములు, బి ఆర్ ఎస్ నాయకులు పల్లె మారెప్ప, పూల రాము, నేరడ్ గం సర్పంచ్ భర్త బాబు, తదితరులు పాల్గొన్నారు

## నేరాల నియంత్రణకు నిఘానేత్రం సీసీ కెమెరాలు అదనపు ఎస్పీ:లక్ష్మీనారాయణ



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జులై 21: (లోకల్ గైడ్)చౌటుప్పల మండల పరిధి లోని ఆరెగూడెం గ్రామంలో వి వి ఆర్ ఆర్గానిక్ యాజమాన్యం వారు మంగళ వారం సీసీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు ఎస్పీ లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని సీసీ కెమెరాల ప్రారంభ మహోత్సవాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ రక్షణకు సీసీ కెమెరాలు ఎంతో అవసరమని, నేరాల నియంత్రణకు నిఘా నేత్రాలు సీసీ కెమెరాల లని అన్నారు. దొంగతనాలు నేరాలను నియంత్రించవచ్చని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన నేరస్తులను సులువుగా గుర్తించవచ్చు అని అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు సహాయ సహకారాలు అందించిన వివిఆర్ ఆర్గానిక్ యాజమాన్యాన్ని అభినందించారు. అనంతరం గ్రామంలోని పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల డిసిపి మధుసూదన్ రెడ్డి, సిఐ మన్మథ కుమార్, సర్పంచ్ ధనలక్ష్మి వెంకట్ రెడ్డి, ఉపసర్పంచ్ నిర్మల సత్యనారాయణ, సిఐ నర్సిరెడ్డి , పాలక వర్గం ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 2026లో కాంస్య పతకం సాధించిన యువ క్రీడాకారులు

### జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్... అభినందించారు




హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై(లోకల్ గైడ్ న్యూస్):యోనెక్స్ సన్‌రైజ్ 12వ తెలంగాణ స్టేట్ సబ్ జూనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్--2026లో కాంస్య పతకం సాధించిన యువ క్రీడాకారులు,హైదరాబాద్‌లోని మణికొండలో ఉన్న మ్యాచ్ పాయింట్ ఫ్రైడ్ వేదికగా జూలై 16 నుండి 19 వరకు జరిగిన యోనెక్స్ సన్‌రైజ్ 12వ తెలంగాణ స్టేట్ సబ్ జూనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్--2026లో అండర్-15 మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో, ఉమ్మె ఐమన్ బొమ్మ ప్రేమ్ నందన్ గౌడ్ అద్భుత ప్రతిభ కనబరిచి మూడవ స్థానం (కాంస్య పతకం)ను కైవసం చేసుకున్నారు.రాష్ట్ర స్థాయి పోటీల్లో విశేష ప్రతిభ కనబరిచి పతకం సాధించిన ఈ యువ క్రీడాకారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ అభినందించారు.అలాగే తెలంగాణ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్ రెడ్డి కూడా విజేతలను అభినందిస్తూ, భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ విజయంతో క్రీడాకారుల తల్లిదండ్రులు, కోచ్‌లు, బ్యాడ్మింటన్ అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ, వీరు మరిన్ని విజయాలు సాధించి తెలంగాణకు కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు.

## ఎల్‌నినో ప్రభావం -- ఆరుతడి పంటలే శ్రీరామరక్ష

### జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్

నారాయణపేట జూలై 21:వర్షాభావ పరిస్థితుల్లో ఆరుతడి పంటలే మేలని జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ రైతులకు సపష్టం చేశారు.ప్రస్తుత సాగు సీజన్‌లో ఎల్‌నినో ప్రభావం కారణంగా జిల్లా వ్యాప్తంగా వర్షపాతం గణనీయంగా తగ్గే అవకా శం ఉందని వాతావరణ శాఖ సూచించిందన్నారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని జిల్లాలోని రైతాంగం వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ ఆరుతడి పంటలను వేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తం గా ఉన్న రైతులకు వ్యవసాయ అధికారులు సదస్సుల ద్వారా అవగాహన కల్పిస్తున్ననన్నారు.

### ప్రత్యామ్నాయ పంటల ఎంపిక....

నీటి ఎద్దడిని తట్టుకునే కందులు, పెసర్లు, మినుములు, జొన్నలు, ఆముదం వంటి పంటలను సాగు చేయడం ద్వారా తక్కువ నీటితోనే మంచి దిగుబడి సాధించవచ్చు.తక్కువ నీటి వినియోగం...ఈ పంటలకు కేవలం 3 నుండి 4 తడుల నీరు సరిపోతుంది. బావులు, బోరు బావులలో నీటి మట్టాలు తగ్గుతున్న దృష్ట్యా వరి సాగు చేసి నష్టపోవద్దు పెట్టుబడి తక్కువ -- లాభం ఎక్కువ ఆరుతడి పంటల సాగుకు పెట్టుబడి వ్యయం తక్కువగా ఉండటమే కాకుండా, ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో ఆర్థిక నష్టం వాటిల్లకుండా రైతులను కాపాడుతుంది. విత్తనాల ఎంపిక, సాగు యాజమాన్య పద్ధతుల కోసం రైతులు వెంటనే తమ పరిధిలోని మండల వ్యవసాయాధికారులు ,వ్యవసాయ విస్తరణాధికా రులను సంప్రదించాలనీ తెలిపారు.జిల్లాలోని రైతు లందరూ మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నా య పంటల వైపు మొగ్గు చూపి, వ్యవసాయ శాఖ ఇచ్చే సూచనలను పాటించాలని కోరారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా వైద్యాధికారి జయ చంద్రమోహన్

నారాయణపేట జూలై 21:వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా, వైరల్ జ్వరాలు, విరేచనాలు వంటి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జయ చంద్రమోహన్ కోరారు.ప్రజలు తప్పనిసరిగా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని,ప్రతి శుక్రవారం లేదా వారానికి ఒకరోజు "డ్రై డే" పాటించి ఇంటి లోపల, బయట నీరు నిల్వ ఉండకుండా చూడండన్నారు.నీటి నిల్వ పాత్రలు, సింటెక్స్ ట్యాంకులు, డ్రమ్‌లు, బకెట్లు మొదలైన వాటిని మూతపెట్టి ఉంచాలన్నారు.పూర్తి చేతుల దుస్తులు ధరించండి. దోమతెరలు, దోమ నివారణసాధనాలను ఉపయోగించండనీ సూచించారు.తాగునీటిని మరిగించి లేదా శుద్ధి చేసి మాత్రమే తాగాలనీ తెలిపారు. జ్వరం, తీవ్రమైన తలనొప్పి, కళ్ల వెనుక నొప్పి, ఒళ్లునొప్పు లు, వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. వైద్యుల సలహా లేకుండా స్వయంగా మందులు వాడవద్దు అని హెచ్చరించారు.సీజనల్ వ్యాధులపై సమాచారం, సలహాలు లేదా సహాయం కోసం జిల్లా ఆరోగ్య శాఖ హెల్ప్‌లైన్ నంబర్: 76800 50297 ను సంప్రదించాలని కోరారు.ప్రజల సహకారంతోనే సీజనల్ వ్యాధులను నివారించగలనన్నారు.

## కురిసిన వర్షం ...రైతుల హర్షం

నారాయణపేట జూలై 21:నారాయణపేట జిల్లా వ్యాప్తంగా సోమవారం రాత్రి భారీ వర్షం కురియడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.నెల రోజుల క్రితం కురిసిన వర్షం తో రైతులు వివిధ పంటలు సాగు చేశారు.తీరా నెల రోజులు గడిచిన మలి వర్షం కురియక పోవడంతో విత్తిన మొక్కలు వాడిపోయే స్థితికి చేరుకోవడంతో రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది.తాము చేసిన పెట్టుబడి భూమి పాలు అవుతుందేమోనని ఆవేదన వ్యక్తం చేస్తున్న తరుణంలో సోమవారం కురిసిన వర్షం మొక్కలతో పాటు రైతుల ఆశలను చిగురింప చేశాయి.

## ఖమ్మం. దగ్గర అంతర్జాతీయ మహిళా అధ్యక్షురాలు అల్కా లంబా ఆధ్వర్యంలో




ఢిల్లీ లో జంతర్ మంతర్. లోకల్ గైడ్. ఖమ్మం. దగ్గర అంతర్జాతీయ మహిళా అధ్యక్షురాలు అల్కా లంబా ఆధ్వర్యంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి సర్వ నేతృత్వం లో మహిళలకు చట్టసభలలో 33 శాతం రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన ధర్నా నిర్వహించడం జరిగింది ఈ నిరసనలో జాతీయ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు తో పాటు ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి దొబ్బల సౌజన్యపాల్గొని మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించాలని భారతదేశంలో మహిళలు చిన్న చూపు చూస్తున్నారని పార్లమెంట్ సాక్షిగా వాగ్దానం చేసి కూడా పది సంవత్సరాలు గడిచిన అమలు చేయలేదని నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం నిరంకుశ ప్రభుత్వ నడుపుతుందని ఈ పార్లమెంట్ సమావేశంలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు అలాగే ఈ నిరసనలో అన్ని రాష్ట్రాల నుండి మహిళ అధ్యక్షురాలు తో పాటు తెలంగాణ రాష్ట్ర అన్ని జిల్లా ల అధ్యక్షురాళ్లు పాల్గొనడం జరిగింది

## జిల్లాలో రహదారి

### భద్రతను మరింత సమర్థవంతంగా అమలు చేయాలి.



వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి జూలై 21: జిల్లాలో రహదారి భద్రతను మరింత సమర్థవంతంగా అమలు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర రహదారులు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ జిల్లాల్లో రహదారి భద్రతకు సంబంధించిన చర్యలు, సుప్రీంకోర్టు కమిటీ ఆదేశాల అమలు పురోగతిపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. వనపర్తి జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ సునీత రెడ్డి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్య నాయక్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రహదారులు భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శి మాట్లాడుతూ తెలంగాణ రోడ్లు ఓ భవనాల శాఖ, పోలీసు శాఖ, జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్ హెచ్ ఏ ఐ) సమన్వయంతో రహదారి భద్రతా చర్యలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జాతీయ రహదారుల వెంట భారీ వాహనాలు, ట్రక్కులు పార్కింగ్ చేయవద్దని సూచించారు. నిర్దేశిత ప్రాంతాలు మినహా ఎక్కడా వాహనాలు పార్కింగ్ చేయవద్దని స్పష్టం చేశారు. అలాగే రోడ్లపై ఆక్రమణలు ఉండకుండా చూడాలని సూచించారు. జిల్లా కలెక్టర్లు అధికారులు, పోలీసులు, జాతీయ రహదారుల అధికారులతో టాస్క్ ఫోర్స్ టీంలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే జాతీయ రహదారుల వెంట పోలీస్, రవాణా శాఖ అధికారులు పెట్రోలింగ్ వాహనాలు ఎప్పుడూ పెట్రోలింగ్ చేసేలా చూడాలని సూచించారు. ఆ వాహనంలో అత్యవసర సేవలు అందించే సామాగ్రి అందుబాటులో ఉండాలని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తమ జిల్లా పరిధిలో అన్ని ఆసుపత్రుల వివరాలు, ట్రామా కేర్ సెంటర్ల వివరాలు మ్యాపింగ్ చేసి అత్యవసర సమయంలో అందుబాటులో ఉండాలని సూచించారు. అన్ని జిల్లాల్లో బ్లాక్ స్పాట్స్ గుర్తించి.. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రహదారి భద్రతపై సుప్రీంకోర్టు కమిటీ ఆదేశాల అమలుపై రేపటిలోగా పూర్తి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. వీసీ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, రహదారులపై అక్రమ ఆక్రమణల తొలగింపు, పార్కింగ్ నిషేధిత ప్రాంతాల అమలు, రోడ్డు భద్రతా తనిఖీలు, సమర్థవంతమైన పహారా, తదితర అంశాలపై సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే జిల్లా హైవేస్ టాస్క్‌ఫోర్స్ మరింత చురుకుగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా రహదారి భద్రతా కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను అమలు చేసి, అక్రమ ఆక్రమణల జాబితాను సిద్ధం చేసి తొలగింపు చర్యలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో రోడ్లు ఓ భవనాల శాఖ ఈఈ పరిమళ, డీటీఓ సురేష్,తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యాసంస్థలోని యువతను మై భారత్ పోర్టల్‌లో నమోదు చేయాలి... స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. శ్రీజ



లోకల్ గైడ్. ఖమ్మంజిల్లా యూత్ పార్లమెంట్ నిర్వహించి రాష్ట్ర స్థాయికి ప్రతిభావంతులను ఎంపిక చేయాలివికసిత్ భారత్, నషా ముక్త్ భారత్ కార్యక్రమాల్లో యువతను విస్తృతంగా భాగస్వాములను చేయాలివినిమిధ విభాగాల్లో నషా ముక్త్ భారత్ పోటీలు నిర్వహించాలిప్రతి నెల కెరీర్ గైడెన్స్ కార్యక్రమాలు నిర్వహించాలివదవ తరగతి, ఇంటర్ తర్వాత ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలిప్రత్యేక కమిటీ ఏర్పాటుచేసి కెరీర్ గైడెన్స్‌కు అవసరమైన అధ్యయన సామగ్రి సిద్ధం చేయాలిఖమ్మం,కేంద్ర ప్రభుత్వం యువత కోసం ప్రారంభించిన మై భారత్ (మేరా యువ భారత్) పోర్టల్ ద్వారా అందుబాటులో ఉన్న అవకాశాలను ప్రతి విద్యార్థికి చేరేలా చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా యువజన కార్యక్రమాల సలహా సంఘం సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించి మాట్లాడుతూ, కేంద్రప్రభుత్వం ప్రారంభించిన మై భారత్ పోర్టల్ ద్వారా యువతకు వివిధ రంగాల్లో అవకాశాలు కల్పిస్తోందన్నారు. ప్రస్తుతం జిల్లాలో సుమారు 14 వేల మంది యువత ఈ పోర్టల్‌లో నమోదు చేసుకున్నారని, ప్రత్యేక నమోదు కార్యక్రమం ద్వారా ఈ సంఖ్యను మరింత పెంచాలని సూచించారు.జిల్లాలోని ఇంటర్మీడియట్, డిగ్రీ, ఇంజనీరింగ్, మెడికల్, నర్సింగ్ కళాశాలలతో పాటు అన్ని విద్యాసంస్థలను సందర్శించి ప్రతి విద్యార్థిని మై భారత్ పోర్టల్‌లో నమోదు చేయించాలని ఆదేశించారు. అలాగే ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులను కూడా తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు.జిల్లా స్థాయిలో యూత్ పార్లమెంట్ నిర్వహించి విజేతలను రాష్ట్ర స్థాయికి పంపాలని, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన యువతకు భారత పార్లమెంట్‌లో పాల్గొనే అవకాశం లభిస్తుందని తెలిపారు. వికసిత్ భారత్ కార్యక్రమంలో నిర్వహించే క్విజ్ పోటీల్లో విజేతలకు దేశ సరిహద్దు రాష్ట్రాల పర్యటన అవకాశం లభిస్తుందని, కొన్ని కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన వారికి ప్రధాన మంత్రిని కలిసే అవకాశం కూడా ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాలపై యువతలో విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.నషా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా వ్యాసరచన, చిత్రలేఖనం, తదితర విభిన్న రకాల పోటీలను జిల్లాలో నిర్వహించాలని సూచించారు. జిల్లా స్థాయిలో విజేతలకు కేంద్ర స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం ఉంటుందని తెలిపారు.యువతకు భవిష్యత్ కెరీర్‌పై స్పష్టమైన అవగాహన కల్పించేందుకు ప్రతి నెల చివరి ఆదివారాల్లో కెరీర్ గైడెన్స్ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ అనంతరం ఉన్నత విద్య, వివిధ ప్రవేశ పరీక్షలు, ఉద్యోగ అవకాశాలు, రక్షణ రంగం, ఇతర వృత్తి రంగాలపై విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించాలని సూచించారు.కెరీర్ గైడెన్స్ కార్యక్రమాల సమర్థ నిర్వహణ కోసం సంబంధిత శాఖలతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి, అవసరమైన అధ్యయన సామగ్రి, పరీక్షల విధానం, కెరీర్ మార్గదర్శక సమాచారాన్ని సిద్ధం చేసి విద్యార్థులకు నిరంతరం అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో డిస్ట్రిక్ యూత్ ఆఫీసర్ వెంకటేష్ బాబు, జిల్లా ఉపాధి అధికారి ఎన్. మాధవి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జి. జ్యోతి , లీడ్ బ్యాంక్ మేనేజర్ ఎ. రవిప్రసాద్, జిల్లా ఇంటర్మీడి యేట్ విద్యాధికారి కె. రవిబాబు, జిల్లా విద్యాధికారి, జిల్లా యువజన క్రీడల అధికారి టి. సునీల్ రెడ్డి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, ఎన్ఎస్ఎస్ జిల్లా ప్రోగ్రాం అధికారి శ్రీనివాస్ రావు, అడిషనల్ డిఎంహెచ్ఓ, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లి మండల కేంద్రంలో ఢిల్లీలో విద్యార్థులపై లాఠీ చార్జి కి నిరసనగా విద్యార్థి సంఘాలు నిరసన ప్రదర్శన




ఖమ్మం జిల్లా, కారేపల్లి(సింగరేణి ) : లోకల్ గైడ్, జూలై 21 : ఢిల్లీలో శాంతియుతంగా పార్లమెంటుకు లాంగ్ మార్చ్ చేస్తున్న విద్యార్థులు నిరుద్యోగులపై మోడీ ప్రభుత్వం లాఠీ ఛార్జ్, నీటి ఫిరంగులు, భాష్ప వాయు ప్రయోగించడం కేంద్ర ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనమ భారత విద్యార్థి ఫెడరేషన్ ( ఎస్ఎఫ్ఐ ), భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ( డీవైఎఫ్ఐ ) ఆధ్వర్యంలో కారేపల్లి లో ప్రదర్శన నిర్వహించారు. మంగళవారం బస్టాండ్ సెంటర్లో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి డివైఎఫ్ఐ మండల కార్యదర్శి ఆదెర్ల విజయ్ కుమార్ అధ్యక్షతన జరగగా సిపిఎం జిల్లా నాయకులు కొండబోయిన నాగేశ్వరరావు,సిపిఎం మండల కార్యదర్శి కే నరేంద్ర మాట్లాడుతూ దేశంలో విద్యారంగంలో అధ్వాన్న పరిస్థితులకు కారణమైన కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని గత నెల రోజులుగా పైగా దేశంలోని విద్యార్థులు నిరుద్యోగులు యువకులు పోరాటాలు నిర్వహిస్తున్న కనీసం స్పందన తెలియజేయని మోడీ ప్రభుత్వం దానిని నిరసిస్తూ సామాజికవేత్త సోనం వాంగ్ చుక్ నిరాహార దీక్ష చేస్తున్నప్పటికీ సమస్యలు పరిష్కరించకపోగా శాంతియుతంగా పార్లమెంట్ కు మార్చ్ నిర్వహిస్తున్న విద్యార్థులపై లాఠీ చార్జ్,నీటిఫిరంగులు, భాష్ప వాయు గోళాలు ప్రయోగించడం మోడీ ప్రభుత్వ నిరంకుశ తత్వానికి నిదర్శనం విమర్శించారు. మోడీ అధికారంలో వచ్చిన 12 సంవత్సరాల కాలంలో 14 ప్రశ్నాపత్రాల లీకులు జరిగాయని దీనితో లక్షల భవిష్యత్తు కోచింగ్ తీసుకొని ప్రిపేర్ అయిన విద్యార్థుల సమయము,వయసు, తల్లిదండ్రులకు కష్టం వృథా ప్రయాసగా మారి జీవితంపై భరోసా లేని కా రణంగా అనేకమంది ప్రాణాలు తీసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేపర్ లీకుల దొంగలపై అరకొరా చర్యలు తీసుకున్నట్లు నటించినప్పటికీ మొత్తం విద్య వ్యవస్థను ప్రాతినిధ్యం వహిస్తున్న విద్యాశాఖ మంత్రి పై కనీసం చర్యలు తీసుకోకపోవడం మోడీ ప్రభుత్వ చిత్తశుద్ధి ప్రశ్నించాల్సి వస్తున్నదని, ఆ అసంతృప్తి తోటే విద్యార్థులు ఇంతటి పోరాటానికి పూనుకోవాల్సి వచ్చిందని వారు పేర్కొన్నారు.ఇప్పటికైనా మోడి ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పరిష్కరించకపోతే దేశవ్యాప్త ఉద్యమంగా మారుతుందని ఈ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ - ఎస్ఎఫ్ఐ నాయకులు చిలుముల భరత్ , కాకాలి పృథ్వి , వెంకీ , నవీన్ ప్రజానాట్యమండలి నాయకులు కరకపల్లి రాయమల్లు , కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లా ఆటో జేఏసి కన్వీనర్ గా ఎనగందుల నాంపల్లి




పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జూలై 21 (లోకల్ గైడ్ తెలంగాణ) పెద్దపల్లి జిల్లా ఆటో జేఏసి ఆడ్ హాక్ కమిటీ జిల్లా కన్వీనర్ గా సుల్తానాబాద్ పట్టణానికి చెందిన సీనియర్ ఆటో డ్రైవర్ ఎనగందుల నాంపల్లి నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు మంద రవికుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఇమ్మడిశెట్టి రాజు లు ప్రకటించారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా ఆటో యూనియన్ సమావేశంలో నాంపల్లి ని జిల్లా కన్వీనర్ గా నియమించారు. ఈ సందర్భంగా నాంపల్లి మాట్లాడుతూ ఆటో కార్మికుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం సంఘాన్ని మరింత బలోపేతం చేస్తానని. జిల్లా కమిటీ సభ్యుల సమన్వయంతో పనిచేస్తూ కార్మికుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లానని అని అన్నారు. తన నియామకానికి సహకరించిన, రాష్ట్ర అధ్యక్షుడు మంద రవికుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఇమ్మడిశెట్టి రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు జనగామ కుమార్, బిటి చారి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుగూడాల సాయిలు లకు నాంపల్లి కృతజ్ఞతలు తెలిపారు.

## స్వంత భవనాన్ని ఏర్పాటు చేయాలి

### కత్తుల లింగస్వామి జిల్లా అధ్యక్షులు

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నల్లగొండ

దండంపల్లి సరోజ రాష్ట్ర కమిటీ సభ్యురాలు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్. నల్లగొండ లోని తెలంగాణ పెద్దల కులాల బాలుర వసతి గృహం(గా)కు సొంత భవనాన్ని ఏర్పాటు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు కత్తుల లింగస్వామి, రాష్ట్ర కమిటీ సభ్యురాలు దండంపల్లి సరోజ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం నాడు బాలుర వసతి గృహాన్ని సందర్శించి సర్వే కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి



మాట్లాడుతూ బాలుర హాస్టల్స్ విద్యార్థులు అద్దె భవనాలలో ఉంటూ ప్రభుత్వం నెలకు వేల వేల రూపాయలు కిరాయి చెల్లిస్తున్నా బిల్డింగ్ యజమానులు మౌలిక వసతులు కల్పించడంలో విఫలమవుతున్నారని కరెంటు, ఫ్యాన్లు, లైట్లు కిటికీలు, తలుపులు చెడిపోయినప్పుడు వెంటనే పనులు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి విద్యార్థుల ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. స్థానిక మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని షెడ్యూల్ కులాల బాలుర వసతి గృహము (గా) కు స్వంత భవనాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.మీవిద్యార్థులకు నాలుగు జతల స్కూలు యూనిఫామ్స్, బెడ్ షీట్స్, బ్లాంకెట్స్, బ్యాగ్, షూస్ వెంటనే అందించాలని మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని గత సంవత్సరం నుండి పెండింగ్ లో ఉన్న మెయింటెనెన్స్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నల్లగొండ జిల్లా కమిటీ సభ్యులు మన్నెం బిక్షం నాయకులు అంజయ్య, రాములు, మధు, సంధ్యారాణి, నాగమణి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అపరిచిత వ్యక్తుల నుండి అప్రమత్తంగా ఉండాలి

### షి టీమ్ పోలీసులు



నారాయణపేట జూలై 21: లోకల్ గైడ్: అపరిచిత వ్యక్తుల పట్ల ప్రజలు,ప్రధానంగా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని షి టీం పోలీసులు తెలిపారు.జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు మంగళ వారం నారాయణపేట మండలం, బైరం కొండ గ్రామంలోని స్కూల్లో షి టీమ్ పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు అపరిచిత వ్యక్తుల నుండి అప్రమత్తంగా ఉండాలని, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, బాల్యవివాహాలు, సెల్ఫోన్ అధిక వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలు, రోడ్డు భద్రతా నియమాలు, సైబర్ క్రైమ్ పైన అవగాహన కల్పించారు. ఈ సంద ర్భంగా షీ టీమ్ పోలీసులు చెనప్ప మాట్లాడుతూ ఇంటి నుండి పాఠశాలకు పాఠశాల నుండి ఇంటికి వెళ్లే సమయంలో అపరి చిత వ్యక్తుల నుండి విద్యార్థులు జాగ్రత్తలు పాటించాలని మరియు అమ్మాయిల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, మాట్లాడిన లేదా ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ చేసిన అమ్మాయిలతో ఫోటోలు దిగి మోసం చేసిన లేదా ఎప్పుడో దిగిన ఫోటోలను మార్ఫింగ్ చేసి వేరే వ్యక్తులకు షేర్ చేస్తానని బెదిరించిన బ్లాక్ మెయిల్ చేసిన ఇబ్బందులకు గురి చేసిన వారి వెంటపడిన, వేధించి సతాయించిన వెంటనే షి టీం నెంబర్ 8712670398 కాల్ చేయాలని మీ పేరు డీటెయిల్స్ వివరాలు గోప్యంగా ఉంచబడతా యని తెలిపారు. అలాంటి పనులు చేసే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, ఆకతా యిలు ఎవరైనా ఇబ్బంది లకు గురి చేస్తే జిల్లా షీ టీం కి ఫిర్యాదు చేయాలని కోరారు. సైబర్ మోసాలకు గురై బాధితులు డబ్బు రూపకంగా నష్టపోయిన యెడల వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కాల్ చేయాలని మరియు ప్రస్తుత పరిస్థితుల్లో సైబర్ నేరాలు అధికమయ్యాయని ప్రజలు జాగ్రత్తగా ఉంటూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండి ఇరుగుపొరుగు వారికి సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో షి టీమ్ పోలీసులు బాలరాజు, జ్యోతి, కవిత,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ కార్యక్రమంలో డిజిటలైజేషన్‌ను వేగవంతం చేయాలి... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

రానున్న ఐదు రోజుల్లో జిల్లాలో 90 శాతం డిజిటలైజేషన్ లక్ష్యాన్ని చేరుకోవాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి నిర్వహించిన వీసీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్




ఖమ్మం, జూలై -21:లోకల్ గైడ్ :ఖమ్మం జిల్లాలో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమాన్ని వేగవంతం చేసి, ఓటర్ల వివరాల డిజిటలైజేషన్‌ను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ నుంచి జిల్లా ఎన్నికల అధికారులతో ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతి, ఓటర్ల వివరాల డిజిటలైజేషన్, ఎన్యూమరేషన్ ప్రక్రియ, ఫిర్యాదుల పరిష్కారం, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లా అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరిస్తూ, ఖమ్మం జిల్లాలో ప్రస్తుతం 80 శాతం డిజిటలైజేషన్ పూర్తయిందని, ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో 65 శాతం డిజిటలైజేషన్ జరిగిందని తెలిపారు. జిల్లాలో శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన, మరణించిన ఓటర్ల సంఖ్య సుమారు 55 వేలు (5 శాతం) ఉండగా, వాటిని కూడా పరిగణనలోకి తీసుకుంటే జిల్లాలో సుమారు 85 శాతం డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తయినట్లేనని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు. సోమవారం ఒక్కరోజే జిల్లాలో 20 వేల మంది ఓటర్ల వివరాలను డిజిటలైజ్ చేశామని, ఇదే వేగంతో పనులు కొనసాగిస్తే రానున్న ఐదు రోజుల్లో 90 శాతం డిజిటలైజేషన్ లక్ష్యాన్ని చేరుకుంటామని కలెక్టర్ తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సూచించిన మేరకు ప్రతి బూత్ స్థాయి అధికారి (బీఎల్‌వో) లక్ష్యం మేరకు ఓటర్ల వివరాలను డిజిటలైజ్ చేసేలా కార్యాచరణ చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతిరోజూ డిజిటలైజేషన్ పురోగతిని సమీక్షిస్తూ లక్ష్యాలను సాధించాలని సూచించారు.పట్టణ ప్రాంతాల్లో డిజిటలైజేషన్ పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని, 50 శాతం కంటే తక్కువ పురోగతి ఉన్న పోలింగ్ స్టేషన్లను గుర్తించి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. జిల్లా స్థాయి అధికారులు క్షేత్ర స్థాయిలో నిరంతర పర్యవేక్షణ నిర్వహించి బీఎల్‌వోలకు అవసరమైన సహకారం అందించాలని తెలిపారు. ప్రతి ఓటరుకి అందించిన ఎన్యూమరేషన్ ఫారం నింపడంలో బీఎల్‌వోలు ప్రజలకు సహకరించాలని, ఎన్నికల సంఘం రూపొందించిన అవగాహన వీడియోలను విస్తృతంగా ప్రజలకు చేరవేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, ఎస్డీసీ సదానందం, కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాజు, డీటీ అన్సారీ, ఇతర ఎన్నికల శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## సమరశీల కమ్యూనిస్టు ఎర్రబెల్లి లక్ష్మయ్య

సీపీఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు సత్యనారాయణ లక్ష్మయ్యకు సీపీఎం నాయకులు ఘన నివాళ్లు



ఖమ్మం జిల్లా , కారేపల్లి ( సింగరేణి ) : లోకల్ గైడ్ , జులై 21 : సిపిఎం పార్టీలో నిత్యం ప్రజా సమస్యలపై పనిచేసి ఫలితం సాధించడంలో చరిత్ర కలిగిన సమరశీలమైన కమ్యూనిస్టు ఎర్రబెల్లి లక్ష్మయ్య అని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు సత్యనారాయణ అన్నారు. మంగళవారం గుంపెల్ల గూడెంలో సిపిఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ ఎర్రబెల్లి లక్ష్మయ్య అనారోగ్యంతో మరణించారు. అతని మృతదేహంపై సుత్తి కొడవలి నక్షత్రం జెండాను సిపిఎం సీనియర్ నాయకులు తుమ్మోజి రామ్మూర్తి తో కలిసి వారు ఉంచారు. పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం సింగరేణి మండల కార్యదర్శి కే నరేంద్ర అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ మాదారం ప్రాంతంలో అనేక ప్రజా సమస్యలు పేదలకు ఇండ్లు ఇప్పించడంలోను, మంచినీటి సమస్యను పరిష్కరించడంలో, కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాటంలోనూ, గుంపెల్లగూడెం దళిత కాలనీకి ముఖ్యంగా గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో ఎర్రబెల్లి లక్ష్మయ్య కీలకపాత్ర పోషించారని కొనియాడారు. ప్రస్తుత రాజకీయాల్లో గంటకో కండవ పూటకు పార్టీలు మారుస్తున్న నైతిక విలువలు తగ్గిపోయి వ్యవహరిస్తున్న తీర్పు భిన్నంగా తను జ్ఞాపకం ఎదిగినాక పట్టుకున్న ఎర్రజెండాను భుజాన మూసి తన కడవరకు చివరకు తన దేహం పై కప్పుకొని వెళ్లిన ఎర్రబెల్లి లక్ష్మయ్య జీవితం ధన్యమని శ్లాఘించారు. ఆయన బాటలో నడవడం, ఆశయాలు సాధనకు కృషి చేయడమే ఎర్రబెల్లి లక్ష్మయ్య కి ఇచ్చే నిజమైన నివాళి అని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు ,మండల కమిటీ సభ్యులు జీ వెంకన్న , మాదారం శాఖ కార్యదర్శి పాపినేని నాగేశ్వరరావు , గుంపెల్ల గూడెం శాఖ కార్యదర్శి లక్ష్మయ్య చిన్న కుమారుడు ఎర్రబెల్లి సతీష్ , పెద్ద కుమారుడు రాము , పార్టీ నాయకులు పొట్లకాయల రమేష్ , ప్రజానాట్యమండలి నాయకులు కరకపల్లి రాయమల్లు , భాగం వెంకట అప్పారావు , వేములపల్లి రమణ , ఎర్రబెల్లి నాగేంద్రబాబు , వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ రక్షణకు సీసీ కెమెరాలు ఎంతో అవసరం అదనపు ఎస్పీ:లక్ష్మీనారాయణ

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జులై 21: (లోకల్ గైడ్)చౌటుప్పల మండల పరిధి లోని ఆరెగూడెం గ్రామంలో వి వి ఆర్ ఆర్గానిక్ యాజమాన్యం వారు మంగళ వారం సీసీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు ఎస్పీ లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని సీసీ కెమెరాల ప్రారంభ మహోత్సవాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ రక్షణకు సీసీ కెమెరాలు ఎంతో అవసరమని సీసీ కెమెరాల ద్వారా దొంగతనాలు నేరాలను నియంత్రించవచ్చని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన నేరస్తులను సులువుగా గుర్తించవచ్చు అని అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు సహాయ సహకారాలు అందించిన వివిఆర్ ఆర్గానిక్ యాజమాన్యాన్ని అభినందించారు. అనంతరం గ్రామంలోని పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల డిసిపి మధుసూదన్ రెడ్డి, సిఐ మన్మధ కుమార్, సర్పంచ్ ధనలక్ష్మి వెంకట్ రెడ్డి, ఉపసర్పంచ్ నిర్మల సత్యనారాయణ, సిఐ నర్సిరెడ్డి , పాలక వర్గం ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గిరిరాజ్ కళాశాలలో నేడు ‘నషా ముక్త్ భారత్ అభియాన్’పై అవగాహన కార్యక్రమం

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూలై 21:కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ), నిజామాబాద్ క్షేత్ర కార్యాలయం, తెలంగాణ పోలీస్ ఈగల్ ఫోర్స్ సహకారంతో జూలై 22, 2026 (బుధవారం) ఉదయం నిజామాబాద్‌లోని గిర్‌రాజ్ ప్రభుత్వ కళాశాలలో లినషా ముక్త్ భారత్ అభియాన్’ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించనుంది.ఈ కార్యక్రమానికి రీజినల్ నార్కోటిక్స్ కంట్రోల్ సెంటర్ ఈగల్ ఫోర్స్ డీఎస్పీ ఎం. సోమనాథం ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు.మత్తు పదార్థాల దుర్వినియోగం, ముఖ్యంగా యువతలో పెరుగుతున్న నేపథ్యంలో వాటి వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక, ఆర్థిక దుష్పరిణామాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టడంలో యువత, విద్యాసంస్థలు, తల్లిదండ్రులు, పౌర సమాజం చురుకైన పాత్ర పోషించాల్సిన అవసరాన్ని కార్యక్రమంలో వివరించనున్నారు.‘నషా ముక్త్ భారత్ అభియాన్’ ను సామాజిక న్యాయ ఒ సాధికారత మంత్రిత్వ శాఖ 2020 ఆగస్టు 15న దేశంలోని 272 జిల్లాల్లో ప్రారంభించగా, 2023 ఆగస్టు 15 నుంచి దేశవ్యాప్తంగా అన్ని జిల్లాలకు విస్తరించింది. మత్తు పదార్థాల వినియోగాన్ని నిరోధించడం, వ్యసనగ్రస్తులకు సహాయం అందించడం, సమాజంలో అవగాహన పెంపొందించడం ఈ అభియాన్ ప్రధాన లక్ష్యాలు.ఈ కార్యక్రమంలో మత్తు పదార్థాల దుర్వినియోగం వల్ల కలిగే హానికర ప్రభావాలు, నార్కోటిక్ డ్రగ్స్‌కు సంబంధించిన చట్టపరమైన అంశాలు, ఆరోగ్యకర జీవనశైలి ప్రాముఖ్యత, ప్రభుత్వ హెల్ప్‌లైన్లు, పునరావాస సేవల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించనున్నారు.అదనంగా, “డ్రగ్ రహిత భారతం సాధించడంలో యువత పాత్ర” అనే అంశంపై గిర్‌రాజ్ ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీ నిర్వహించనున్నారు. పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు ప్రదానం చేయనున్నారు.మత్తు పదార్థాల రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ముఖ్యంగా యువత ఈ ఉద్యమంలో ముందుండి బాధ్యతాయుతమైన పాత్ర పోషించాలని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ పిలుపునిచ్చింది.

## ప్రతి విద్యాసంస్థలోని యువతను మై భారత్ పోర్టల్‌లో నమోదు చేయాలి... స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. శ్రీజ

జిల్లా యూత్ పార్లమెంట్ నిర్వహించి రాష్ట్ర స్థాయికి ప్రతిభావంతులను ఎంపిక చేయాలివికసిత్ భారత్, నషా ముక్త్ భారత్ కార్యక్రమాల్లో యువతను విస్తృతంగా భాగస్వాములను చేయాలిఎనిమిది విభాగాల్లో నషా ముక్త్ భారత్ పోటీలు నిర్వహించాలిప్రతి నెల కెరీర్ గైడెన్స్ కార్యక్రమాలు నిర్వహించాలిపదవ తరగతి, ఇంటర్ తర్వాత ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలిప్రత్యేక కమిటీ ఏర్పాటుచేసి కెరీర్ గైడెన్స్‌కు అవసరమైన అధ్యయన సామగ్రి సిద్ధం చేయాలి




ఖమ్మం, జూలై -21:లోకల్ గైడ్ :కేంద్ర ప్రభుత్వం యువత కోసం ప్రారంభించిన మై భారత్ పోర్టల్ ద్వారా అందుబాటులో ఉన్న అవకాశాలను ప్రతి విద్యార్థికి చేరేలా చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా యువజన కార్యక్రమాల సలహా సంఘంసమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించి మాట్లాడుతూ, కేంద్రప్రభుత్వం ప్రారంభించిన మై భారత్ పోర్టల్ ద్వారా యువతకు వివిధ రంగాల్లో అవకాశాలు కల్పిస్తోందన్నారు. ప్రస్తుతం జిల్లాలో సుమారు 14 వేల మంది యువత ఈ పోర్టల్‌లో నమోదు చేసుకున్నారని, ప్రత్యేక నమోదు కార్యక్రమం ద్వారా ఈ సంఖ్యను మరింత పెంచాలని సూచించారు.జిల్లాలోని ఇంటర్మీడియట్, డిగ్రీ, ఇంజినీరింగ్, మెడికల్, నర్సింగ్ కళాశాలలతో పాటు అన్ని విద్యాసంస్థలను సందర్శించి ప్రతి విద్యార్థిని మై భారత్ పోర్టల్‌లో నమోదు చేయించాలని ఆదేశించారు. అలాగే ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులను కూడా తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు.జిల్లా స్థాయిలో యూత్ పార్లమెంట్ నిర్వహించి విజేతలను రాష్ట్ర స్థాయికి పంపాలని, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన యువతకు భారత పార్లమెంట్‌లో పాల్గొనే అవకాశం లభిస్తుందని తెలిపారు. వికసిత్ భారత్ కార్యక్రమంలో నిర్వహించే క్విజ్ పోటీల్లో విజేతలకు దేశ సరిహద్దు రాష్ట్రాల పర్యటన అవకాశం లభిస్తుందని, కొన్ని కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన వారికి ప్రధాన మంత్రిని కలిసే అవకాశం కూడా ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాలపై యువతలో విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.నషా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా వ్యాసరచన, చిత్రలేఖనం, తదితర ఎనిమిది రకాల పోటీలను జిల్లాలో నిర్వహించాలని సూచించారు. జిల్లా స్థాయిలో విజేతలకు కేంద్ర స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం ఉంటుందని తెలిపారు.యువతకు భవిష్యత్ కెరీర్‌పై స్పష్టమైన అవగాహన కల్పించేందుకు ప్రతి నెల చివరి ఆదివారాల్లో కెరీర్ గైడెన్స్ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ అనంతరం ఉన్నత విద్య, వివిధ ప్రవేశ పరీక్షలు, ఉద్యోగ అవకాశాలు, రక్షణ రంగం, ఇతర వృత్తి రంగాలపై విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించాలని సూచించారు.కెరీర్ గైడెన్స్ కార్యక్రమాల సమర్థ నిర్వహణ కోసం సంబంధిత శాఖలతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి, అవసరమైన అధ్యయన సామగ్రి, పరీక్షల విధానం, కెరీర్ మార్గదర్శక సమాచారాన్ని సిద్ధం చేసి విద్యార్థులకు నిరంతరం అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ వెంకట్రామ్ బాబు, జిల్లా ఉపాధి అధికారి ఎన్. మాధవి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జి. జ్యోతి , లీడ్ బ్యాంక్ మేనేజర్ ఎ. రవిప్రసాద్, జిల్లా ఇంటర్మీడి యేట్ విద్యాధికారి కె. రవిబాబు, జిల్లా విద్యాధికారి, జిల్లా యువజన క్రీడల అధికారి టి. సునీల్ రెడ్డి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, ఎన్ఎస్ఎస్ జిల్లా ప్రోగ్రాం అధికారి శ్రీనివాస్ రావు, అడిషనల్ డిఎంహెచ్ఓ., సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## టెక్స్‌టైల్ రంగ అభివృద్ధికి కేంద్రం తీసుకుంటున్న చర్యలేంటి..?



లోకల్ గైడ్. ఖమ్మం తెలంగాణలో చేనేత రంగానికి అందుతున్న ప్రోత్సాహకాలేమిటి..? లోక్‌సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి సమాధానమిచ్చిన కేంద్ర జౌళి శాఖ సహాయ మంత్రి న్యూ ఢిల్లీ:టెక్స్ టైల్స్ రంగ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో తెలపాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో ప్రశ్నించారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో భాగంగా మంగళవారం టెక్స్‌టైల్ రంగానికి సంబంధించి కీలక ప్రశ్నలు సంధించారు. తెలంగాణలో ఆమోదించిన చేనేత-పవర్‌లూమ్ రంగాలకు అందుతున్న కేంద్ర సహాయం, ఎగుమతుల ప్రోత్సాహం మరియు కార్మికుల సామాజిక భద్రతపై ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. కేంద్ర జౌళి శాఖ సహాయ మంత్రి పబిత్ర మార్గెరిటా లిఖిత పూర్వకంగా సమాధానమిచ్చారు. తెలంగాణలో రెండు ఎస్ఐటీపీ పార్కుల ఏర్పాటు..యాదాద్రి భువనగిరి జిల్లాలోని పోచంపల్లి హ్యాండ్లూమ్ పార్క్ ద్వారా 189 యూనిట్లు, రంగారెడ్డి జిల్లాలోని వైట్ గోల్డ్ టెక్స్‌టైల్ పార్క్ ద్వారా 10 యూనిట్లు పూర్తయి వాణిజ్య కార్యకలాపాలు సాగిస్తున్నాయని వివరించారు. వరంగల్‌లో ‘పీఎం మిత్రా’ మెగా టెక్స్‌టైల్ పార్కు ద్వారా రూ. 3,862 కోట్ల పెట్టుబడులతో 24,500 మందికి ఉపాధి లభించిందని పేర్కొన్నారు. చేనేత క్లస్టర్ల అభివృద్ధి ఇలా.తెలంగాణ ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు 2021-26 మధ్య కాలంలో చిన్న క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమాల(ాజణూం) కింద 26 క్లస్టర్లు మంజూరయ్యాయని మంత్రి తెలిపారు. దీనికోసం కేంద్రం రూ. 1,223.97 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించగా, ప్రత్యక్షంగా 4,971 మంది చేనేత కార్మికులు లబ్ధి పొందారని స్పష్టం చేశారు. మోడిఫైడ్ గ్రూప్ వర్క్‌షెడ్ పథకం (+ఔూా) కింద 1 ప్రాజెక్టు మంజూరు కాగా రూ. 13.04 లక్షల గ్రాంటులో రూ. 7.82 లక్షలు విడుదలయ్యాయన్నారు. మార్జిన్ మనీ సబ్సిడీ (వీమీా) కింద 149 ప్రాజెక్టులు పూర్తయి రూ. 159.01 లక్షల సబ్సిడీ,ాూఖఖీూ కింద 16 ప్రాజెక్టులకు రూ. 55.91 కోట్ల సబ్సిడీ విడుదలైనట్లు తెలిపారు. 11,719 మగ్గాలు/కిట్లకు రూ. 1,252.36 లక్షల సబ్సిడీ అందజేసినట్లు తెలిపారు.కార్మికుల సంక్షేమం, నిధులుమూతపడిన 4 మిల్లులకు సంబంధించి టెక్స్‌టైల్స్ వర్కర్స్ రిహాబిలిటేషన్ ఫండ్ (ఎఔ=ఖీూ) కింద 643 కార్మికులకు రూ.3.19 కోట్లు పంపిణీ చేశామని, హైదరాబాద్ సర్వీస్ సెంటర్ ద్వారా 1,586 ట్రెయినీలకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చామని, కామన్ ఫెసిలిటీస్ సెంటర్ కోసం రూ.2కోట్లు, నూలు బ్యాంకు కార్పస్ ఫండ్ కొరకు రూ. 1.98 కోట్లు విడుదల చేశారమని తెలిపారు.బీమా, ఉపకార వేతనాలతో ప్రోత్సాహకంగ్రూప్ ఇన్సూరెన్స్ పథకం కింద 54,387 మంది నమోదు కాగా, సహజ మరణాలకు సంబంధించి 262 క్లెయిమ్స్ కింద రూ. 2,19,50,000, ఎస్ఎస్‌వై కింద 4,902 మంది విద్యార్థులకు రూ. 58,72,800 ఉపకార వేతనాలు పంపిణీ అయ్యాయని తెలిపారు. తెలంగాణ ఎగుమతిదారులతో సహా అందరికీ =శీజూూ, =శీణజ్ఞూ, జ్ఞూజ+ వంటి ఎగుమతి ప్రోత్సాహక పథకాలు అమల్లో ఉన్నాయనిమంత్రి తెలిపారు. 2026-27 లో సంప్రదాయ క్లస్టర్ల ఆధునికీకరణకు కృషి చేస్తున్నట్లు కేంద్ర మంత్రి వివరించారు.

## కల్యాణ లక్ష్మీ పథకం పేదలకు వారం

మార్కెట్ చైర్మెన్ శివారెడ్డి



నారాయణపేట జూలై 21:రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్ పథకం పేదలకు వరమని నారాయణపేట మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ సదా శివారెడ్డి అన్నారు.మంగళవారం నారాయణపేట మండలం జాజాపురం రైతు వేదికలో ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి,డిసిసి మాజీ అధ్యక్షుడు కే.శివకుమార్ రెడ్డి ఆదేశాలమేరకు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కల్యాణ లక్ష్మీ,షాది ముబారక్ 237 మందికి,సి ఎం రిలీఫ్ కింద 34 మందికి చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోట్ల రవీందర్ రెడ్డి , మత్స్యకార సంఘం కాంత్ కుమార్ , ఎమ్మార్వో అమరేంద్ర కృష్ణ,వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఖమ్మం గాంధీచౌక్ వరప్రదాత షిర్డిసాయి మందిర్ లో శ్రీ షిర్డిసాయి దీక్షలు ప్రారంభం



ఖమ్మం :లోకల్ గైడ్ :గాంధీచౌక్ వరప్రదాత షిర్డిసాయి మందిరం 16వ గురుపౌర్ణమి వేడుకలలో భాగంగా మంగళవారం సాయినాధుని భక్తులు సుమారు 300 మంది సాయి మాలాధారణ ను ధరించారు . ఉదయం బాబా వారికి పంచామృత అభిషేకం , గోపూజ , శ్రీ లక్ష్మీ గణపతి హోమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో వరప్రదాత శిరిడి సాయి మందిర్ చైర్మన్ డాక్టర్ శ్రీ వేములపల్లి వెంకటేశ్వరరావు , అరవపల్లి నిరంజన్ , పొట్టి వెంకట దుర్గా ప్రసాద్ , కురువెళ్ళ జగన్ మోహన్ రావు , కాకరపర్తి సూర్యనారాయణ , వేములపల్లి శ్రీనివాస్ రావు , వేములపల్లి నరేష్ , గన్నవరపు నాగేశ్వరరావు , కుసుమ శ్రీనివాసరావు , బోనగిరి ఉమేష్ , నోముల శ్రీనివాస్ , నూనె శ్రీనివాసరావు , శీలం హనుమంతరావు తదితర భక్తులు పాల్గొన్నారు .

## యూరియా, డీఏపీ కొరతతో రైతుల ఆందోళన.



లోకల్ గైడ్/బంట్వారం మండలంలో యూరియా, డీఏపీ ఎరువుల కొరత తీవ్రంగా ఉందని వివిధ గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎరువుల బుకింగ్ కోసం మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినప్పటికీ, తగినంత స్టాక్ లేక రైతులకు ఎరువులు అందడం లేదని తెలిపారు. ముఖ్యంగా గత వారం రోజులుగా ఒక్క యూరియా సంచి కూడా అందుబాటులో లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఇటీవల రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో పంటలకు ఊపిరి వచ్చిన నేపథ్యంలో యూరియా, డీఏపీ చల్లి పంటలను కాపాడుకోవాలని రైతులు భావిస్తున్నప్పటికీ, యాప్‌లో చూపిస్తున్న పలు కేంద్రాల్లో కూడా ఎరువులు లభ్యం కాకపోవడంతో నిరాశ చెందుతున్నారు. ఈ పరిస్థితి బంట్వారం మండలంతో పాటు పరిసర మండలాల రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోందని అన్నారు. జిల్లా వ్యవసాయ అధికారులు వెంటనే స్పందించి, యూరియా, డీఏపీ ఎరువుల తగినంత స్టాక్‌ను అందుబాటులో ఉంచి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అల్లాపురం చెంద్రయ్య, అల్లాపురం వెంకటయ్య, ఎక్కెల్లి ప్రవీణ్, జింకల మాణిక్యప్ప తదితర రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వ దమనకాండను ఖండిస్తున్నాం నీట్ పేపర్ లీకేజీపై సమగ్ర విచారణ జరపాలి. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వ దమనకాండను ఖండిస్తున్నామనీ సీనియర్ న్యాయవాదులు మల్లేపల్లి ఆదిరెడ్డి, జి. మోహన్ అన్నారు.నీట్ పరీక్షల లీకేజ్ పై సమగ్రమైన విచారణ జరిపి ఈ లీకేజీ కి బాధ్యులైన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రసాద్ రాజీనామా చేయాలని విద్యార్థులు,యువత,విద్యార్థుల తల్లిదండ్రులు ఈ దేశ పార్లమెంటు ముట్టడికి బయలుదేరిన క్రమంలో కేంద్ర ప్రభుత్వం పాశవికంగా, ఆటవికంగా విద్యార్థులపై,విద్యార్థుల తల్లిదండ్రులపై యువతపై దాడులు చేయడం జరిగింది.ఈ దుశ్చర్యను నిరసిస్తూ మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోనీ జిల్లా న్యాయస్థానం ప్రధాన ద్వారం ఎదుట న్యాయవాదులు నల్ల బ్యానర్ తో నిరసన వ్యక్తం చేసి ఈ దేశ యువత విద్యార్థులు చేస్తున్న పోరాటానికి సంఘీభావం ప్రకటించడం జరిగింది.ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాదులు మల్లెపెల్లి ఆదిరెడ్డి,జి.మోహన్ మాట్లాడుతూ నీట్ పరీక్ష ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారంపై సమగ్ర, నిష్పక్షపాత విచారణ జరిపి,బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలనడం ఏమైనా అన్యాయమైన డిమాండా.! అన్నారు.లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న నీట్ వంటి జాతీయ స్థాయి పరీక్షల్లో ప్రశ్నపత్రాల లీకేజీ జరగడం అత్యంత ఆందోళనకరమని అన్నారు.ఈ ఘటన దేశ విద్యా వ్యవస్థ విశ్వసనీయతను దెబ్బతీసిందని, పలువురు విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారని,విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర మానసిక ఆందోళనకు గురయ్యారని, ఆవేదన వ్యక్తం చేశారు.నీట్ లీకేజీ వ్యవహారంపై న్యాయమైన డిమాండ్లతో గత కొన్ని రోజులుగా దఫాలు, దఫాలుగా ప్రజాస్వామ్యబద్ధంగా భిన్న రూపాల్లో నిరసన వ్యక్తం చేస్తున్న ఈ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించింది అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి పరిష్కారం రాని సందర్భంలోనే పార్లమెంట్ ముట్టడికి శాంతియుతంగా బయలుదేరడం జరిగిందన్నారు. ఆ సందర్భంలో విద్యార్థులు,యువత,వారి తల్లిదండ్రులపై పోలీసులు లాటిఛార్జ్ చేయడం,తలలు పగిలేలా కొట్టడం,అడ్డుకోవడం, అరెస్టులకు పాల్పడడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రజల గొంతును వినాల్సిన ప్రభుత్వం,నిరసన తెలిపే హక్కును అణచివేయడానికి ప్రయత్నించడం ఆందోళనకర పరిణామమని అన్నారు.సీనియర్ న్యాయవాదులు జి వెంకటేశ్వర్లు,అనంతుల శంకరయ్య,ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన ప్రభుత్వాలు రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య సూత్రాలు, భావ ప్రకటనా స్వేచ్ఛ, శాంతియుత నిరసన తెలిపే పౌరుల హక్కులను గౌరవించాల్సిన బాధ్యత కలిగి ఉండాలని న్యాయవాదులు అన్నారు. యువత విద్యార్థులు లేవనెత్తిన న్యాయమైన ప్రశ్నలకు సమాధానం ఇవ్వకుండా, సంబంధిత కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయకుండా,బాధ్యులపై చర్యలు తీసుకోకుండా,నిరసనకారులపై బలప్రయోగం చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థకు మంచిది కాదని అభిప్రాయపడ్డారు.గత కొన్ని రోజులుగా దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువజన సంఘాలు వివిధ ప్రజాస్వామ్య పద్ధతుల్లో తమ ఆందోళనను వ్యక్తం చేస్తున్నప్పటికీ, ప్రభుత్వం వారి ఆందోళనలను పట్టించుకోకుండా వ్యవహరిస్తోందని వారు విమర్శించారు. సమస్యను పరిష్కరించడానికి చొరవ చూపకుండా, ఉద్యమాలను అణచివేయాలనే ధోరణి అవలంబించడం దేశంలో మరింత ఉద్రిక్తతలకు దారితీసే ప్రమాదం ఉందన్నారు.మరొక సీనియర్ న్యాయవాది దర్శనం నరసింహ మాట్లాడుతూ నీట్ పరీక్షా వ్యవస్థపై విద్యార్థుల్లో తిరిగి విశ్వాసం నెలకొల్పాలంటే, లీకేజీ వ్యవహారంపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో లేదా స్వతంత్ర ఉన్నతస్థాయి దర్యాప్తు సంస్థ ద్వారా సమగ్ర విచారణ జరిపి, లీకేజీ కుట్రలో పాల్గొన్న ప్రతి ఒక్కరిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే విద్యార్థుల న్యాయమైన ఆందోళనలను అణచివేయకుండా,వారితో చర్చలు జరిపి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, అరెస్టు చేసిన విద్యార్థులను బేశారతిగా విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువత చేపడుతున్న ప్రజాస్వామ్యబద్ధమైన ఉద్యమాలకు నల్లగొండ జిల్లా న్యాయవాదులు తమ సంపూర్ణ సంఘీభావాన్ని ప్రకటిస్తూ, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం తమ స్వరాన్ని వినిపిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కట్టా అనంతరెడ్డి,గుర్రం వెంకట్ రెడ్డి, బ్రహ్మాచారి, భువనగిరి రవి, నర్సాజి, నాగిరెడ్డి, బొమ్మరబోయిన వెంకన్న, కిషోర్ కుమార్,పందుల సైదులు, అన్నపూసల ఐలేష్,పజ్జూరి స్వామి గౌడ్, శేఖర్, ఎన్.రాములు,సంద యాదయ్య, ఆవుల ప్రేమ సుందర్, దున్న లింగస్వామి, బరిగల సైదులు, బి.వెంకటేశ్వర్లు, కే.విజయ్ కుమార్,వెంకట్ ముదిరాజ్, కే.శంకర్ ముదిరాజ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## దేశ రాజకీయాలను శాసించే శక్తి యువతరంలో నే ఉంది-- ఆక్రోషం పెరిగిపోయి ఉద్యమాల వైపు పరుగులు

ఎం ఎల్ సి నెల్లికంటి సత్యం .




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.దేశంలో నిరుద్యోగం పెరిగిపోయి యువత ఆక్రోసానికి గురై ఉద్యమాల వైపు సాగుతున్నారని నిన్న ఢిల్లీలో జరిగిన నిరసన ప్రదర్శ నే నిదర్శనమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు మంగళవారం సిపిఐ కార్యాలయంలో జరిగిన ఏఐవైఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. దేశ రాజకీయాలను శాసించే శక్తి యువతరం చేతిలో మాత్రమే ఉందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి యువతను కాక్రోచ్లు అంటూ వ్యంగంగా మాట్లాడడాన్ని నిరసిస్తూ ఏర్పడిన సీజేపీ నీట్ పేపర్ లీకేజీ కు కారకులైన కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీ జంతర్మంతర్ వద్ద చలో పార్లమెంట్ ముట్టడిలో వేలాదిమంది యువత పాల్గొనడం దేశంలో యువత తిరుగుబాటుకు సిద్ధమైనట్లేనని అన్నారు రాజకీయాల్లో గతంలో నైతిక విలువలు ఉండేవని నేటి రాజకీయాల్లో అవి విస్మరించి పాలన సాగిస్తున్నారని అన్నారు గతంలో రైల్వే మంత్రిగా ఉన్న లాల్ బహుదూర్ శాస్త్రి రైలు ప్రమాదానికి గురైతే వెంటనే రాజీనామా చేశారని బిజెపి ప్రభుత్వంలోని విద్యాశాఖ మంత్రి పేపర్ లీకేజీకి రాజీనామా చేయాలని దేశవ్యాపిత ఆందోళన సాగుతున్న ని సిగ్గుగా రాజనామ చేయకపోవడం విడ్డూరకరమన్నారు యువశక్తిని పోలీసులతో అణగ తొక్కలని చూస్తే శ్రీలంక తరహా ఉద్యమం తప్పదని అన్నారు దేశంలో నిరుద్యోగ సమస్య పరిష్కారానికి బిజెపి ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు బిజెపి ఎన్నికల ముందు యువతకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీని వెంటనే అమలు పరచాలని డిమాండ్ చేశారు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగాల నోటిఫికేషన్ వెంటనే విడుదల చేసి ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ధర్మేంద్ర మాట్లాడుతూ ఉద్యోగ పోటీ పరీక్షల నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు నీట్ పేపర్ లీకుకు ప్రధాన బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు సెప్టెంబర్ 8 9 10 తేదీల్లో యాదగిరిగుట్టలో జరుగు ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తీర్పారి వెంకటేశ్వర్లు జిల్లా ఉపాధ్యక్షులు అన్నమల్ల నవీన్ కార్యదర్శి యషబోయిన మల్లేశం గడ్డం నవీన్ బండారు శంకర్ జూలూరు వెంకటాచారి దశరథ బాబి తదితరులు పాల్గొన్నారు

## మహిళల ఆర్థిక సాధికారతకు అవగాహన కార్యక్రమం

సిద్ధిపేటలో స్వయం సహాయక సంఘాల ఆర్థిక అక్షరాస్యత, సైబర్ భద్రతపై శిక్షణ కార్యక్రమం



లోకల్ గైడ్ సిద్దిపేట, జూలై 21:స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ) మహిళా గ్రూపు లీడర్లకు ఆర్థిక అక్షరాస్యత, పొదుపు, డిజిటల్ బ్యాంకింగ్, సైబర్ భద్రత, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, స్వయం ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించేందుకు సిద్దిపేటలోని ఆర్‌సెటీ (నాబార్డ్)లో మంగళవారం ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. లీడ్ బ్యాంక్ కార్యాలయం (ఎల్‌డీఎం) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 85 మంది మహిళా గ్రూపు లీడర్లు పాల్గొన్నారు.రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) అసిస్టెంట్ జనరల్ మేనేజర్ చేతన్ గోరేకర్ మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో పొదుపు అలవాటు పెంపొందించుకోవాలని, బ్యాంకుల పొదుపు పథకాలు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, రికరింగ్ డిపాజిట్లు, డిజిటల్ బ్యాంకింగ్ సేవలను వినియోగించుకోవడం ద్వారా ఆర్థిక భద్రతను మరింత బలోపేతం చేసుకోవచ్చని సూచించారు.జిల్లా సైబర్ క్రైమ్ డీఎస్పీ పి. రాజు మాట్లాడుతూ ఓటీపీ, సీవీవీ, ఏటీఎం పిన్, బ్యాంక్ పాస్‌వర్డ్ వంటి గోప్యమైన వివరాలను ఎవరికీ చెప్పొద్దని, అనుమానాస్పద లింకులు, ఫోన్ కాల్స్, సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు లేదా సైబర్ క్రైమ్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలని తెలిపారు.నాబార్డ్ జిల్లా అభివృద్ధి మేనేజర్ నిఖిల్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన వంటి సామాజిక భద్రతా పథకాలలో ప్రతి మహిళ సభ్యత్వం పొందాలని సూచించారు. డీఆర్‌డీఏ ఏపీడీ సుధీర్ స్వయం సహాయక సంఘాల పంచసూత్రాలు, క్రమబద్ధమైన పొదుపు, సమావేశాలు, రికార్డుల నిర్వహణపై వివరించారు.లీడ్ జిల్లా మేనేజర్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, బ్యాంకు రుణాలు, డిజిటల్ బ్యాంకింగ్ సేవలు, ఆర్థిక ప్రణాళికపై అవగాహన కల్పించగా, ఆర్‌సెటీ డైరెక్టర్ గిమ్మనాయక్ ఉచితంగా అందిస్తున్న 64 రకాల స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాల వివరాలను తెలియజేశారు. శిక్షణ అనంతరం బ్యాంకు రుణాల ద్వారా ఉపాధి అవకాశాలు పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు బ్యాంకింగ్ సేవలు, పొదుపు, సైబర్ భద్రత, సామాజిక భద్రతా పథకాలు, స్వయం ఉపాధి అవకాశాలపై విలువైన అవగాహన పొందారు. ఇటువంటి శిక్షణ కార్యక్రమాలను గ్రామీణ స్థాయిలో మరింత విస్తృతంగా నిర్వహించాలని వారు కోరారు.

## రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెంచుతానన పెన్షన్ ఇవ్వాలి



లోకల్ గైడ్. ఖమ్మం ఖమ్మం : తెలంగాణ వీరనారి మహిళా సంఘం జిల్లా కమిటీ సమావేశం ఖానాపురం ఆఫీస్ నందు భూక్య మణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షురాలు పి ఆర్ దేవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెంచుతానని చెప్పినటువంటి పెన్షన్ వృద్ధాప్య వితంతు వికలాంగుల ఒంటరి మహిళల పెన్షన్ 4000 మరియు 6000 వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలైనటువంటి పట్టణ పేదలకు దాదాపు 20 సంవత్సరాలుగా కూలీ నాలి చేసుకుని జీవిస్తున్నటువంటి వారికి నిలువ నీడ లేక డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు అప్లై చేసిన కలెక్టర్కు విన్నవించిన ఆర్థిక కి విన్నవించిన ఐతకవరకు అర్హులైన వారికి ఇండ్లను కేటాయించలేదని ప్రభుత్వం వెంటనే నిరుపేదలను గుర్తించి వారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలని కోరారు . ఢిల్లీ జంతర్ మంతర్ లో సోనం వాంగ్చుక్ 21 రోజులుగా ఆమరణ నిరవధిక దీక్షను భగ్నం చేసి హాస్పటల్ కి తరలించినా కూడా ట్రీట్మెంట్ కి సహకరించకుండా వెంటనే కేంద్ర మంత్రిని రాజీనామా చేసే వరకు నాకు ఎటువంటి ఫ్లూయిడ్స్ ఎక్కించవద్దని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన విషయం తెలిసిందే వెంటనే వారి సమస్యను పరిష్కరించాలని అన్నారు . కాక్రోచ్ పార్టీ అభిజిత్ ఢిల్లీ జంతర్ మంతర్లో ప్రభుత్వ అమరణ నిరాహార దీక్షకు కూర్చుంటే యువత మొత్తం కూడా అక్కడికి చేర ఢిల్లీ మొత్తాన్ని గడగడ లాడిస్తున్నారు వారి మీద భాష్ప వాయువు ప్రయోగం పోలీసుల లాఠీచార్జి అరెస్టులు వారి ఉద్యమాన్ని అపలేకపోతున్నాయి 12 సంవత్సరాల నుండి కేంద్ర ప్రభుత్వం బిజెపి దేశ యువతను టోటల్ వ్యవస్థని నిర్వీర్యం చేస్తున్న పరిస్థితి కనబడతావుంది వారికి ఎటువంటి ఉద్యోగాలు కాని సరైన భద్రత లేకుండా పోయింది కేంద్ర ప్రభుత్వం ఇకమీదటైనా దేశ యువత మీద దృష్టి సారించకపోతే బీజేపీ కనుమరుగైపోతుందని అన్నారు . మహిళలపై దాడులు ఎక్కువవుతున్నాయి ఈ రోజుల్లో సినిమా యాక్టర్ డాక్టరు రాజశేఖర్ సతీమణి జీవిత రాజశేఖర్ సోషల్ మీడియాలో మాట్లాడిన తీరు మహిళలకి అత్యంతకరంగా ఎందుకంటే ఒక భర్త ఎంతమందినైనా ఎఫైర్స్ పెట్టుకోవచ్చు వచ్చిన నష్టం ఏంటి అడవిలోకి అని చెప్పడం మహిళలోకానికి అవమాన సందేశం అందిస్తున్నారు ఆలోచించు కోవాల్సిన అవసరం ఉంది . ఆమె తీరును మార్చుకోవాలని అన్నారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ వీరనారి మహిళా సంఘం జిల్లా నాయకులు సిహెచ్ సత్యవతి , తిప్పర్తి రమ్య , వరద లలిత , కటకం వెంకటలక్ష్మి , మండల్ భవాని , కోటేశ్వరి , నాగలక్ష్మి సునీత రమాదేవి శ్రీదేవిఉపేంద్ర అనంతలక్ష్మి , ప్రవల్లిక , కామన దుర్గ భవాని , భవాని తదితరులు పాల్గొన్నారు .

## ఢిల్లీలో విద్యార్థులపై పోలీసుల దాడిని ఖండిస్తూ ఐసా ఖమ్మం జిల్లా కమిటీ నిరసన ర్యాలీ



లోకల్ గైడ్. ఖమ్మంఏఎస్ఆర్ కళాశాల నుంచి ముస్తఫా నగర్ సెంటర్లోని ఏనుగుల బొమ్మ వరకు భారీ నిరసనఖమ్మం: ఢిల్లీలో శాంతియుతంగా "మార్చ్ టు పార్లమెంట్" నిర్వహిస్తున్న విద్యార్థులపై పోలీసులు విచక్షణారహితంగా లాఠీచార్జ్ చేయడం, భాష్ప వాయు (టియర్ గ్యాస్) ప్రయోగించడం అత్యంత అమానవీయమని ఐసా ఖమ్మం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ ఘటనకు నిరసనగా ఏఎస్ఆర్ కళాశాల నుంచి ముస్తఫా నగర్ సెంటర్లోని ఏనుగుల బొమ్మ వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ జమ్ము అశోక్ మాట్లాడుతూ, దేశంలో బీజేపీ ప్రభుత్వం నియంతృత్వ పాలనను కొనసాగిస్తోందని విమర్శించారు. ప్రశ్నించిన వారిని దేశద్రోహులుగా ముద్ర వేయడం, ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాడుతున్న విద్యార్థులపై లాఠీచార్జీలు, భాష్ప వాయు ప్రయోగాలతో అణచివేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. విద్యార్థులు తమ హక్కుల కోసం శాంతియుతంగా ఆందోళన చేస్తే వారిపై దాడులు చేయడం కేంద్ర ప్రభుత్వ అహంకారపూరిత వైఖరికి నిదర్శనమని పేర్కొన్నారు.నీట్ పేపర్ లీకేజీతో దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని, విద్యా వ్యవస్థపై విద్యార్థులు, తల్లిదండ్రుల్లో నమ్మకం దెబ్బతిన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించకుండా ఉద్యమాలను అణచివేసే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. ఈ ఘటనకు పూర్తి నైతిక బాధ్యత వహిస్తూ దేశ ప్రధానమంత్రి, కేంద్ర విద్యాశాఖ మంత్రి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.నీట్ పరీక్ష లీకేజీ వ్యవహారంతో తీవ్ర మానసిక వేదనకు గురైన ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం తగిన నష్టపరిహారం ప్రకటించాలని, పేపర్ లీకేజీకి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఆందోళన చేస్తున్న విద్యార్థులపై నమోదైన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, గాయపడిన వారికి మెరుగైన వైద్య సహాయం అందించాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల గొంతును అణచివేసే ఫాసిస్టు విధానాలను దేశ ప్రజలు సహించరని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు విద్యార్థి ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో ఆఖిల భారత విద్యార్థి సంఘం నాయకులు శరన్, నరేష్, అనూష, లక్ష్మి, కౌశల్య, నాగరాణి, అనన్య, రాంబాబు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన పోలీసు దాడిని తీవ్రంగా ఖండించారు.

## ఏన్కూర్ పోలీస్ స్టేషన్‌లో మహిళపై కత్తితో దాడి -- నిందితుడు అరెస్ట్



లోకల్ గైడ్. ఏన్కూరు ఏన్కూర్ మండలం ఎర్రబోడు తండాకు చెందిన భూక్యా రజని కుటుంబ కలహాల కారణంగా గత కొంతకాలంగా తన భర్త భూక్యా రాంబాబుకు వేరుగా నివసిస్తోంది. రజని ఏన్కూర్ నాటి పోలీసు వచ్చిన సమయంలో, అక్కడికి వచ్చిన ఆమె భర్త రాంబాబు ఆమెతో గొడవపడి బెదిరింపులకు పాల్పడ్డాడు.దీంతో రజని ఫిర్యాదు చేసేందుకు ఏన్కూర్ పోలీస్ స్టేషన్‌కు రాగా, మధ్యాహ్నం సుమారు 1:40 గంటలకు రాంబాబు కత్తితో పోలీస్ స్టేషన్‌కు వచ్చి రజనిపై దాడి చేశాడు. ఈ దాడిలో ఆమె ఎడమ భుజం, ఎడమ మణికట్టు వద్ద గాయాలయ్యాయి. వెంటనే అప్రమత్తమైన పోలీస్ సిబ్బంది నిందితుడిని అదుపులోకి తీసుకొని, అతని వద్ద ఉన్న కత్తిని స్వాధీనం చేసుకుని బాధితురాలిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనపై ఏన్కూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, నిందితుడు భూక్యా రాంబాబును అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరచడం జరిగింది .

## మన ఓటు....మన బాధ్యత.

## ఓటు పరిరక్షణలో బి.ఎల్. ఏలు కీలకంగా వ్యవహరించాలి.

మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ..




వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి జూలై 21:ఓటు పరి రక్షణలో బి ఎల్ ఏ లు కీలక భూమిక పోషించాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. మంగళ వారం సర్ (ఓటర్ జాబితా సవరణ) కార్యక్రమాన్ని వనపర్తి , పెద్దమందడి, గోపాల్ పేట్ మండలాలలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పర్యవేక్షించారు. అదే విధంగా సర్ ప్రక్రియ జరుగుతున్న విధానాన్ని వనపర్తి మండలం అంజని గిరి వెంకటాపూర్ అంకూర్, పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి, దొడగుంటపల్లి, ముందరి తండా, చీకురు చెట్టు తండా, సూల్ తండా గట్ల ఖానాపూర్, గోపాల్ పేట్ మండలంలోని మున్ననూరు, చెన్నూరు, తాడిపర్తి , తిరుమలాపూర్ గ్రామాలలో ఆయన పర్యటించి బి.ఎల్.ఓ, బి.ఎల్.ఏ ప్రజా ప్రతినిధులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఓటు మన బాధ్యత అనే నినాదంతో, ప్రతి ఓటరుకు వివిధ లకు సంబంధిత అధికారులను బి.ఆర్.ఎస్ పార్టీ బి.ఎల్.ఏలు ప్రత్యక్షంగా కలిసి సమాచారం ఇచ్చి సర్ ప్రక్రియలో పాల్గొనే విధంగా అప్రమత్తం చేయాలన్నారు.కార్యక్రమంలో వనపర్తి జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మండల పార్టీ అధ్యక్షుడు మాణిక్యం. రఘు వర్ధన్ రెడ్డి, మాధవరెడ్డి, రవి ప్రకాష్ రెడ్డి దేగ మహేశ్వర్ రెడ్డి, నరేష్ చిట్యాల రాము, పెద్దమందడి మండలం జగదీశ్వర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, రవీందర్ రావు, లక్ష్మణ్ గౌడ్ ,శంకర్ నాయక్, రమేష్ హనుమంతు, శ్రీనివాస్ రెడ్డి .గోపాల్ పేట్ మండలం తిరుపతయ్య తదితరులు ఉన్నారు.

## రైతులకు సాగునీరు అందించడంపై దృష్టి పెట్టండి.. కాంగ్రెస్ నేతలకు బీఆర్ఎస్ హెచ్చరిక

హరీష్‌రావుపై విమర్శలు మానుకోవాలి.. చందులాపూర్‌లో బీఆర్ఎస్ నాయకుడు సూరగొని రవిగౌడ్



లోకల్ గైడ్ చిన్నకోడూరు, జూలై 21:కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను విస్మరిస్తోందని, సాగునీటి సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సూరగొని రవిగౌడ్ డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం చందులాపూర్ గ్రామంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.మాజీ మంత్రి టి. హరీష్‌రావు, జడ్పీ చైర్మన్ వేలేటి రోజా రాధాకృష్ణ శర్మలపై విమర్శలు చేసే స్థాయి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్‌కు లేదని ఆయన అన్నారు. రంగనాయక సాగర్ ప్రాజెక్టు నుంచి చందులాపూర్, రామంచ గ్రామాలకు సాగునీరు అందించేందుకు రూ.6 కోట్లతో లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే భూమిపూజ నిర్వహించామని గుర్తు చేశారు.సిద్దిపేట నియోజకవర్గ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిధులు నిలిపివేసిందని ఆరోపించారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని మాజీ మంత్రి హరీష్‌రావు ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారని తెలిపారు.అభివృద్ధి అంశంపై అల్లిపూర్, చందులాపూర్ గ్రామాల్లో జరిగిన పనులపై బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. రంగనాయక సాగర్ ప్రాజెక్టు వల్ల వేలాది మంది రైతుల జీవితాల్లో వెలుగులు నిండాయని పేర్కొన్నారు. రైతుల సమస్యలను పక్కనబెట్టి రాజకీయ విమర్శలు చేయకుండా, ప్రాజెక్టులు నింపి సాగునీరు అందించేలా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ సందీల భద్రయ్య, బల్ల ప్రభు, బచ్చగారి మల్లేశం, గుడిసె శ్రీనివాస్, రైతులు కుమ్మరి శంకరయ్య, బుర్ర వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి: ------ జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి 21 : ఎస్ ఐ ఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) సి. సుదర్శన్ రెడ్డి రాష్ట్రంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ పురోగతిపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. వనపర్తి జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి జిల్లాల్లో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియ పురోగతిపై సమీక్ష నిర్వహించారు. జిల్లాల వారీగా ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ఎంత శాతం పూర్తయిందని ఇంకా ఎంత మేర చేయాల్సి ఉందని దానిపై ఆరా తీశారు. మరో వారం రోజుల్లో 90 శాతానికి చేరుకోవాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అన్ని జిల్లాల అధికారులకు సూచించారు. వీసి అనంతరం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని తహసీల్దార్లను ఆదేశించారు. అందరూ తహసీల్దార్లు ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించి, ఫారాల సేకరణ, ఆన్లైన్ లో నమోదు, తదితర పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహసీల్దార్లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎస్సీ సెల్ బాధ్యతలు మేడిపల్లి శ్రీకాంత్‌కు

రాష్ట్ర చైర్మన్ కవ్వంపల్లి ఆదేశాలతో నియామకం --

పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నాయకుల పిలుపు



లోకల్ గైడ్ చిన్నకోడూరు, జూలై 21:చిన్నకోడూరు మండలం మేడిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు మంద శ్రీకాంత్‌ను కాంగ్రెస్ ఎస్సీ సెల్‌లో కీలక బాధ్యతలకు నియమించారు. రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు, జిల్లా చైర్మన్ తప్పెట శంకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ మీసం మహేందర్ యాదవ్ సూచనలతో అధికారికంగా ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు.అదేవిధంగా అనంతసాగర్ గ్రామానికి చెందిన మెట్ల అజయ్‌ను కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన నాయకులను పార్టీ నేతలు అభినందించారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నంగునూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి, డీసీసీ జనరల్ సెక్రటరీ సందబోయిన పరశురాములు, ఎస్సీ సెల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ కాటన్ కిషన్, జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, మండల అధ్యక్షుడు కొమ్ము ప్రశాంత్‌తో పాటు పార్టీ నాయకులు గొట్టిపర్తి చందు, అంతగిరి చంద్రశేఖర్, అశోక్, సంజీవ్, రాజు, శంకర్, పుట్ల యేసు, సత్యన్న తదితరులు పాల్గొని నూతన బాధ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## న్యాయాధికారులచే ప్రాజెక్ట్ పి.ఆర్.ఏ.ఎన్. ఆవిష్కరణ




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.యునైటెడ్ నేషన్స్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకనామిక్ అండ్ సోషల్ అఫైర్స్ (ఖమ్మం) లో నమోదైన సివిల్ సొసైటీ ఆర్గనైజేషన్ (జూడా), ఖమ్మం యొక్క శాశ్వత భాగస్వామి మరియు ఖమ్మం ఖమ్మం గ్లోబల్ మార్కెట్ప్లేస్ (ఖమ్మం) లో రిజిస్ట్రేషన్ నంబర్ 33648 నమోదైన +ఖమ్మం, న్యూఢిల్లీకి చెందిన +ఖ రోటరాక్ట్ ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో, చట్టపరమైన సాధికారత మరియు పౌరుల సంక్షేమం పట్ల తన నిబద్ధతను మరింత బలోపేతం చేస్తూ ప్రాజెక్ట్ పి.ఆర్.ఏ.ఎన్. (ప్రజారక్షణ) ను ప్రారంభించింది.ఆధ్వర్యంలో స్థాపించబడిన ఈ కార్యక్రమం, ముఖ్యంగా మహిళలు, పిల్లలు, వృద్ధులు మరియు దివ్యాంగులు సహా ప్రతి పౌరుడికి సమయానుకూల న్యాయ సహాయం, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం మరియు న్యాయ ఆధారిత సహాయ సేవలు అందుబాటులో ఉండేలా చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది.ప్రాజెక్ట్ పి.ఆర్.ఏ.ఎన్.ను శ్రీ పి. వసంత్ గారు, జిల్లా న్యాయ సేవల సంస్థ (ఖమ్మం) చైర్మన్ మరియు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ & సెషన్స్ జడ్జి గారు ప్రారంభించారు. వారి నాయకత్వం ద్వారా న్యాయ అవగాహనను పెంపొందించడం మరియు సమాజ ఆధారిత కార్యక్రమాల ద్వారా న్యాయం అందుబాటులోకి తీసుకురావడం యొక్క ప్రాముఖ్యత మరింత స్పష్టమవుతోంది.ఈ ప్రాజెక్ట్ డా. సుధీయా రత్న కుమార్ గోడిపేట గారు, మేజర్ జనరల్, సౌత్ ఏషియా కమాండర్, ఇంటర్నేషనల్ పోలీస్ కమిషన్ (గ్లోబల్ కమాండ్) ×+ఖ, డిపార్ట్మెంట్ ఆఫ్ పీస్‌కీపింగ్ ఆపరేషన్స్, ఖమ్మం గారితో అనుబంధంగా ఉంది.ఈ కార్యక్రమానికి విశిష్టమైన న్యాయ సలహా మండలి మద్దతు అందిస్తోంది. ఇందులో శ్రీ కుతూరు రవీందర్ రెడ్డి గారు, రిటైర్డ్ చీఫ్ స్పెషల్ జడ్జి మరియు తెలంగాణ జడ్జెస్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు; శ్రీమతి సత్తారు రజని గారు, రిటైర్డ్ జిల్లా జడ్జి మరియు ప్రాక్టీసింగ్ అడ్వకేట్; మరియు శ్రీ సయ్యద్ రిజ్వాన్ గారు, సుప్రీంకోర్టు ఆఫ్ ఇండియా అడ్వకేట్ ఉన్నారు. సంస్థ ప్రాజెక్ట్ పి.ఆర్.ఏ.ఎన్.ను పౌరులకు సులభంగా అందుబాటులో ఉండే వేదికగా రూపొందించింది. దీని ద్వారా ప్రజలు న్యాయ సహాయ సంస్థలు, మధ్యవర్తిత్వ సేవలు, కౌన్సెలింగ్ సదుపాయాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరియు సామాజిక సహాయ వ్యవస్థలతో అనుసంధానం చేయడం జరుగుతుంది. ఈ ప్రాజెక్ట్ ఆరు దశల ఫిర్యాదు పరిష్కార విధానాన్ని అనుసరిస్తుంది. ఇందులో ఫిర్యాదు నమోదు, ప్రాథమిక పరిశీలన, సంబంధిత అధికారులకు రిఫరల్, న్యాయ సలహా, మధ్యవర్తిత్వం మరియు సమస్య సంతృప్తికరంగా పరిష్కరించబడే వరకు నిరంతర ఫాలోఅప్ ఉంటాయి.దివ్యాంగుల హక్కులు మరియు సంక్షేమాన్ని ప్రోత్సహించడం ఈ కార్యక్రమంలోని ప్రధాన అంశాలలో ఒకటి. దివ్యాంగుల హక్కులు, పునరావాస సహాయం, విద్య, నైపుణ్యాభివృద్ధి, న్యాయపరమైన సహాయం మరియు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు ప్రాప్యత కల్పించేందుకు ఈ ప్రాజెక్ట్ కృషి చేస్తుంది.అదే విధంగా మహిళలు మరియు పిల్లల అభివృద్ధి కోసం చట్టపరమైన హక్కులు, హింస మరియు వివక్ష నుండి రక్షణ, బాలల సంక్షేమ సేవలు, కౌన్సెలింగ్ మరియు స్థాపిత న్యాయ సంస్థల ద్వారా రిఫరల్ విధానాలపై అవగాహన కల్పిస్తుంది.జిల్లా న్యాయ సేవల సంస్థ (ఖమ్మం), నల్గొండ సహకారంతో +ఖమ్మం సంస్థ న్యాయ అక్షరాస్యత కార్యక్రమాలు, అవగాహన ప్రచారాలు, భాగస్వామ్య సంస్థల సమావేశాలు, వర్క్‌షాప్‌లు మరియు కమ్యూనిటీ అవుట్‌రీచ్ కార్యక్రమాలను నిర్వహించనుంది.ఈ కార్యక్రమాల ద్వారా రాజ్యాంగ హక్కులు, న్యాయపరమైన పరిష్కార మార్గాలు, వినియోగదారుల రక్షణ మరియు అందుబాటులో ఉన్న ప్రభుత్వ సహాయ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించబడుతుంది.న్యాయ నిపుణులు, ప్రభుత్వ శాఖలు, విద్యాసంస్థలు, సివిల్ సొసైటీ సంస్థలు, వాలంటీర్లు మరియు కమ్యూనిటీ నాయకులతో కలిసి ప్రాజెక్ట్ పి.ఆర్.ఏ.ఎన్. సమర్థవంతమైన న్యాయ సహాయ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తుంది.పౌరులను సాధికారత కల్పించడం, శాంతియుత వివాద పరిష్కారాన్ని ప్రోత్సహించడం మరియు ప్రతి వ్యక్తి సామాజిక లేదా ఆర్థిక స్థితితో సంబంధం లేకుండా న్యాయం మరియు న్యాయ సహాయం అందుబాటులో ఉండేలా చేయడం పట్ల +ఖమ్మం సంస్థ తన పారదర్శకత, జవాబుదారీతనం మరియు సమగ్ర అభివృద్ధి నిబద్ధతను కొనసాగిస్తుంది.

## 18వ వార్డు భాగ్యనగర్ కాలనీలో మురికి కాలువల శుభ్రత



( లోకల్ గైడ్ షాద్నగర్ )షాద్‌నగర్: పట్టణంలోని 18వ వార్డు భాగ్యనగర్ కాలనీలో నెలకొన్న పారిశుధ్య సమస్యల పరిష్కారానికి చర్యలు వేగవంతమయ్యాయి. స్థానిక కౌన్సిలర్ జమాల్పూర్ సంతోషి చందూలాల్ ఆధ్వర్యంలో, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తంగిడిపల్లి శంకర్, కత్తి చంద్రశేఖరప్ప సమన్వయంతో కీర్తి అపార్ట్‌మెంట్ పక్కనున్న మురికి కాలువను మున్సిపల్ సిబ్బంది జేసీబీ సహాయంతో పూర్తిస్థాయిలో శుభ్రం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, భాగ్యనగర్ కాలనీలో మురికి కాలువల అభివృద్ధి పనులను త్వరలోనే పెద్ద ఎత్తున ప్రారంభించనున్నట్లు తెలిపారు. కాలనీలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడం, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టడం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు వెంకటేష్ టీచర్, రాములు, ఎస్. వెంకటయ్య, సంగ్యం రాజు, వార్డు ఇన్‌చార్జి నరసింహులు, శివ తదితరులు పాల్గొని పనులను పరిశీలించి, మున్సిపల్ అధికారులకు సహకారం అందించారు.

## విద్యార్థుల తలలు పగలగొట్టడమే బిజెపి లక్ష్యమా..!

కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి.!

ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్.!

షాద్ నగర్ పట్టణ చౌరస్తాలో భారీ ర్యాలీ.!

భగత్ సింగ్ వారసులుగా ప్రాణాలు పోయినా పోరాడుతాం..!




( లోకల్ గైడ్ షాద్నగర్ )దేశ రాజధానిలో జంతర్ మంతర్ వద్ద నీట్ -యూజీ పరీక్షల అక్రమాలపై కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని కాక్రోచ్ జనతా పార్టీ మరియు విద్యార్థి సంఘాల విద్యార్థులు ఆందోళన చేస్తుంటే ఆ విద్యార్థులపై బిజెపి ప్రభుత్వం ధమనకాండ ప్రయోగించి లాఠీ ఛార్జ్ చేసి విద్యార్థుల తలలు పగలగొట్టడం బాష్ప వాయువు ప్రయోగించి విద్యార్థులను అణచివేయడం దేనికి నిదర్శనమని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై మండిపడ్డారు శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై లాఠీలు ప్రయోగించి విద్యార్థుల తలలు పగలగొట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు ఎన్ని అక్రమ కేసులు పెట్టిన ఎంతమంది విద్యార్థులపై లాఠీచార్జి చేసిన విద్యార్థి ఉద్యమం ఆగదని కేంద్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు నీట్ -యూజీ ప్రశ్న పత్రాల లీకేజీలో బాధ్యత వహిస్తూ వెంటనే కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు...

## జాతీయ రహదారులపై ప్రమాదాల నియంత్రణే లక్ష్యం స్పెషల్ సీఎస్, రవాణా రోడ్డు భవనాల శాఖ వికాస్ రాజ్.

అన్ని జిల్లాల కలెక్టర్లతో మంగళవారం వీడియో. కాన్ఫరెన్స్ నిర్వహించారు .




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.జాతీయ రహదారులపై రోడ్డు ప్రమాదాల నియంత్రణే లక్ష్యమని స్పెషల్ సీఎస్, రవాణా రోడ్డు భవనాల శాఖ వికాస్ రాజ్ స్పష్టం చేశారు. జాతీయ రహదారులపై రోడ్డు భద్రత చర్యలపై స్పెషల్ సీఎస్, రవాణా రోడ్డు భవనాల శాఖ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి, పోలీస్ శాఖ, జాతీయ రహదారి శాఖ అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో హైదరాబాద్ నుంచిమంగళ వారంవీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు, స్పెషల్ సీఎస్, రవాణా రోడ్డు భవనాల శాఖ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి మాట్లాడుతూ.సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జాతీయ రహదారుల వెంట భారీ వాహనాలు, ట్రక్కులు పార్కింగ్ చేయవద్దని సూచించారు. నిర్దేశిత ప్రాంతాలు మినహా ఎక్కడా వాహనాలు పార్కింగ్ చేయవద్దని స్పష్టం చేశారు. అలాగే రోడ్డుపై ఆక్రమణలు ఉండకుండా చూడాలని సూచించారు. జిల్లా కలెక్టర్లు అధికారులు, పోలీసులు, జాతీయ రహదారుల అధికారులతో టాస్క్ ఫోర్స్ టీంలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే జాతీయ రహదారుల వెంట పోలీస్, రవాణా శాఖ అధికారుల పెట్రోలింగ్ వాహనాలు ఎప్పుడూ పెట్రోలింగ్ చేసేలా చూడాలని సూచించారు. ఆ వాహనంలో అత్యవసర సేవలు అందించే సామాగ్రి అందుబాటులో ఉండాలని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తమ జిల్లా పరిధిలో అన్ని ఆసుపత్రుల వివరాలు, ట్రామా కేర్ సెంటర్ల వివరాలు మ్యాపింగ్ చేసి అత్యవసర సమయంలో అందుబాటులో ఉండాలని సూచించారు. అన్ని జిల్లాల్లో బ్లాక్ స్పాట్స్ గుర్తించి.. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్డు భద్రత కింద జారీ చేసిన ఆదేశాలను జిల్లాలో పక్కాగా అమలు చేస్తామని జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ తెలిపారు.జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీ జాతీయ రహదారుల వెంట గుర్తించిన బ్లాక్ స్పాట్స్ సమస్యల పరిష్కారానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో జిల్లాలో చేపట్టిన పనులపై ఆరా తీసి భవిష్యత్తు ప్రణాళికలపై దిశా నిర్దేశం చేశారు. వీడియో కాన్ఫరెన్స్.లో.ంజూ శరత్ చంద్ర పవర్ జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ జె శ్రీనివాస్ జిల్లా రెవెన్యూ అధికారి దశరథ జిల్లా రవాణా అధికారి. శ్రీవాణి పాల్గొన్నారు

## అమరవీరుల పేరుతో మాటలు కాదు... చేతల్లో చూపించింది కేసీఆర్ ప్రభుత్వం!

తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మన్నె నారాయణ



( లోకల్ గైడ్ షాద్నగర్ )షాద్‌నగర్‌లో జరిగిన పలు వేదికలపై తెలంగాణ అమరవీరుల గురించి గొప్పగా మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు, ఒక విషయం తెలంగాణ ప్రజలకు చెప్పాలని తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మన్నె నారాయణ అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన వెంటనే అమరవీరుల కుటుంబాలకు రూ.10 లక్షల ఆర్థిక సాయం, కుటుంబంలోని ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం అందించిన ప్రభుత్వం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రత్యేక రాష్ట్రం కోసం విద్యార్థులు, యువకులు, ప్రజలు ఎన్నో త్యాగాలు చేశారని అన్నారు. ఆ సమయంలో ఉద్యమాన్ని తక్కువ చేసి మాట్లాడిన వారు, ఉద్యమకారుల ఆకాంక్షలను ప్రశ్నించిన వారు, నేడు ఉద్యమకారుల గురించి గొప్పలు చెప్పడం ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. సభల్లో "ఉద్యమకారులకు గుర్తింపు ఇస్తాం", "ఇళ్ల స్థలాలు కేటాయిస్తాం", "ఆశయాలు నెరవేరుస్తాం" అంటూ కొత్త హామీలు ఇవ్వడం కాదు, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అమరవీరుల త్యాగాలను గౌరవించడం అంటే కేవలం స్తూపాలు నిర్మించడం మాత్రమే కాదని, వారి కుటుంబాలకు అండగా నిలవడం, ఉద్యమకారులకు న్యాయం చేయడం, ఇచ్చిన హామీలను అమలు చేయడమే నిజమైన నివాళి అని అన్నారు. అలాగే తెలంగాణ ఉద్యమానికి నాయకత్వం వహించిన కేసీఆర్ గారి పాలనలో అమరవీరులకు గౌరవం, ఉద్యమకారులకు గుర్తింపు లభించిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ రోజు నిజంగా ఉద్యమకారుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం మంచి నిర్ణయాలు తీసుకుని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తే మాకెంతో సంతోషమే. ఉద్యమకారులకు మేలు జరిగితే రాజకీయాలకు అతీతంగా స్వాగతిస్తాం. కానీ మాటలు ఒకలా, చేతలు మరోలా ఉండకూడదు. తెలంగాణ కోసం త్యాగం చేసిన ప్రతి ఉద్యమకారుడికి న్యాయం జరిగే వరకు మా పోరాటం కొనసాగుతుంది అని మన్నె నారాయణ స్పష్టం చేశారు.

# సమష్టిగా నిలబడి ఎల్-నినోను ఎదుర్కొందాం

రైతులు

ప్రజల రక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

అన్ని శాఖలు మిషన్ మోడ్‌లో పనిచేయాలి - అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్.




రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): ఎల్-నినో ప్రభావంతో రాష్ట్రంలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని, రైతులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో మిషన్ మోడ్‌లో పని చేయాలని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అధికారులకు ఆదేశించారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధ్యక్షతన ఎల్-నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు రూపొందించిన ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికపై నిర్వహించిన ఉమ్మడి రంగారెడ్డి జిల్లా సమీక్షా సమావేశంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డితో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ... సంభావ్య వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ప్రతి శాఖ ముందస్తు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసి కంటింజెన్సీ ప్లాన్‌లను పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించడం, అవసరమైన విత్తనాల సరఫరా, తాగునీటి ఏర్పాట్లు, పశువులకు మేత, ఉపాధి హామీ పనులు, నిరంతర విద్యుత్ సరఫరా, వైద్య సేవలు వంటి అంశాల్లో ఎలాంటి లోటు లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.వరికి బదులుగా తక్కువ నీటితో సాగయ్యే పెసర, కంది, జొన్న, రాగులు వంటి పంటలను ప్రోత్సహించాలని, రైతులకు అవసరమైన ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను వెంటనే అందుబాటులో ఉంచాలని సూచించారు. పశువులకు పశుగ్రాసం కొరత తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, జిల్లాలో తాగునీటి సరఫరాలో అంతరాయం లేకుండా జల వనరులను ప్రణాళికాబద్ధంగా వినియోగించాలని తెలిపారు. అవసరమైన చోట కొత్త బోర్లు తవ్వించడం, తాగునీటి బోర్లకు నిరంతర విద్యుత్ సరఫరా కల్పించడం, స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ప్రకృతి వైపరీత్యాలను నివారించడం సాధ్యం కాకపోయినా, ముందస్తు ప్రణాళికలు మరియు సమన్వయంతో వాటి ప్రభావాన్ని గణనీయంగా తగ్గించవచ్చని స్పీకర్ పేర్కొన్నారు. ఎల్-నినో ప్రభావంతో ఏర్పడే అనావృష్టి పరిస్థితుల నుంచి ప్రజలను రక్షించడం జిల్లా యంత్రాంగం బాధ్యత అని, అన్ని శాఖలు సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, తక్కువ వర్షపాతం పరిస్థితుల్లో రైతులు వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో సాగయ్యే పంటలు, ఉద్యాన పంటలు, పండ్ల తోటలు, పూల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. మండల స్థాయిలో వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు ప్రత్యేక సమావేశాలు నిర్వహించి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా ఇబ్రహీంపట్నం, మహేశ్వరం ప్రాంతాల్లో వరి సాగు అధికంగా ఉండటంతో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని రైతులకు తగిన సూచనలు అందించాలని అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ...అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు కార్యాచరణ ప్రణాళికలను అమలు చేయాలని సూచించారు. తాగునీటి కొరత తలెత్తకుండా ప్రత్యామ్నాయ నీటి వనరులను సిద్ధం చేయాలని, గ్రామాలు, పట్టణాల్లో నీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. వ్యవసాయ శాఖ రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించడంతో పాటు విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని, ఉద్యానవన, పశు సంవర్ధక, గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, మున్సిపల్, వైద్య ఆరోగ్య శాఖలు తమ తమ కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేసి వెంటనే అమలు చేయాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు అప్రమత్తంగా పనిచేయాలని స్పష్టం చేశారు.సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమ శాఖల యాక్షన్ ప్లాన్‌లు, కంటింజెన్సీ ప్రణాళికలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం తెలంగాణ జలసిరి పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా స్పెషల్ ఆఫీసర్లు సవ్యసాచి, వికాస్ రాజ్, శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, కాలే యాదయ్య, వీర్లపల్లి శంకర్, మనోహర్ రెడ్డి, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బీ మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి, శాసన మండలి సభ్యులు దయానంద్, జిల్లా అదనపు కలెక్టర్లు కె. కిరణ్మయి, చంద్రారెడ్డి, డీఆర్ఓ శారద, మున్సిపల్ చైర్మన్లు, ఆర్డీఓలు, వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధక, గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, మున్సిపల్, రెవెన్యూ, వైద్య ఆరోగ్య, భూగర్భ జలాలు, నీటిపారుదల తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండలో మంత్రి పొంగులేటికి ఎమ్మెల్యే నాయిని స్వాగతం.. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రి...



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై21(లోకల్ గైడ్ న్యూస్):ఉమ్మడి వరంగల్ జిల్లా సమీక్షా సమావేశం నిమిత్తం హనుమకొండకు విచ్చేసిన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియలో వేగం పెంచాలి. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) డిజిటలైజేషన్ ప్రక్రియలో వేగం పెంచాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు .ఎస్ఐఆర్ ప్రక్రియ మీద రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి, మంగళవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్ఐఆర్ ప్రక్రియలో వెనుకబడి ఉన్న జిల్లాలలో ప్రక్రియను వేగవంతం చేయాలని పేర్కొన్నారు. జిల్లాల వారిగా ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రగతి వివరాలు సమీక్షించారు. వారంలోగా అన్ని జిల్లాల ఎస్ఐఆర్ ప్రక్రియ 90 శాతానికి చేరుకోవాలని, వీలైనంత త్వరగా ప్రక్రియ మొత్తాన్ని పూర్తి చేయాలని చెప్పారు. ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఫారములో ఆధార్ నంబరు నమోదు చేయడం కేవలం ఐచ్చిక మాత్రమే అని, తప్పనిసరి కాదని వివరించారు. కలెక్టర్లంతా ప్రక్రియ పూర్తయ్యే వరకు పర్యవేక్షణ ఉంచాలని చెప్పారు.ఈవీడియోకాన్ఫరెన్సలో కలెక్టర్ బి చంద్రశేఖర్ అదనపు కలెక్టర్ రెవెన్యూ. జె శ్రీనివాస్ జిల్లా రెవెన్యూ అధికారి దశరథ ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోక తీసుకెళ్లాలి-ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

ఎమ్మెల్యేను సన్మానించిన పడమటి శ్రీధర్ రెడ్డి.



రాజేంద్రనగర్, ( లోకల్ గైడ్ ):కాంగ్రెస్ పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన పడమటి శ్రీధర్ రెడ్డి మంగళవారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డిని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం కోసం చేపడుతున్న పథకాలను ప్రజల్లోకి ఎప్పటికప్పుడు తీసుకు వెళ్తూ పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. అర్హులైన లబ్ధిదారులందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని వెల్లడించారు. రాజేంద్రనగర్ డివిజన్లోసమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేలా చూడాలన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారి శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాదూరి ప్రభాకర్ రెడ్డి, పిట్టల లక్ష్మణ్ ముదిరాజ్, చెరుకుపల్లి రణదీర్ రెడ్డి, మహమ్మద్ సీరాజ్, బద్దం శ్రీధర్ రెడ్డి, మామిడి సంజీవరెడ్డి, రాము, ధర్మారెడ్డి, సాయి మాలిక్, రడగడంపల్లి శ్రవణ్, కరుణాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## గౌరారం స్టేజ్ వద్ద ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆపాలి.. ప్రయాణికుల విజ్ఞప్తి

బస్సులు ఆగకపోవడంతో ఉద్యోగులు, విద్యార్థులు, ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు -- వెంటనే చర్యలు తీసుకోవాలని డిపో అధికారులకు వినతి



సిద్దిపేట, జూలై 21 (లోకల్ గైడ్):సిద్దిపేట--ప్రజ్ఞాపూర్--వర్గల్--హైదరాబాద్ మార్గంలో నడిచే దుబ్బాక డిపో ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సులు గౌరారం స్టేజ్ వద్ద ఆగకపోవడంతో ప్రతిరోజూ వందలాది మంది ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు, ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారికంగా బస్ స్టేజ్ ఉన్నప్పటికీ బస్సులు అక్కడ ఆగకపోవడం వల్ల ప్రజ్ఞాపూర్ వరకు వెళ్లి మరో బస్సు లేదా ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సి వస్తోందని తెలిపారు.సిద్దిపేటలో నివాసం ఉంటూ వర్గల్, గౌరారం మండలాలు, పరిసర గ్రామాల్లో విధులు నిర్వహించే ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు, బ్యాంకు సిబ్బంది, పరిశ్రమల కార్మికులు, విద్యార్థులు ప్రతిరోజూ ఈ మార్గంలో ప్రయాణిస్తున్నారని పేర్కొన్నారు. బస్సులు గౌరారం స్టేజ్ వద్ద ఆగకపోవడంతో అదనపు ఖర్చు, సమయ నష్టం ఎదురవుతుండటంతో పాటు ఉద్యోగాలకు ఆలస్యంగా చేరుకోవాల్సి వస్తోందని, కొందరికి వేతన కోతలు, గైర్హాజరు సమస్యలు కూడా ఎదురవుతున్నాయని తెలిపారు.ప్రజా రవాణా సంస్థగా ప్రజల అవసరాలకు అనుగుణంగా సేవలు అందించాల్సిన ఆర్టీసీ, అధికారిక బస్ స్టాప్ వద్దే బస్సులు నిలపకపోవడం వల్ల ప్రయాణికులు ప్రైవేట్ వాహనాలపై ఆధారపడుతున్నారని, దీంతో ఆర్టీసీకే ఆదాయ నష్టం కలుగుతోందని అభిప్రాయపడ్డారు.దుబ్బాక డిపో మేనేజర్, సిద్దిపేట డిపో అధికారులు వెంటనే స్పందించి గౌరారం స్టేజ్ వద్ద అన్ని ఎక్స్‌ప్రెస్ బస్సులు తప్పనిసరిగా ఆగేలా డ్రైవర్లు, కండక్టర్లకు ఆదేశాలు జారీ చేయాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజా సౌకర్యానికే ప్రాధాన్యం ఇస్తూ ఈ సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

## దుబ్బాకలోనే యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేయాలి

మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి దుబ్బాక డెవలప్‌మెంట్ ఫోరం అఖిలపక్ష నాయకుల వినతి



దుబ్బాక, జూలై 21 (లోకల్ గైడ్) :తెలంగాణ ప్రభుత్వం రూ.200 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయనున్న స్కిల్ యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్‌ను దుబ్బాక నియోజకవర్గంలో, ముఖ్యంగా దుబ్బాక పట్టణంలోనే నిర్మించాలని కోరుతూ దుబ్బాక డెవలప్‌మెంట్ ఫోరం అఖిలపక్ష నాయకులు ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్‌చార్జి, రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి కూడా అఖిలపక్ష నాయకులతో కలిసి మంత్రి



దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లారు. దుబ్బాక ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధి అవకాశాలు కల్పించాలంటే యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్‌ను దుబ్బాకలోనే ఏర్పాటు చేయడం అవసరమని వారు వివరించారు.వినతిపత్రంపై మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో దుబ్బాక మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీరామ్ సంగీత రవీందర్, వైస్ చైర్‌పర్సన్ ఆస సులోచన స్వామి, వివిధ పార్టీలకు చెందిన మున్సిపల్ కౌన్సిలర్లు, బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు, ఏఎంసీ చైర్మన్ కొంగరి రవి, ప్యాక్స్ వైస్ చైర్మన్ కాల్వ నరేష్, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి మచ్చ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు మల్లుగారి రామచంద్రరెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ బోయ యాదగిరి, మాజీ సర్పంచ్ గడిల జనార్దన్ రెడ్డి, సోలిపేట ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా. మద్యపానాన్ని నిషేధిస్తూ గ్రామపంచాయతీ పాలకవర్గం తీర్మానం...




ములుగు జిల్లా కన్నాయిగూడెం.( లోకల్ గైడ్)- ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం ఏటూరు గ్రామంలో ఏర్పాటుచేసిన మద్యపా నం నిషేధ ఫ్లెక్సీలు చర్చనీయాంశంగా మారాయి. ఏటూరు గ్రామపంచాయతీ పరిధిలో గుడుంబా. మద్యపానాన్ని నిషేధిస్తూ గ్రామపంచాయతీ పాలకవర్గం తీర్మానం చేసింది. దీంతోపాటు పంచాయతీ పరిధిలో దండోరా వేయించారు. అంతేకాకుండా గ్రామ కూడళ్లలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి మద్యం విక్రయించే వారికి విధించే జరిమానాలను ఫ్లెక్సీలలో పొందపరిచారుమొదటి జరిమానా. 10.000 - రెండవ జరిమానా. 20.000. మూడవ జరిమానా - 30.000 గా విధించినట్లు ఏటూరు గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు పేర్కొన్నారు..

## గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

## ప్రతి రైతు ఫామ్ పాండ్‌ల నిర్మాణానికి ముందుకు రావాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ : లోకల్ గైడ్ :మారుమూల గ్రామాల్లో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండి అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు.మంగళవారం కుంటాల మండలంలోని అంబుగాం గ్రామంలో పర్యటించిన కలెక్టర్ గ్రామంలోని తాగునీటి వసతి, విద్యుత్, టెలికాం సేవలు, ఇతర మౌలిక సదుపాయాలపై స్థానికులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. గ్రామస్తులకు ఎలాంటి సమస్యలు ఎదురుకాకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.గ్రామంలో తాగునీటి సమస్య అధికంగా ఉన్న నేపథ్యంలో గ్రామపంచాయతీ తీర్మానం చేసి ప్రతిపాదనలు పంపితే వెంటనే నూతన బోరుబావి మంజూరు చేస్తామని తెలిపారు. బోరుబావి ఏర్పాటు చేయనున్న ప్రాంతాన్ని, ట్రాన్స్‌ఫార్మర్‌ను పరిశీలించి అవసరమైన చర్యలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.భూగర్భ జలాల సంరక్షణకు ఫామ్ పాండ్‌లు అత్యంత ఉపయోగకరమని పేర్కొన్న కలెక్టర్, ప్రతి రైతు తన వ్యవసాయ క్షేత్రంలో ఫామ్ పాండ్ నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామంలోని రైతు ఏర్పాటు చేసిన ఫామ్ పాండ్‌ను పరిశీలించి, ఇప్పటికే ఏర్పాటు చేసుకున్న రైతులతో పాటు కొత్తగా ముందుకు వస్తున్న రైతులను అభినందించారు. గ్రామంలో మరిన్ని ఫామ్ పాండ్‌లు ఏర్పాటయ్యేలా రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.అలాగే గ్రామంలో టెలికాం సేవల మెరుగుదలకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. భూగర్భ జలాల పరిరక్షణలో ప్రతి గ్రామస్థుడు భాగస్వామి కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ పర్యటనలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, డీపీఓ శ్రీనివాస్, డీఆర్‌డీఓ విజయలక్ష్మి, ఈఈ ఆర్‌డబ్ల్యూఎస్ సందీప్, తహసీల్దార్ కమల్ సింగ్, ఎంపీడీఓ వనజ, సర్పంచ్ శివాజీ, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చీమలపాడు సబ్ సెంటర్లో గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహణ

ప్రభుత్వ ఆసుపత్రులో ప్రసవం పై అవగాహన



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, జులై 21 : సింగరేణి మండల పరిధిలోనీ చీమలపాడులో గల సబ్ సెంటర్లో గర్భిణీ స్త్రీల వైద్య శిబిరాన్ని మంగళవారం వైద్య సిబ్బంది విజయవంతంగా నిర్వహించారు.శిబిరంలోగర్భిణీలకురక్తపోటు ,బరువు , హిమోగ్లోబిన్ తదితర ఆరోగ్య పరీక్షలు నిర్వహించి , అవసరమైన మందులు పంపిణీచేశారు . అలాగేసమతుల్య ఆహారం , ఐరన్-ఫోలిక్ యాసిడ్ మాత్రల వినియోగం , గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు , ప్రమాద సూచనలు , క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవడం ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు . ఆరోగ్య సిబ్బంది పాల్గొని గర్భిణీలకు అవసరమైన సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ నరసింహారావు , ఎంఎల్ హెచ్పిలు కళ్యాణి , సంధ్య , మహాలక్ష్మి , ఏఎన్ఎంలు నాగమణి , సునీత , ఉషారాణి , సబ్ సెంటర్లకు చెందిన ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## కొందుర్గ్ గ్రామ పంచాయతీలో వనమహోత్సవం కార్యక్రమం..

గ్రామ సర్పంచ్ చౌడపురం ప్రభాకర్ మేజర్ గ్రామ పంచాయతీ కొందుర్గ్..





లోకల్ గైడ్ న్యూస్ 21 కొందుర్గ్..నేడు వన మహోత్సవం కార్యక్రమంలో బాగంగా కొందుర్గ్ మేజర్ గ్రామ పంచాయతీ లో గ్రామంలో మొక్కల నాటే కార్యక్రమం నిర్వహించారు గ్రామ సర్పంచ్ ప్రభాకర్ గారి ఆధ్వర్యంలో గ్రామంలో రోడ్లకు ఇరువైపుల మొక్కలు నాటించే కార్యక్రమం ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ రమేష్ గారు వార్డు సభ్యులు బొజ్జిగారి వాసురి చీలం లింగం గారు కొమరబండ సునీత జంగయ్య గారు దుర్గానీ శ్రీనయ్య గారు కావలి ప్రవీణ్ గారు కటికెం వెంకటేష్ గారు ముత్యాలు గారు గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు మరియు స్థానిక ప్రజలు పాల్గొని మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సర్పంచ్ గారు పిలుపునిచ్చారు. గ్రామాన్ని పచ్చదనంతో నింపడం లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు

## గిన్నిస్? రికార్డు సాధించిన కరాటే క్రీడాకారులను అభినందించిన పీసీసీ చీఫ్




నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూలై 21: గిన్నిస్? రికార్డు సాధించిన కరాటే క్రీడాకారులను పీసీసీ చీఫ్? బొమ్మ మహేష్?కుమార్? గౌడ్? ప్రత్యేకంగా అభినందించారు. ఈ మేరకు కరాటే క్రీడాకారులు మంగళవారం జిల్లాకు వచ్చేసిన పీసీసీ చీఫ్? ను కలువగా ఆయన వారిని అభినందించి సన్మానించారు.అంతర్జాతీయ స్థాయిలో గోల్డ్? మెడల్? సాధించాలని బొమ్మ మహేష్?కుమార్? గౌడ్? మాట్లాడుతూ ఆకాంక్షించారు. జిల్లా క్రీడాకారులు కరాటేలో గిన్నిస్? రికార్డ్? సాధించడం గొప్ప విషయమన్నారు. కరాటే మాస్టర్, తెలంగాణ లీ మార్షల్ ఆర్ట్స్ కరాటే అకాడమీ ఫౌండర్ ప్రెసిడెంట్, ఇంటర్నేషనల్ బ్రూస్?లీ అవార్డ్ గ్రహీత ఎడ్ల వెంకటేష్ ఆధ్వర్యంలో క్రీడాకారులు ఈ ఘనత సాధించడం భేష్? అని కొనియాడారు . మహేష్ కుమార్ గౌడ్ తన కరాటే గ్రాండ్ మాస్టర్ శ్రీనివాసన్?ను గుర్తు చేసుకున్నారు. కరాటేలో గిన్నిస్ రికార్డ్?లో భాగంగా గోల్డ్ మెడల్స్, సర్టిఫికెట్స్ సాధించిన కరాటే మాస్టర్ ఎడ్ల వెంకటేష్, ఎడ్ల రిత్విక్, వైభవ్ తేజ్, సాయి నిహాల్, స్టేట్ లెవల్ కరాటే సిల్వర్ మెడలిస్ట్ నచికేతన్?ను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఎడ్ల వెంకటేష్? మాట్లాడుతూ.. గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన కరాటేలో తైకీకి షోదన్ కటాను 800 మూవ్?మెంట్స్?ను ఏకదాటిగా 20 నిమిషాల పాటు చేయడం ద్వారా గిన్నిస్? రికార్డు సాధించామని వివరించారు.

## తన పుట్టిన రోజు సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ......

పుట్టిన రోజును పేద విద్యార్థులతో జరుపుకున్న యువజన సంఘం నేత చింతకింది సిద్దు



లోకల్ గైడ్ న్యూస్ 21 కొందుర్గ్..విద్యార్థులు చదువుపై శ్రద్ధతో.బాగా చదువుకోవాలని మంచి ప్రయోజకులు కావాలని అందుకు బాగా పట్టుదలతో చదవి జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని . చదువుతో సమాజం లో పేద ధనిక అనే తారతమ్యాలు లేకుండా మంచి గుర్తింపు మరియు గౌరవం కేవలం చదువుతో మాత్రమే సాధ్యమని యువజన సంఘం నేత చింతకింది సిద్దు అన్నారు..నేడు ఆయన. జన్మ దినం సందర్భంగా బైరంపల్లి ప్రభుత్వ పాఠశాలలో సమయం కేటాయించి విద్యార్థులతో తన జన్మదినాన్ని జరుపుకున్నారు ఆయన విద్యార్థులకు చక్కటి బహుమతులు అందజేశారువారికి విద్యకు అవసరమగు నోట్ బుక్స్ పెన్నులు మరియు సీట్లు పంచి విద్యార్థులు సంతోషాన్ని అందించారు..

## కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు ఘనంగా



లోకల్ గైడ్ఆమనగల్లు, జూలై 21: కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలను రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు పట్టణంలో మంగళవారం నాడు రాజీవ్ గాంధీ చౌరస్తాలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు అవ్వారి శివలింగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్, జిల్లా నాయకులు వస్పుల మానయ్య, సర్పంచ్ మండ్లి రాములు ముఖ్య అతిథులుగా హాజరై కేక్ కట్ చేసి పార్టీ కార్యకర్తలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ, లౌకిక విలువల పరిరక్షణకు అంకితభావంతో కృషి చేస్తోందని అన్నారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి సంస్థాగతంగా మరింత బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.మల్లికార్జున ఖర్గేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన సంపూర్ణ ఆయురారోగ్యాలతో, దీర్ఘాయుష్షుతో ప్రజాసేవలో మరెన్నో సంవత్సరాలు కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, కౌన్సిలర్ అనిత శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ అనిత విజయ్, ఉప సర్పంచ్ విజయ్ రాథోడ్, సీనియర్ నాయకులు తెల్గమల్ల జగన్, కృష్ణ నాయక్, అప్పం శ్రీను, కాలే మల్లయ్య, గాజుల శ్రీను, సీత పెద్దయ్య, ఖాదర్ ఖాద్రి, గాజుల సురేష్, ఎంగలి ప్రసాద్, అబ్దుల్ అలీమ్, కొండల్ రెడ్డి, షర్ఫుద్దీన్, దేవరశెట్టి మహేష్, కిషన్ నాయక్, దుడ్డు కృష్ణ యాదవ్, రాజు, నాజర్, రఫీ, లోక్య నాయక్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో పార్టీ పదవుల నియామకాలు మరియు పండగ వాతావరణం...

నిబద్ధత అంకితభావం గల నాయకుల గుర్తింపు వేటలో అధిష్టానం..

రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా బాయికాడి గోవర్ధన్ గౌడ్ ....

అధిష్టానానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ప్రతాపన్నకు ప్రత్యేక కృతజ్ఞతలు.

చాలాకాలం నుండి మూడు రంగుల హస్తం.కండవ మోసిన గోవర్ధనగౌడ్..



లోకల్ గైడ్ న్యూస్ 21 కొందుర్గ్..కొందుర్గ్ మండలంలోని తంగేలపల్లి గ్రామానికి చెందిన బావికాడి గోవర్ధన్ గౌడ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నుండి నియామక పత్రాన్ని అందుకున్నారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై అనంతమైన నమ్మకం ఉంచి జిల్లా కాంగ్రెస్ కమిటీలో స్థానము కల్పించి నందుకు టీపీసీసీ అధ్యక్షులు బి. మహేష్ కుమార్ గౌడ్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డిలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే తన నియామకానికి సహకరించిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, జిల్లా, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తానని పార్టీ పటిష్టతకు ప్రజా అబివృద్ధి. మరియు సంక్షేమ పథకాలు ప్రజలలోకి తీసుకెళ్లి అహర్నిశలు కష్టించి పని చేస్తానని ఆయన మీడియాతో తెలిపారు..

## నగర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలి

## అధికారులతో సమీక్షలో ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూలై 21 : నిజామాబాద్ నగర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని శాసనమండలి సభ్యులు, పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం ఆయన నగర అభివృద్ధిపై కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ట్రాఫిక్ ఇబ్బందులు, అభివృద్ధి పనులు, తాగునీటి సరఫరా, భూగర్భ డ్రైనేజీ పనులు తదితర అంశాలపై చర్చించి సూచనలు చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నగరంలోని అన్ని ప్రధాన మార్గాలలో ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించాలని అన్నారు. అవసరమైన చోట వన్ వే అమలు చేయాలని, యూటర్న్ ల వద్ద ప్రమాదాలకు ఆస్కారం లేకుండా తగిన జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద రోడ్డు భద్రత నిబంధనలు పక్కగా పాటించేలా వాహన చోదకులకు అవగాహన కల్పిస్తూ, ట్రాఫిక్ రూల్స్ ను పక్కాగా అమలు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. కాగా, ఆయా ప్రాంతాలలో రోడ్లపై ఏర్పడిన గుంతలను వెంటనే పూడ్చివేయించాలని చెడిపోయిన రహదారులకు మరమ్మత్తులు చేయించాలని ఆదేశించారు. ప్రస్తుత వర్షాకాలంలో గుంతల వల్ల ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉన్నందున ఈ పనులకు తక్షణమే చేపట్టాలని సూచించారు. శిథిలావస్థకు చేరిన పురాతన వాటర్ ట్యాంకులను కూల్చి వేయించాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. ఫూలాంగ్ చౌరస్తా, ఓల్డ్ ఎల్ఐసి చౌరస్తా తదితర ముఖ్య కూడళ్ళ వద్ద ట్రాఫిక్ ఇబ్బందులకు అవకాశం లేకుండా సర్కిళ్లను వెడల్పు చేయాలని అన్నారు. ప్రజల సౌకర్యార్థం చేపట్టిన సమీకృత వెజ్, నాన్ వెజ్ మార్కెట్ భవన సముదాయాల పనులను, కళాభారతి భవన నిర్మాణ పనులను వేగవంతం చేయించి యుద్ధ ప్రాతిపదికను పూర్తి చేయించాలని సూచించారు. తాగునీటి సరఫరా లో ఇబ్బందులు ఏర్పడకుండా నిరంతరం పర్యవేక్షణ చేయాలని, ఎల్లమ్మ గుట్టలో మంచినీటి ట్యాంకును నిర్మించాలని సూచించారు. రింగ్ రోడ్డు ప్రతిపాదనలు రూపొందించాలని ఇంటింటికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కనెక్షన్లు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ స్థలాలు కబ్జాలకు గురి కాకుండా వాటి పరిరక్షణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో నగర మేయర్ ఉమారాణి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, నుడా చైర్మన్ కేశ వేణు, అదనపు కలెక్టర్ భుజంగరావు, అదనపు డీసీపీ శుభం నగ్రాలే, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీఆర్ఓ గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉసిరికాయలపల్లి కోటమైసమ్మ తల్లీ జాతరకు దుకాణాలకు వేలంపాట ప్రకటన



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, జులై 21 : మండలంలోని ఉసిరికాయలపల్లి గ్రామంలోని కోటమైసమ్మతల్లి జాతర దసరా సందర్భంగా ఐదు రోజుల పాటు నిరాటంకం జరిగే జాతర ఏర్పాట్లకు దేవాదాయశాఖ అధికారులు సమాయత్తం అయ్యారు. దానిలో భాగంగా దసరా సందర్భంగా ఆలయ ప్రాంగణంలో 11 రోజుల పాటు దుకాణాలు, ఏర్పాటు చేసుకోవటానికి బహిరంగ వేలం పాటలను ఈనెల 24వ తేదిన నిర్వహించటం జరుగుతుందని ఆలయ ఈవో కటుకూరి వెంకటయ్య, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త డాక్టర్ పర్సా పట్టాభి రామారావు లు ఒక ప్రకటనలో తెలిపారు. కొబ్బరికాయలు, పూజా సామాగ్రీ అమ్మకాలకు, లడ్డు, పులిహోరా దుకాణానికి, పుట్నాలు, పేలాలు అమ్ముకోవటానికి, కొబ్బరి చిప్పలు ప్రోగుచేసుకునే హక్కు, మిఠాయి దుకాణం, ఐస్ క్రీమ్ లు అమ్ముకోవటానికి వంటి 6 అంశాలపై వేలం పాటను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. వేలంపాటకు ధరావతు సొమ్ము చెల్లించి పాటలు పాల్గొనవలసి ఉంటుందని వారు పేర్కొన్నారు. కొబ్బరికాయలు, పూజా సామాగ్రీ అమ్మకాలకు రూ.లక్ష, లడ్డు, పులిహోరా దుకాణానికి రూ.50 వేలు, పుట్నాలు, పేలాలు అమ్ముకోవటానికి రూ.30వేలు, కొబ్బరి చిప్పలు ప్రోగుచేసుకునే హక్కు కు రూ. 30వేలు, మిఠాయి దుకాణం కు రూ. 30 వేలు, ఐస్ క్రీమ్ అమ్మకాలకు రూ.30 వేలు డిపాజిట్ చేసి వేలంకు హాజరు కావాల్సి ఉంటుందనితెలిపారు. హెచ్చు పాటదారులకు హక్కులు కల్పించటం జరుగుతుందని వారి తెలిపారు.

## వరంగల్ ఖ్యాతిని దేశవ్యాప్తంగా చాటిన సాహ్యా ఎన్ఎస్ఆర్ విద్యాసంస్థల చరిత్రలో రికార్డు నమోదు



**కుత్బుల్లాపూర్ జులై 21( లోకల్ గైడ్ ప్రతినిధి)వరంగల్‌కు చెందిన ప్రతిభావంతుడైన విద్యార్థి సాహ్యా అసాధారణ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాడు. ప్రతిష్ఠాత్మక ప్రవేశ పరీక్షలో అత్యుత్తమ ర్యాంకు సాధించి ఎన్ఎస్ఆర్ విద్యాసంస్థల చరిత్రలోనే కొత్త రికార్డు నెలకొల్పాడు. ఈ విజయంతో వరంగల్ జిల్లాకు, విద్యాసంస్థకు ప్రత్యేక గుర్తింపు లభించింది.విద్యార్థి విజయంపై ఎన్ఎస్ఆర్ విద్యాసంస్థల యాజమాన్యం, అధ్యాపకులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.సాహ్యా క్రమశిక్షణ, నిరంతర శ్రమ, అధ్యాపకుల మార్గదర్శకత్వం వల్లే ఈ విజయం సాధ్యమైందని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థిని విద్యాసంస్థ నిర్వాహకులు ఘనంగా సన్మానించి అభినందించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థి విజయాన్ని ఆదర్శంగా తీసుకుని మరింత మంది విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు.సాహ్యా సాధించిన ఈ ఘనతతో వరంగల్ విద్యారంగం మరోసారి జాతీయ స్థాయిలో తన ప్రతిభను చాటిందని విద్యావేత్తలు అభిప్రాయపడ్డారు. ఈ విజయం జిల్లాలోని విద్యార్థులకుస్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని పేర్కొన్నారు.తండ్రి డా.రమాకాంత్, తల్లి డా.శ్రీదేవి ర్యాంకర్. వీరయ్యసాహ్యాకుఅభినందనలు తెలిపి మిఠాయిలు పంచిపెట్టారు నీట్ ర్యాంకర్ ను అభినందించిన ఎస్సార్ విద్యాసంస్థల చైర్మన్ వరదరెడ్డి, సంస్థ డైరెక్టర్ సంతోష్ రెడ్డి..**

## అక్టోబర్ చివరినాటికి శ్రీనిధి రుణాల రికవరీ 100 శాతం పూర్తి చేయాలి: కలెక్టర్ కె. హేమావతి

రికవరీలో నిర్లక్ష్యంపై కఠిన చర్యలు -- మహిళా సంఘాలు వ్యాపారవేత్తలుగా ఎదగాలని సూచన




సిద్దిపేట, జూలై 21(లోకల్ గైడ్):జిల్లాలో పెండింగ్‌లో ఉన్న శ్రీనిధి రుణాల రికవరీని అక్టోబర్ చివరి నాటికి వంద శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె. హేమావతి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఐకేపీ, శ్రీనిధి, మేప్మా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో



ఆమె పలు కీలక సూచనలు చేశారు.మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కల్పించిన గొప్ప అవకాశమే శ్రీనిధి రుణాలని పేర్కొన్న కలెక్టర్, రుణాల వసూళ్లలో జిల్లా వెనుకబడటంతో భవిష్యత్‌లో ప్రభుత్వం కేటాయించే నిధులపై ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. రికవరీలో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శ్రీనిధి నిధులను దుర్వినియోగం చేసిన వివోఏలు వారం రోజుల్లోగా సొమ్ము చెల్లించకపోతే సేవల నుంచి తొలగిస్తామని స్పష్టం చేశారు.జిల్లాకు కేటాయించిన ఈ-బైకులు, ఈ-ఆటోలను అర్హులైన లబ్ధిదారులకు త్వరగా అందించాలని, అలాగే జిల్లాకు మంజూరైన 125 పీఎం సూర్య ఘర్ సోలార్ యూనిట్లకు లబ్ధిదారుల ఎంపికను వేగవంతం చేయాలని ఆదేశించారు.ప్రభుత్వం మహిళా సంఘాలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు అనేక అవకాశాలు కల్పిస్తోందని, ఈ-కామర్స్ రంగంలోకి అడుగుపెట్టి స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళా సంఘాలు ముందుకు వస్తే వ్యాపార నిర్వహణకు అవసరమైన స్థలాలను కేటాయిస్తామని తెలిపారు.చేపల పెంపకం లాభదాయకమైన ఉపాధి మార్గమని, విబీజీ-ఆర్‌ఎంజీ పథకం ద్వారా ఫామ్ పాండ్లు ఏర్పాటు చేసి చేపల పెంపకాన్ని చేపట్టేలా మహిళా సంఘాలను చైతన్యపరచాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో డీఆర్‌డీఓ జయదేవ్ ఆర్య, అదనపు డీఆర్‌డీఓ సుధీర్, మేప్మా పీడీ హనుమంత్ రెడ్డి, రెడ్‌కో జిల్లా మేనేజర్ రవీందర్ చౌహన్, శ్రీనిధి ఆర్‌ఎం మోహన్ రెడ్డి, జిల్లా మత్స్యశాఖ అధికారి, జిల్లా మహిళా సమాఖ్య ప్రతినిధులు, ఏపీఎంలు, శ్రీనిధి అసిస్టెంట్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ లాఠీ-చార్జిని ఖండిస్తూ పెద్దపల్లిలో ఎస్ఎఫ్ఐ నిరసన



పెద్దపల్లి, జులై, 21,(లోకల్ గైడ్ )ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన చేపట్టిన విద్యార్థులపై లాఠీచార్జిని ఖండిస్తూ పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు.ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై జరిగిన లాఠీచార్జిని తీవ్రంగా ఖండిస్తూ ఎస్ఎఫ్ఐ నాయకులు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఆందోళన చేపట్టారు. కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్ఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ మాట్లాడుతూ..... విద్యార్థుల గొంతును అణిచివేసే ప్రయత్నాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని కోరారు.నీట్ పరీక్ష రాసిన సుమారు 22 లక్షల మంది విద్యార్థులకు న్యాయం చేయాలని, పరీక్షల నిర్వహణలో తలెత్తిన సమస్యలపై పారదర్శక విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల సమస్యలను పరిష్కరించకుండా నిరసన తెలిపిన వారిపై లాఠీచార్జి చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఎస్ఎఫ్ఐ నాయకులు విమర్శించారు. విద్యార్థుల హక్కులను కాపాడాలని, కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి తగిన చర్యలు చేపట్టాలని వారు కోరారు.బైట్: ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లాల ప్రశాంత్

## కబ్జాలకు గురవుతున్న ప్రభుత్వ భూములను కాపాడాలి.



బెల్లంపల్లి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని కన్నాల గ్రామపంచాయతీ శివారులో సర్వే నంబర్ 60,112,142,143,114లలో వందల ఎకరాల ప్రభుత్వ భూములు ఉన్నాయని,ఈ భూములను రియల్ ఎస్టేట్,భూ మాఫియా,ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆయా పార్టీలలో చేరి,కబ్జాలు చేసే దళారీలు,బడా వ్యాపారస్తులకు,డబుల్ రూములు ఇండ్లు నిర్మించిన కాంట్రాక్టర్,కన్నాల తాజా మాజీ సర్పంచ్ కుటుంబం సహా కబ్జాలు చేసి విక్రయించడం,సింగిల్ రూమ్ లు నిర్మించి గ్రామపంచాయతీ నుండి పాత గతించిపోయిన సంవత్సరాలు,తేదీలలో ఇంటి పన్నులు కట్టినట్టు రసీదులు సృష్టించి వాటిని విక్రయించడం,రెవిన్యూ వారేమో ఎకరాల కొద్ది లావని పట్టాలు చేయటం,పరిపాటిగా మారిపోయిందని ఆరోపించారు.అంతేకాకుండా ఈ ప్రాంతంలో కొద్ది మొత్తంలో పట్ట భూమి కొనుగోలు చేసి దానిని ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూములను కూడా తమ వెంచర్లలో కలుపుకొని ప్లాట్లు చేసి విక్రయిస్తున్నారని పేర్కొన్నారు.ఈ ప్రాంతంలో ఉన్న ఎర్రకుంట చెరువును సైతం కబ్జా చేశారని,దీనిని పునరుద్ధరించి కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి విచారణ చేపట్టి ఇరిగేషన్ అధికారులకు సూచనలు కూడా చేశారని,సర్వేలు కూడా జరిపించారని,కానీ పాత మ్యాపుల్లో ఉన్న చెరువు భూమి రియల్ ఎస్టేట్ వారికి అనుకూలంగా కుదిరించబడిందని,చెరువు మత్తడి,కట్ట,నిర్మిస్తామని,తాత్కాలికంగా ఇసుక బస్తాలతో గండి పూర్తి చేస్తామన్న ఇరిగేషన్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు.ఈ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ వెంచర్లు వేస్తున్న వారికి నాలా,డిటిసిపి అనుమతులు లేవు ప్రభుత్వ భూముల్లో నిర్మిస్తున్న వాటిని గ్రామపంచాయతీ ఇంటి నెంబర్లు అనుమతులు ఇస్తు రియల్ ఎస్టేట్ భూమాఫియాతో కుమ్మక్కై ప్రభుత్వ భూములు కబ్జా చేసే వారికి తోడ్పడుతున్నారని అన్నారు.గుట్టలకు గుట్టలు తొలిచి ఎర్రగుంట చెరువులో నింపి ఆ నేమెళ్ళ గుట్టను కూడా అక్రమించారని,అలాంటి వారిపై ఎటువంటి చర్యలు లేవని,కారణం వీరు,వీరి వెనుక బలమైన రాజకీయ నాయకుల అండదండలతో అధికారులపై ఒత్తిడి తీసుకురావడమే కారణం అని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వ భూములను కాపాడి,కబ్జాదారుల పట్ల కఠినంగా వ్యవహరించాలని విప్లవ కార్మిక సంఘాల జెఎసి నాయకులు డిమాండ్ చేశారు.ముఖ్యంగా గత వారం క్రితం నేమలి గుట్టను తొలిచి వెంచర్స్ పనులు చేస్తున్నారనే విషయమై బెల్లంపల్లి డిప్యూటీ తాహసిల్దార్ ను సంప్రదించగా తమకు ఎలాంటి సంబంధం లేదని,మైనింగ్ అండ్ జియాలజికల్ వారిని సంప్రదించాలని చెప్పగా,తాము వెళ్లి ఏడి ని సంప్రదించగా గుట్టలను తొలిచేందుకు తాము ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని చెప్పారని,ఇప్పటికైనా జిల్లా పాలన అధికారి,బెల్లంపల్లి ఎమ్మెల్యే లు తక్షణమే చొరవ తీసుకొని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో జేఏసీ ఆధ్వర్యంలో జరగబోయే ఆందోళన కార్యక్రమాలకు సంబంధిత అధికారులే బాధ్యత వహించాలని అన్నారు.వినతిపత్రం అందజేసిన వారిలో విప్లవ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు టి మణిరాం సింగ్,అంబాల మహేందర్,పోషమల్లు,గోగర్ల శంకర్ తదితరులు ఉన్నారు.

## జాతీయ రహదారులపై ప్రమాదాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి: స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్

రోడ్లపై అక్రమ పార్కింగ్, ఆక్రమణలకు చెక్ -- బ్లాక్‌స్పాట్ల గుర్తింపు, టాస్క్‌ఫోర్స్‌ల ఏర్పాటుకు ఆదేశాలు



సిద్దిపేట, జూలై 21(లోకల్ గైడ్):జాతీయ రహదారులపై రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రవాణా, రోడ్లు-భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన రోడ్డు భద్రత చర్యలపై పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి, పోలీసు, జాతీయ రహదారుల శాఖ అధికారులు కూడా వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జాతీయ రహదారుల వెంట భారీ వాహనాలు, ట్రక్కులను నిర్దేశిత పార్కింగ్ ప్రాంతాలు మినహా ఎక్కడా నిలపరాదని వికాస్ రాజ్ స్పష్టం చేశారు. రహదారులపై ఆక్రమణలను తొలగించాలని, జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో పోలీసులు, రవాణా శాఖ, జాతీయ రహదారుల అధికారులతో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.జాతీయ రహదారులపై నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని, పెట్రోలింగ్ వాహనాల్లో అత్యవసర సేవలకు అవసరమైన పరికరాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. అలాగే జిల్లాలోని ఆస్పత్రులు, ట్రామా కేర్ సెంటర్ల వివరాలను మ్యాపింగ్ చేసి అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సేవలు అందేలా చూడాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు. ప్రమాదాలకు కారణమవుతున్న బ్లాక్‌స్పాట్లను గుర్తించి వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. హైమావతి మాట్లాడుతూ, ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీ ద్వారా జాతీయ రహదారులపై రోడ్డు ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రవాణా శాఖ అధికారి యోగిందర్, ఆర్‌అండ్‌బీ, జాతీయ రహదారుల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మేకలతండా లో సీత్లా పండుగ వేడుకలు ఘనంగా



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, జులై 21 : మండలంలోని మేకలతండా గ్రామంలో సీత్లా(దాటోడీ) పండుగను మంగళవారం ఘనంగా నిర్వహించారు. పాడిపంటల సమృద్ధికి బంజార గిరిజనులు ఈ దాటోడి వేడుకను నిర్వహించటం ఆనవాయితీ. గిరిజనులైన లంబాడీలు (బంజారాలు) పవిత్రతో జరుపుకునే మొదటి పండుగ సీత్ల పండుగ. ఆ రోజు సీత్లా భవానీని పూజిస్తారు. కలరా వంటి మహమ్మారులు ప్రబలకుండా భవానీ దేవత కాపాడుతుందని బంజారాల నమ్మకం. ఆషాఢమాసంలో మంగళవారాలలో ఈ పండుగను జరుపుతారు. తండాల సరిహద్దులో (పొలిమేరల) సీత్ల భవానీని ప్రతిష్టిస్తారు. పురుషులంతా కోళ్లు, మేకలతో డప్పు వాయిద్యాలు వాయిస్తూ, మహిళలు బోనాలు ఎత్తుకుని నృత్యాలు చేసుకుంటూ అమ్మవారిని ప్రతిష్టించిన ప్రదేశానికి వెళ్తారు. అమ్మవారికి నైవేద్యంగా గుగ్గిళ్లు, లాప్సి పాయసం సమర్పిస్తారు. కోళ్లు, మేకలను బలి ఇచ్చి వాటి పేగుల పైనుంచి పశువులను దాటిస్తారు. అందుకనే దీనిని దాటోడీ అని అంటారు. దీని వలన పశుసంపదకు ఎలాంటి వ్యాధులురాకుండా పాడిపంటలు పండుతాయని గిరిజనుల నమ్మకం. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బానోత్ రాంమ్మూర్తి దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు.

## వర్షం కోసం మోకాళ్ళపై భజన



నారాయణపేట జూలై 21:వర్షాలు కురవాలని భక్త మండలి ఆధ్వర్యంలో వరుసగా రెండోరోజు మోకాళ్ళపై భజన చేస్తున్నారు.నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలో వర్షాలు లేక సమస్త జీవులు,అలాగే రైతులు వేషిన పంటలకు నీరు లేక మొక్కలు వెండిపోతునవి.దాంతో వర్ణుడు కరుణించాలని కోటకొండ గ్రామం లో భక్త మండలి ఆధ్వర్యంలో భజన కార్యక్రమం రెండో రోజు మోకాళ్లపై భజన చేశారు .ఈ కార్యక్రమంలో సాయిలు,రమేష్,రాజు ,మల్లేష్,నర్సింలు,భగవంతు, దస్థప్ప,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## విద్యార్థులు,యువకులపై లాఠీచార్జి అమానుషం



బెల్లంపల్లి (లోకల్ గైడ్)ఢిల్లీలోని జంతర్ మంతర్ నుండి నిర్వహించిన చలో పార్లమెంట్ కార్యక్రమంలో పాల్గొన్న వేలాది మంది విద్యార్థులు,యువతపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం,బాష్పవాయు గోళాలు ప్రయోగించడం, విచక్షణారహితంగా భౌతిక దాడులకు పాల్పడడం అత్యంత హేయమైన,ప్రజాస్వామ్య వ్యతిరేక చర్య అని ఎంసిపిఐ యు మంచిర్యాల జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది.పట్టణ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి ఫెసిలిటీ వెంకటేష్ మాట్లాడుతు దేశ విద్యా వ్యవస్థలో జవాబుదారీతనం,పరీక్షల నిర్వహణలో పారదర్శకత,విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుతు విద్యార్థులు గత 20రోజులుగా శాంతియుతంగా ఆందోళన కొనసాగిస్తున్నారని,ఈ సమయంలో కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల ప్రతినిధులతో చర్చలు జరిపి,వారి ఆందోళనలను విని,తగిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత కలిగి ఉంది కానీ ఆ దిశగా చర్యలు తీసుకోకుండా కాలయాపన చేయడం వల్ల పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారాయని అన్నారు.విద్యార్థులు లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాల్సిన బదులు,కేంద్ర ప్రభుత్వం నిరసనలను అణచివేయడానికి బలప్రయోగాన్ని ఆశ్రయించడం అత్యంత దురదృష్టకరం అన్నారు.ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధ హక్కు అని ఆ హక్కును లాఠీలతో,బాష్పవాయు గోళాలతో అణచివేయాలని ప్రయత్నించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం అని అన్నారు.ప్రజాస్వామ్యంలో విభేదాలను అణచివేయడం కాదని,విని పరిష్కారం కోసం కృషి చేయడమే ప్రభుత్వ బాధ్యత అని,విద్యార్థులపై జరిగిన ఈ దాడికి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని,విద్యార్థుల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరెపల్లి రమేష్,ఆరెపల్లి సతీష్,వంశీ తదితరులు పాల్గొన్నారు.

## చెత్తను నాలుగు రకాలుగా వేరు చేసి ఇవ్వాలి.. సుప్రీంకోర్టు 2026 నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలి

సిద్దిపేట జిల్లాలో మున్సిపల్ అధికారులతో ఘన వ్యర్థాల నిర్వహణపై సమీక్ష -- డీపీఓ రవీందర్




సిద్దిపేట, జూలై 21 (లోకల్ గైడ్):ఘన వ్యర్థాల నిర్వహణకు సంబంధించి సుప్రీంకోర్టు--2026 నిబంధనలను జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో కచ్చితంగా అమలు చేయాలని జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) రవీందర్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆదేశాల మేరకు మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మున్సిపల్ కమిషనర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్లు, వార్డు అధికారులు, పారిశుద్ధ్య సిబ్బందితో ఘన వ్యర్థాల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డీపీఓ రవీందర్ మాట్లాడుతూ ప్రతి ఇంటి నుంచి వెలువడే చెత్తను తడి, పొడి, హానికరమైన, ప్రత్యేక జాగ్రత్త అవసరమైన వ్యర్థాలు అనే నాలుగు విభాగాలుగా వేరు చేసి మున్సిపల్ చెత్త సేకరణ వాహనాలకు అందించాలని సూచించారు. పెయింట్ డబ్బాలు, పురుగుల మందు సీసాలు, ఎల్‌ఈడీ బల్బులు, ట్యూబ్‌లైట్లు, థర్మామీటర్లు, గడువు ముగిసిన మందులు, బ్యాటరీలు, పగిలిన గాజు వంటి ప్రత్యేక వ్యర్థాలను విడిగా ఇవ్వాలని తెలిపారు.చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయడం, కాల్చడం చట్టరీత్యా నేరమని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ప్రతి మున్సిపాలిటీలో చెత్త సేకరణ వాహనాలకు జీపీఎస్ అమర్చడంతో పాటు వార్డుల వారీగా చెత్త సేకరణ నివేదికలను సిద్ధంగా ఉంచాలని సూచించారు.అలాగే పెద్ద హోటళ్లు, అపార్ట్‌మెంట్లు, ఆస్పత్రులు, కళాశాలలు, షాపింగ్ మాల్స్ వంటి బల్క్ వేస్ట్ జనరేటర్లు తమ వ్యర్థాలతో కంపోస్టు లేదా బయోగ్యాస్ తయారు చేసేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి వెబ్‌సైట్‌లో ప్రతి నెల ఘన వ్యర్థాల వివరాలను నమోదు చేయాలని, ప్రతి మున్సిపాలిటీకి నోడల్ అధికారిని నియమించనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, గజ్వేల్ మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి, చేర్యాల మున్సిపల్ కమిషనర్ నాగేంద్రతో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఎంపీఓ మల్లికార్జున్ ప్రొజెక్టర్ ద్వారా నూతన నిబంధనలను అధికారులకు వివరించారు.

## వర్షాభావ పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు ప్రత్యేక కార్యాచరణ: మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి..వెల్లడి




హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై21(లోకల్ గైడ్ న్యూస్):హన్మకొండ, తెలంగాణరాష్ట్రంలో ఎల్‌నీనో ప్రభావంతో సాధారణం కంటే వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున వర్షాభావ పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.మంగళవారం హనుమకొండ కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార అండ్ పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర రవాణా అండ్ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలసి ఎల్‌నీనో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, కంటింజెన్సీ ప్రణాళికల అమలుపై సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు.సమావేశంలో రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, తెలంగాణ శాసనసభ డిప్యూటీ స్పీకర్ రాంచంద్రునాయక్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్ రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ రావు, దొంతి మాధవ రెడ్డి, కడియం శ్రీహరి, కె.ఆర్. నాగరాజు, డా. మురళి నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాశ్, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి, రాష్ట్ర కళాశాల విద్యాశాఖ కమిషనర్ దేవసేన, ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎల్‌నీనో పరిస్థితుల నేపథ్యంలో వర్షాభావ ప్రభావాన్ని సమర్థంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, కంటింజెన్సీ ప్రణాళికలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.వర్షాభావ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించేందుకు ప్రతి ఉమ్మడి జిల్లాకు ప్రత్యేక అధికారులను నియమించగా, ఉమ్మడి వరంగల్ జిల్లాకు సీనియర్ ఐఏఎస్ అధికారి దేవసేనను నియమించినట్లు తెలిపారు. వ్యవసాయం, తాగునీటి లభ్యత, భూగర్భ జలాలు, వర్షాభావ పరిస్థితులపై ప్రత్యేక అధికారులు నివేదికలు సిద్ధం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తారని చెప్పారు. సమగ్ర నివేదికను కేంద్ర ప్రభుత్వానికి పంపించి అవసరమైన సహాయం కోరనున్నట్లు వెల్లడించారు.ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు వరి, పత్తికి ప్రత్యామ్నాయంగా తక్కువ నీటితో సాగు చేయగల పంటలపై వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని మంత్రి ఆదేశించారు. కోతుల బెడద నివారణ చర్యలపైనా రైతులకు సూచనలు ఇవ్వాలని అన్నారు.దేవాదుల ప్రాజెక్టు మోటార్లు ప్రతిరోజూ పూర్తిస్థాయిలో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని, ఏదైనా లోపం తలెత్తితే 24 గంటల్లో మరమ్మతులు పూర్తి చేయాలని ఆదేశించారు. దేవాదుల ద్వారా తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అవసరమైన నిధులను ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. దేవాదుల, సాగునీటిపారుదల శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ఈ సమన్వయాన్ని ములుగు జిల్లా కలెక్టర్ పర్యవేక్షించాలని సూచించారు.ప్రజలు, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పరిస్థితిని ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన అన్ని చర్యలు చేపడుతుందని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.వరికి ప్రత్యామ్నాయ పంటల సాగుకు రైతులను సన్నద్ధం చేయాలిరాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ప్రస్తుత వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వరి పంటకు బదులుగా తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను సన్నద్ధం చేయాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగామంత్రి మాట్లాడుతూ, ఎల్‌నీనో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశాల నేపథ్యంలో రైతులకు తక్కువ నీటి అవసరమయ్యే ప్రత్యామ్నాయ పంటల సాగుపై వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా లెమన్ గ్రాస్ వంటి ఆదాయాన్ని అందించే ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలని తెలిపారు.వర్షాభావ పరిస్థితుల్లో పశుసంవర్థక రంగానికి కూడా ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, పశువులకు తాగునీరు, పశుగ్రాసం కొరత ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో అందుబాటులో ఉన్న నీటి నిల్వలు, భూగర్భ జలాల పరిస్థితి, తాగునీటి అవసరాలకు సరిపడా నీటి లభ్యతపై వెంటనే సమగ్ర నివేదికలు సిద్ధం చేసి అందించాలని సూచించారు.వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు పైస్థాయి అధికారుల నుంచి క్షేత్రస్థాయి సిబ్బంది వరకు అందరూ సమన్వయంతో పనిచేయాలని, ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టడం ద్వారానే ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడగలమని మంత్రి అన్నారు.ప్రస్తుతం అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగిస్తూ, రైతులు, అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి సామాజిక బాధ్యతతో పనిచేస్తే వర్షాభావ పరిస్థితులను విజయవంతంగా అధిగమించవచ్చని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## వరి బదులు కంది పంటను విత్తుకోవాలి.



బెల్లంపల్లి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలో సోమవారం అర్ధరాత్రి నుండి మంగళవారం తెల్లవారుజాము వరకు మంచి వర్షపాతం నమోదు అయిందని,కానీ వరి పంటకు అనుకూలం కాదని,బోర్ లు కలిగిన రైతులు వరికి బదులుగా కందులు విత్తుకోవాలని బెల్లంపల్లి వ్యవసాయ శాఖ అధికారి ప్రేమ్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో సూచించారు.సబ్సిడీపై స్థానిక రైతు వేదికలలో క్వింటాలు ఎర్ర కంది విత్తనాలు అందుబాటులో ఉన్నాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రైతులు తమ సంక్షేమం దృష్టిలో ఉంచుకొని కంది పంటకే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని రైతులను కోరారు.

## ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా మర్లబాయి తండాలో ప్రజలకు అవగాహన కార్యక్రమం



మిడ్జిల్ జులై 21(లోకల్ గైడ్ ):ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా పెద్ద గుండ్ల తండా గ్రామపంచాయతీ పరిధిలోని మర్లబాయి తండాలో ప్రజలకు మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ఇంటింటికి వెళ్లి ప్రజలకు ఎస్ ఐ ఆర్ ప్రక్రియ ప్రాముఖ్యతను వివరించారు. అలాగే అర్హులైన ప్రతి ఒక్కరూ తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని, అవసరమైన పత్రాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు.కార్యక్రమంలో భాగంగా ప్రజల వద్ద ఉన్న ఆధార్ కార్డు, ఓటరు గుర్తింపు కార్డు, రేషన్ కార్డు, ఇతర అవసరమైన పత్రాలను పరిశీలించి, వివరాల్లో ఏవైనా తప్పులు ఉంటే సరిచేసుకునే విధానంపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ప్రతి కుటుంబం తమ వివరాలను సకాలంలో నమోదు చేసుకోవాలని అధికారులు కోరారు.ఈ సందర్భంగా బూత్ ఆఫీసర్ శ్రీను నాయక్ మాట్లాడుతూ, ప్రజలు ఎలాంటి అపోహలకు గురికాకుండా అధికారులకు సహకరించాలని, అవసరమైన పత్రాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. అంగన్వాడీ టీచర్ మాధవి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందరికీ చేరాలంటే వివరాలు ఖచ్చితంగా నమోదు కావడం అవసరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో జీపీవో భాష, బూత్ ఆఫీసర్ శ్రీను నాయక్, అంగన్వాడీ టీచర్ మాధవి, గ్రామస్థులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల భూమి కబ్జాకు యత్నించిన వారిపై చర్యలు తీసుకోవాలి.




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)బెల్లంపల్లి కన్నాల గ్రామపంచాయతీ పరిధిలోని జర్నలిస్టుల కాలని భూ కబ్జా దారుల నుండి కాపాడాలని విప్లవ కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేసారు.మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి కన్నాల గ్రామపంచాయతీ పరిధిలో హైవే రోడ్డు ప్రక్కన జర్నలిస్టులకు కేటాయించిన భూమిని కొంతమంది భూకబ్జాదారులు,వారికి ఉన్న అండదండలతో జర్నలిస్టుల కాలని కూడా కబ్జా చేస్తున్నారని ఆరోపించారు.కన్నాల గ్రామ పంచాయితీ ఏరియాలో వందల ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని,ప్రభుత్వ భూమిని కొంతమంది అధికార బలంతో వెంచర్లు వేసి అమ్ముకుంటున్నారనే విషయం అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా చెవిటి వాడి ముందు శంఖం ఊదిన చందంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు.ఇప్పటికైనా శాసనసభ్యులు,రెవెన్యూ అధికారులు చొరవ తీసుకొని జనరలిస్టుల కాలని కాపాడాలని డిమాండ్ చేసారు.అదేవిధంగా ఫుడ్ ప్రాసెసింగ్ ఏరియా భూములు కబ్జాలకు గురి అవుతున్నాయని,రెవెన్యూ శాఖ ఎన్ని బోర్డులు పెట్టిన రాత్రికి రాత్రి మాయం చేసి తెల్లవారేసరికి సింగిల్ రూమ్ లు నిర్మిస్తున్నారని,ఈ విషయంలో వారికి ఎవరి ప్రోత్సాహంతో నిర్మిస్తున్నారో ప్రజలందరికీ అర్థమవుతుందని ఇప్పటికైనా స్థానిక పాలకులు రెవెన్యూ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా భూకబ్జాలకు పాల్పడుతున్న వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో జరుగబోయే ఆందోళన కార్యక్రమాలకు సంబంధిత అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టి మని రామ్ సింగ్,అంబాల మహేందర్,పోషమల్లు,గోగర్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళి అమ్మవారి ఆశీస్సులతో నాయిని రాజేందర్ రెడ్డి, ఉన్నత పదవులు చేపట్టాలి

యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్వాల కార్తీక్...వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై21(లోకల్ గైడ్ న్యూస్):మంగళవారం రోజున యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్వాల కార్తీక్ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు వద్ద వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి 58వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా అలువల కార్తీక్ మాట్లాడుతూ వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి జన్మదినని పురస్కరించుకొని కాకతీయ యూనివర్సిటీ విద్యార్థిని విద్యార్థుల మధ్య లో భారీ ఎత్తున కేకు కట్ చేసి సంబరాలు చేసుకోవడం జరిగింది వరంగల్ భద్రకాళి అమ్మవారి ఆశీస్సులతో నాయిని రాజేందర్ రెడ్డి కి ఉన్నతమైన పదవులు చేపట్టి వరంగల్ పశ్చిమను అభివృద్ధి పథంలో నడుపుతూ వరంగల్ పశ్చిమ ప్రజల యొక్క ఆదరణ పొందుతూ ముందుకు సాగుతున్న రాజేందర్ రెడ్డి కి అష్టైశ్వర్యాలు సుఖసంతోషాలు వర్ధిల్లాలని కోరుకుంటూ వరంగల్ పశ్చిమను తెలంగాణలోనే అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లాలని ఆ మనసారా దేవుని కోరుకుంటూ ఇలాంటి అవకాశం కల్పించినటువంటి నాయని రాజేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ తీగల ప్రేమ్చంద్, డాక్టర్ ఓ రాజేందర్, మట్టెడ కుమార్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాంబరాజు రాజకుమార్, ఎండి జాఫర్, భీమ, వినయ్ కుమార్, మమ్మద్ కుర్షిత్, మార్త వరుణ్ బాబు, శివకుమార్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్యామ్, సౌరం రాహుల్ వర్ధన్, యువజన కాంగ్రెస్ నాయకులు మింటూ, ఇల్లందుల వివేక్, లక్కీ, గాద వివేక్, కాకతీయ యూనివర్సిటీ విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగిందిలి

## నిరుద్యోగ యువతకు సువర్ణావకాశం.. జూలై 22న సిద్దిపేటలో జాబ్ మేళా, టామ్కామ్--పోటీ పరీక్షల అవగాహన సదస్సు

సిద్దిపేట జులై 21(లోకల్ గైడ్): జిల్లాలోని నిరుద్యోగ యువత, విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు పోటీ పరీక్షలు, విదేశీ ఉద్యోగాలపై అవగాహన పెంపొందించేందుకు జూలై 22న సిద్దిపేటలో జాబ్ మేళా మరియు అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి డా. ఎం. ప్రియాంక తెలిపారు.తెలంగాణ బీసీ స్టడీ సర్కిల్ ప్రాంగణంలో (ఎంఈఓ కార్యాలయం సమీపంలో), నాసర్పురా, సిద్దిపేటలో ఉదయం 10 గంటల నుంచి కార్యక్రమం ప్రారంభం కానుంది. ఉదయం 10 నుంచి 10.30 గంటల వరకు డాక్టర్ పి. కృష్ణ దయాసాగర్ సివిల్స్, ఇతర పోటీ పరీక్షలపై అవగాహన కల్పిస్తారు. అనంతరం 10.30 నుంచి 11 గంటల వరకు డా. ఎం. ప్రియాంక టామ్కామ్ (బావీజూవీ) ద్వారా విదేశీ ఉద్యోగ అవకాశాలపై వివరించనున్నారు.ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు అపోలో హాస్పిటల్స్ సంస్థ ఆధ్వర్యంలో రిక్రూట్మెంట్ డ్రైవ్ నిర్వహించబడుతుంది. ఈ సందర్భంగా ఫార్మసిస్ట్ పోస్టులకు బీ.ఫార్మసీ అర్హత కలిగిన అభ్యర్థులను రూ.20 వేల నుంచి రూ.25 వేల వేతనంతో ఎంపిక చేయనున్నారు. అలాగే ఫార్మసిస్ట్ అసిస్టెంట్ పోస్టులకు ఇంటర్మీడియట్ అర్హత కలిగిన అభ్యర్థులను రూ.12 వేల నుంచి రూ.15 వేల వేతనంతో నియమించనున్నారు.అర్హత కలిగిన విద్యార్థులు, నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పనాధికారి డా. ఎం. ప్రియాంక కోరారు.

# భీమారం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సీపీ..

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా భీమారం పోలీస్ స్టేషన్‌ను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న ఆయన ముందుగా స్టేషన్ పరిసరాలను పరిశీలించి,విధులు నిర్వహిస్తున్న అధికారులు,సిబ్బంది పనితీరును సమీక్షించారు.అనంతరం స్టేషన్‌కు సంబంధించిన వివిధ రికార్డులను పరిశీలించారు.ఎస్ఐ,స్టేషన్ రైటర్,సీసీటీఎన్ఎస్ రైటర్లతో మాట్లాడి ఆన్‌లైన్‌లో వివరాల నమోదు,రికార్డుల అప్‌లోడ్ ప్రక్రియపై ఆరా తీశారు.స్టేషన్ పరిధిలో తరచుగా నమోదవుతున్న నేరాలు,పరిధిలోని గ్రామాల పరిస్థితులు,శాంతిభద్రతల పరిస్థితి,స్టేషన్ నిర్వహణ తదితర అంశాలపై ఎస్ఐని అడిగి తెలుసుకున్నారు.5ఎస్ విధానంలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని,బాధితులకు,ప్రజలకు అందిస్తున్న సేవలపై ప్రత్యేకంగా ఆరా తీశారు.రౌడీషీటర్లు,సస్పెక్ట్ షీటర్లు,నేరస్తుల ఇళ్లను తరచు తనిఖీ చేయడంతో పాటు వారి కదలికలు,కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.తరచు రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్‌స్పాట్లను గుర్తించి,ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖలు,సంస్థలతో సమన్వయం చేసుకుంటు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.




# ఎల్‌నినో నేపథ్యంలో వరి సాగు వద్దు... ప్రత్యామ్నాయ పంటలే మేలు : మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ప్రతి అర్హ పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు

35% వర్షపాతం లోటు... భూగర్భ జలాలు తగ్గుతున్నాయి

సూపర్ ఎల్‌నినోలో తాగునీటికే తొలి ప్రాధాన్యత

ప్రత్యామ్నాయ పంటలకు అవసరమైన విత్తనాలు సిద్ధం

ధర్మారం మండలం నంది మేడారంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పర్యటన



ధర్మారం (పెద్దపల్లి జిల్లా), జూలై 21:(లోకల్ గైడ్ )ఎల్‌నినో నేపథ్యంలో వరి సాగు వద్దు, ప్రత్యామ్నాయ పంటలే మేలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నంది మేడారం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తో కలిసి పాల్గొన్నారు. అనంతరం గ్రామంలోని రైతు వేదికలో తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ, జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ప్రస్తుత తీవ్ర ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ, ఆరుతడి పంటల సాగుపై రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొన్నారు.మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రతి అర్హ పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేస్తోందన్నారు. ఆర్థిక పరిస్థితులు సవాలుగా ఉన్నప్పటికీ పేదల ఆత్మగౌరవాన్ని కాపాడటంలో ప్రభుత్వం ఎక్కడా వెనుకడుగు వేయదన్నారు.రాష్ట్రంలో ప్రస్తుతం సుమారు 35 శాతం వర్షపాతం లోటు నమోదైందని, భూగర్భ జలాలు కూడా వేగంగా తగ్గిపోతున్నాయని తెలిపారు. వాతావరణ శాస్త్రవేత్తల అంచనాల ప్రకారం ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో కూడా సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని చెప్పారు.ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు సంప్రదాయ వరి సాగుపై ఆధారపడకుండా వ్యవసాయ శాఖ సూచించిన కందులు, పెసర్లు, మినుములు, ఇతర పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, కూరగాయలు, ఉద్యాన పంటలు వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు.తక్కువ నీటితో సాగయ్యే పంటలను ఎంచుకుంటే నష్టాలను తగ్గించుకోవచ్చని అన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు అందిస్తున్న సూచనలను ప్రతి రైతు పాటించాలని, అవసరమైన విత్తనాలు, సాంకేతిక సలహాలు, ప్రభుత్వ సహాయ సహకారాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ప్రస్తుతం బోర్లలో నీరు కనిపిస్తున్నప్పటికీ పంట చివరి దశ వరకు అది నిలిచే పరిస్థితి లేదని, రోజురోజుకు భూగర్భ జలాలు తగ్గుతున్నందున వరి సాగు రైతులకు ప్రమాదంగా మారే అవకాశముందని పేర్కొన్నారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో వరి సాగును పూర్తిగా నివారించాలని విజ్ఞప్తి చేశారు.ఆయిల్‌పామ్ పంట తక్కువ నీటితో సాగుతుందని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రం కరోనా తరహా క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటోందని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి ప్రభుత్వ సూచనలు పాటించాలని పిలుపునిచ్చారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, సూపర్ ఎల్‌నినో పరిస్థితుల్లో జిల్లాలో తాగునీటి సరఫరాను నిరంతరంగా కొనసాగించడమే ప్రభుత్వ తొలి ప్రాధాన్యత అని తెలిపారు. ఈ సీజన్‌లో కాలువల ద్వారా సాగునీరు అందించే పరిస్థితి లేదని స్పష్టం చేశారు.ప్రత్యామ్నాయ పంటల సాగుకు అవసరమైన విత్తనాలను జిల్లాలో సమృద్ధిగా సిద్ధంగా ఉంచామని, రైతులు తక్కువ నీటి అవసరం ఉన్న పంటలనే ఎంపిక చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ప్రతి దశలో రైతులకు అండగా ఉంటుందని తెలిపారు.గత ఏడాదితో పోలిస్తే భూగర్భ జలాలు గణనీయంగా తగ్గాయని, ప్రస్తుతం బోర్లలో నీరు ఉన్నా పంట పెరిగే సమయంలో నీటి కొరత ఏర్పడి దిగుబడులు దెబ్బతినే అవకాశం ఉందన్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని కలెక్టర్ సూచించారు.అనంతరం ఇటీవల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ పనులు నిర్వహిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన కట్ట అశోక్ కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తరఫున రూ.8 లక్షల ఆర్థిక సహాయ చెక్కును మంత్రి అందజేసి పరామర్శించారు.తదుపరి గ్రామంలో రూ.12 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన అంగన్‌వాడీ భవనాన్ని మంత్రి ప్రారంభించారు. చిన్నారులకు నాణ్యమైన విద్య, పోషకాహారం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.అనంతరం ధర్మారం ఎంపీడీవో కార్యాలయంలో 34 మంది లబ్ధిదారులకు రూ.34 లక్షల విలువైన కళ్యాణలక్ష్మి చెక్కులు, 73 మంది లబ్ధిదారులకు రూ.24,08,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓలు), రైతులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## రహదారులపై ప్రమాదాల నివారణకు పకడ్బందీగా చర్యలు చేపట్టాలి

రాష్ట్ర రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)జాతీయ రహదారులపై ప్రమాదాల నివారణకు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్ సూచించారు.మంగళవారం హైదరాబాద్ లోని రాష్ట్ర సచివాలయం నుండి అదనపు కార్యదర్శి ఇలంబర్తి,శాంతి భద్రతల అధికారులు,రవాణా,రహదారిభవనాలు,జాతీయ రహదారుల శాఖల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు,పోలీసు ఉన్నతాధికారులు,రవాణా,రహదారులు భవనాల శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య కార్యదర్శి మాట్లాడుతు రాష్ట్రంలోని జాతీయ రహదారులపై ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు.సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం జాతీయ రహదారులపై ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు తీసుకోవాలని,జిల్లాస్థాయి రహదారి భద్రత కమిటీ సమావేశాలు ప్రతినెల నిర్వహించాలని తెలిపారు.టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేయాలని,జాతీయ రహదారిపై ప్రమాదాలు జరిగే ప్రాంతాలు,బ్లాక్ స్పాట్ లను గుర్తించి రక్షణ చర్యలు చేపట్టాలని,అంబులెన్స్ లను అందుబాటులో ఉంచాలని తెలిపారు.ప్రమాదాలు జరిగిన వెంటనే క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని,రహదారి భద్రతపై వాహనదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు.వాహనదారులు తప్పకుండా సీట్ బెల్ట్,హెల్మెట్ ధరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతు జిల్లాలోని జాతీయ రహదారులపై ప్రమాదాల నివారణకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.రహదారి భద్రత కమిటీ సమావేశాలు నిర్వహించి భద్రతాపరమైన చర్యలు తీసుకుంటున్నామని,రహదారిపై ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్ ప్రాంతాలను గుర్తించి రక్షణ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ సమావేశంలో డిసిపి ఎ భాస్కర్,సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య మెరుగైన వసతులు

జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)జిల్లా వ్యాప్తంగా కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా నాణ్యమైన విద్య,పౌష్టికాహారం,పరిశుభ్రమైన వసతులు కల్పించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య అన్నారు.మంగళవారం జిల్లాలోని హాజీపూర్ మండలం కర్ణమామిడి గ్రామపంచాయతీ,లక్షెట్టిపేట,దండేపల్లి మండలం కర్ణపేట గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పాఠశాలల పరిసరాల పరిశుభ్రత,తరగతి గదులు,వసతి,భోజనశాల,వంటశాల,త్రాగునీటి వసతులు,విద్యార్థినులకు అందిస్తున్న భోజన నాణ్యత,విద్యాబోధన,హాజరు రిజిస్టర్లు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తు ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించి నాణ్యమైన విద్య అందిస్తుందని తెలిపారు.విద్యార్థులతో మాట్లాడి బోధన,వసతులు,భోజన నాణ్యత,వసతిగృహ సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి ఆహార నాణ్యతను పరిశీలించారు.ప్రభుత్వం నిర్దేశించిన మెను ప్రకారం నాణ్యమైన,పౌష్టికాహారం అందించాలని,విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని,విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచడంతో పాటు విద్యార్థుల సంఖ్య పెంపుపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పాఠశాలలలో నిర్మాణంలో ఉన్న అదనపు తరగతి గదులు,స్కూల్ కాంప్లెక్స్ తదితర పనులను వేగవంతంగా పూర్తి చేసి త్వరగా వినియోగంలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పాఠశాలలు,వసతి గృహాలు,గ్రామాలలో పరిశుభ్రతను కట్టుదిట్టంగా నిర్వహించాలని,సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.త్రాగునీటి పైప్‌లైన్లలో లీకేజీలు లేకుండా చూసి,క్లోరినేషన్ చేసిన సురక్షిత నీటిని ప్రజలకు,విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని తెలిపారు.హాజీపూర్ మండల కర్ణమామిడి గ్రామపంచాయతీని సందర్శించి గ్రామంలో మురుగు కాలువల నిర్వహణ,పారిశుద్ధ్య పనులు సక్రమంగా చేపట్టాలని,వర్షాకాలంలో కూలిపోయే ప్రమాదంలో,శిథిలావస్తలో ఉన్న ఇళ్లను గుర్తించి,అవసరమైతే ఆయా కుటుంబాలను తక్షణమే పునరావాస కేంద్రాలకు తరలించేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.లక్షెట్‌పేట కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం పాఠశాల పరిసర ప్రాంతాలలో వీధిదీపాలు పనిచేయడం లేదని గుర్తించి,సంబంధిత విద్యుత్ శాఖ అధికారిని పిలిపించి వెంటనే మరమ్మతులు పూర్తి చేయాలని ఆదేశించారు.అలాగే పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా మున్సిపల్ కమిషనర్‌కు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఆయన వెంట మండల పంచాయతీ అధికారి సుమన్ తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదాన్ని హత్యగా మార్చారు... ధర్మాన



శ్రీకాకుళం జిల్లా పలాస 1రోడ్డు ప్రమాదాన్ని హత్య కేసుగా మార్చారని వైఎస్ఆర్‌సీపీ నాయకులు ధర్మాన కృష్ణదాస్, ధర్మాన ప్రసాదరావు తీవ్రంగా విమర్శించారు. మాజీ మంత్రి సీదిరి అప్పలరాజును వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్, మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు సోమవారం కలిసి పరామర్శించారు.ఇటీవల జరిగిన ఒక రోడ్డు ప్రమాద ఘటనలో అప్పలరాజు కుమారుడిపై హత్య కేసు నమోదు చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు.సీదిరి అప్పలరాజుకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే వ్యవహరిస్తోందని, ప్రమాద ఘటనను కావాలని హత్య కేసుగా మార్చడం వెనుక రాజకీయ ఉద్దేశాలు ఉన్నాయని ఆరోపించారు.

## కోవిడ్-19పై అప్రమత్తమైన ఆరోగ్యశాఖ అధికారులు



శ్రీకాకుళం జిల్లా పలాస21రాష్ట్రంలో పలు చోట్ల కోవిడ్ కేసులు నమోదవుతున్న సమయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శ్రీకాకుళం సర్వజన ఆసుపత్రి (రిమ్స్), టెక్కలి జిల్లా ఆసుపత్రితో పాటు జిల్లాలోని ఒక ఏరియా ఆసుపత్రి, 13 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో మంగళవారం నాటికి ప్రత్యేక ఐసోలేషన్ వార్డులను ఏర్పాటు చేశారు. దీనిపై జిల్లా డీసీహెచ్ఎస్ (ఐజనూ), డీఎంహెచ్ఓ (ఐవీనూ) ప్రత్యేక సూచనలు జారీచేశారు.శ్రీకాకుళం రిమ్స్, టెక్కలి ఆసుపత్రుల్లో ప్రత్యేక వార్డుల ఏర్పాటు.13 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో (జఎజ) ఐసోలేషన్ సౌకర్యాలు.డీఎంహెచ్ఓ, డీసీహెచ్ఎస్‌ల నుంచి ప్రత్యేక మార్గదర్శకాలు.

## శ్రీ శ్రీ కండిగలమ్మ పోతురాజు స్వామి వార్ల ఆషాడ మాస బోనాల పండుగ కార్యక్రమం



గోపాలపురం నియోజకవర్గ ప్రతినిధి జులై 21 ( ద్వారకా తిరుమల శివారులో ఉన్న శ్రీ శ్రీ కండిగలమ్మ పోతురాజు స్వామి వార్ల ఆషాడ మాస బోనాల పండుగ గురువారం మధ్యాహ్నం 1.00 గంటల నుండి ద్వారకా తిరుమల మండలం గుండుగోలను గ్రామం గంగానమ్మ వారి ఆలయం నుండి బయలుదేరి బోనాలు అమ్మవారికి సార కార్యక్రమం నిర్వహించబడును ఈ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు ద్వారకాతిరుమల పరిసర గ్రామాల అమ్మవారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉన్నందున భద్రత ఏర్పాట్లు అమ్మవారిని దర్శించే భక్తులకు ఇటువంటి ఇబ్బందులు కలకకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఆలయ వంశపారంపర్య ధర్మకర్త చిలుకూరి ధర్మారావు తెలిపారు ప్రతి ఒక్కరు ఆషాడ మాసం బోనాల పండుగ కార్యక్రమాన్ని కనులారా వీక్షించి అమ్మవారిని దర్శించి అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించవలసిందిగా ఆలయ ధర్మకర్త చిలుకూరి ధర్మారావు తెలియజేశారు.

## మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయండి..ఎమ్మెల్యే అమిలినేని

### ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలసిన మున్సిపల్ కమీషనర్



కళ్యాణదుర్గం ఆర్టిఐ గోవిందు జులై 21కళ్యాణదుర్గం మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని, అలాగే మున్సిపల్ కాంప్లెక్స్ నిర్మాణం, డంప్ యార్డ్ తొలగించి పూర్తి స్థాయిలో అభివృద్ధి జరిగేలా చూడాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మున్సిపల్ కమీషనర్ రామకృష్ణా రెడ్డికి తెలిపారు..కళ్యాణదుర్గం మున్సిపాలిటీ నూతన కమీషనర్ గా నియామకమైన రామకృష్ణా రెడ్డి నేడు ఎమ్మెల్యే కార్యాలయం ప్రజావేదిక నందు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ని మర్యాదపూర్వకంగా కుటుంబ సభ్యులతో కలసి శాలువాతో సన్మానించడం జరిగింది..

## కళ్యాణదుర్గం ప్రాంతంలో నైపుణ్యం కలిగిన క్రీడాకారులు ఉన్నారు..ఎమ్మెల్యే అమిలినేని

### కూటమి ప్రభుత్వంలో విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు..



కళ్యాణదుర్గం ప్రతినిధి బి గోవిందు జులై 21విద్యార్థులకు డొక్కాసీతమ్మ పేరుతో నాణ్యమైన భోజనం అందిస్తున్నాంక్రీడల్లో రాణించి మంచి పేరు తీసుకురావాలిక్రీడలను ప్రోత్సహించేందుకు ఎస్సార్సీ ట్రస్ట్ నుంచి కలెక్టర్ కు 2 లక్షలు అందించనున్నాంనాకు ఓపిక ఉన్నంత వరకు విద్యార్థులకు అండగా ఉంటాప్రభుత్వ బడుల్లో నాణ్యమైన, ఉన్నత విద్యను అభ్యసించిన ఉపాధ్యాయులు ఉన్నారు.అమరావతి ఛాంపియన్స్ నియోజకవర్గ క్రీడా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే అమిలినేనిపాలవాయి పాఠశాలను విద్యా నిలయంగా తీర్చిదిద్దుతాంఎంతమంది పిల్లలు చదువుతున్న వారి అందరికి రేపటి రోజు తల్లికివందనం 29నుంచి ప్రభుత్వ బడుల్లో 9, 10, ఇంటర్ విద్యార్థులకు సైకిళ్ళు అందిస్తాం కళ్యాణదుర్గం ప్రాంతంలో క్రీడల పట్ల చిత్తశుద్ధితో పాటు నాణ్యమైన క్రీడాకారులు ఉన్నారని వారికి మరింత ప్రోత్సాహం అందిస్తామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు. నేడు కళ్యాణదుర్గం పట్టణంలోని కరణం చిక్కప్ప క్రీడా మైదానంలో అమరావతి ఛాంపియన్ నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలను అధికారులు, స్థానిక టీడీపీ నాయకులతో కలసి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు లాంచనంగా ప్రారంభించారు..క్రీడాకారులతో కలసి వాలిబాల్, బాస్కెట్ బాల్ ఆడి వారిలో మరింత జోష్ నింపారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవ తీసుకుని విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే కాకుండా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పేరుతో సన్న బియ్యంతో నాణ్యమైన ఆహారాన్ని అందిస్తున్నారని, అలాగే చదువుతో పాటు క్రీడల పట్ల కూడా విద్యార్థులను మొగ్గు చూపేలా వారికి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారని తెలిపారు..20 ఏళ్లుగా విద్యార్థులకు బాసటగా నిలుస్తున్నామని, ఊపిరి ఉన్నంత వరకు కూడా విద్యార్థులకు అన్ని రకాలుగా అండగా ఉంటానని, త్వరలోనే జిల్లాలో క్రీడలను ప్రోత్సహించేందుకు జిల్లా కలెక్టర్ ని కలసి ఎస్సార్సీ ట్రస్ట్ చైర్మన్ గా 2 లక్షల రూపాయలు అందిస్తానని, పాలవాయి పాఠశాలను మరింత అభివృద్ధి చేస్తామని, అక్కడే ఒక హాస్టల్ కూడా నిర్మించి విద్యా నిలయంగా మారుస్తామని తెలిపారు..ఈ నెల 29 నుంచి గ్రామాలలోనే ప్రభుత్వ పాఠశాలల్లో 9, 10, ఇంటర్ చదువుతున్న గ్రామీణ విద్యార్థులకు ఉచితంగా సైకిళ్ళను స్వంత నిధులతో అందిస్తామని తెలియజేశారు.

## మెగా పీటీఎం (ఎంఈజిఎ పిటిఎం)కు ఆహ్వానం




కళ్యాణదుర్గం ప్రతినిధి బి గోవిందు జులై 21కళ్యాణదుర్గం నియోజవర్గం కుందుర్పి మండలం అపిలేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జూలై 24వ తేదీన నిర్వహించనున్న మెగా పీటీఎం (ఎంఈజిఏ పిటిఎం 3.1) సమావేశానికి అపిలేపల్లి, జానంపల్లి, మందలపల్లి గ్రామాలకు చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యావేత్తలు, మహిళా సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు,దాతలు, పూర్వ విద్యార్థులు, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, పాఠశాల శ్రేయోభిలాషులు తప్పనిసరిగా హాజరై తమ విలువైన సూచనలు, సలహాలు అందించి పాఠశాల అభివృద్ధికి సహకరించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.సి. తిమ్మప్ప, ఉపాధ్యాయులు, పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

## చిరు వ్యాపారులకు అండగా లయన్స్ క్లబ్ -- గొడుగుల పంపిణీలో పాల్గొన్న ఏపీటీపీసీ చైర్మన్ వజ్జ బాబూరావు గారు



శ్రీకాకుళం జిల్లా పలాస చిరు వ్యాపారుల సంక్షేమమే సమాజ అభివృద్ధికి పునాదని ఏపీటీపీసీ చైర్మన్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వజ్జ బాబూరావు పేర్కొన్నారు. పలాస క్యాజు ల్యాండ్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చిరు వ్యాపారులకు ఉచితంగా గొడుగులు పంపిణీ చేసే కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వజ్జ బాబూరావు వర్తకులకు గొడుగులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు, వర్షాలు లెక్కచేయకుండా జీవనోపాధి కోసం వీధుల్లో వ్యాపారం చేసే చిరు వర్తకులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అలాంటి వారికి రక్షణగా నిలిచే గొడుగులను అందించడం అభినందనీయమైన సేవా కార్యక్రమమని పేర్కొన్నారు. సమాజంలోని వివిధ వర్గాల అవసరాలను గుర్తించి సేవా కార్యక్రమాలు చేపడుతున్న లయన్స్ క్లబ్ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.సేవా కార్యక్రమాల ద్వారా సమాజంలో మానవతా విలువలు మరింత బలోపేతం అవుతాయని, ప్రతి ఒక్కరూ తమ వంతు సామాజిక బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ప్రజలకు అవసరమైన సమయంలో సేవ చేయడం గొప్ప దాతృత్వమని, ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని ఆకాంక్షించారు.లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పి. శివకుమార్ మాట్లాడుతూ సామాజిక సేవే తమ సంస్థ ప్రధాన లక్ష్యమని, భవిష్యత్తులో కూడా విద్య, వైద్యం, పర్యావరణం, పేదల సంక్షేమం వంటి రంగాల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పి. శివకుమార్, కార్యదర్శి ఎం. కామేశ్వరరావు, ట్రెజరర్ వి. రామారావు, సభ్యులు శివానంద స్వామి, వెంకటరాజు, నాగేశ్వరరావు, కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీఈఓల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వాన్ని కోరుతూ నిరసన



కళ్యాణదుర్గం ప్రతినిధి బి గోవిందు జులై 21కళ్యాణదుర్గం డివిజన్‌లో ఏపీ ఎన్జీఓస్ అసోసియేషన్ సభ్యులు ఎంపీఈఓల (ఎం.పి.ఈ.ఓ.ఎస్) నిరసన కార్యక్రమంలో పాల్గొని వారి న్యాయమైన డిమాండ్లకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీఈఓలు తమ



ఆరు ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు.వేతనాల పెంపు,శాశ్వత ఉద్యోగ రక్షణ, నాన్-సాంక్షన్ పోస్టులను సాంక్షన్ పోస్టులుగా మార్చడం, ఈహెచ్ఎస్ (ఈ.హెచ్.ఎస్) ద్వారా ఆరోగ్య కార్డుల మంజూరు, ప్రమాద బీమా సౌకర్యం, మహిళా ఉద్యోగులకు శిశు సంరక్షణ సెలవులు (చైల్డ్ కేర్ లీవ్) కల్పించాలని వారు డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో ఏపీ ఎన్జీఓస్ అసోసియేషన్ కళ్యాణదుర్గం తాలూకా యూనిట్ ప్రధాన కార్యదర్శి ఎన్. రాకేష్, అసోసియేట్ ప్రెసిడెంట్ గంగరాజు, కంబదూరు తాలూకా యూనిట్ కార్యదర్శి చల్లా కిషోర్ చౌదరి, ఉపాధ్యక్షుడు జాన్సన్, సభ్యులు వీరశేఖర్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉద్యోగుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు సంఘటిత పోరాటమే మార్గమని సంఘ నాయకులు పేర్కొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తా: ఎ.పి.టీ.ఎఫ్ మండల అధ్యక్షురాలు బి.ఆర్. శిరీష



గోవిందు జులై 21కుందుర్పి,మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, బెస్తరపల్లిలో ఎస్జీ ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న బి.ఆర్. శిరీషను ఎ.పి.టి.ఎఫ్-1938 కుందుర్పి మండల శాఖ అధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలరాజు, ఉపాధ్యాయులు పద్మావతి, వాణి, నేత్రవతి తదితరులు ఆమెను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా శిరీష మాట్లాడుతూ, తనకు మండల అధ్యక్షురాలిగా అవకాశం కల్పించిన ఎ.పి.టి.ఎఫ్ జోన్, జిల్లా, రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కేంద్రానికి మారుమూల ప్రాంతమైన బెస్తరపల్లి గ్రామానికి చెందిన, ఉమ్మడి రాష్ట్రంలో ఎ.పి.టి.ఎఫ్ రాష్ట్ర, జిల్లా స్థాయిలో సేవలందించిన ఆర్. హనుమంతప్పను స్ఫూర్తిగా తీసుకుని సంఘ బలోపేతంతో పాటు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడతానని అన్నారు.అనంతపురం జిల్లాలో మహిళకు ఎ.పి.టీ.ఎఫ్ మండల అధ్యక్ష పదవి దక్కడం గర్వకారణమని పేర్కొంటూ, ఈ అవకాశం కల్పించిన ఎ.పి.టి.ఎఫ్ సీనియర్ ఉద్యమ నాయకులు బీసీ తిమ్మప్ప, బొమ్మయ్య, రవికుమార్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా, రాష్ట్ర స్థాయి ఉద్యమాల్లో చురుకుగా పాల్గొని

## 80 ఏళ్లుగా ప్రాథమిక హక్కుకు దూరమైన కమ్మకొత్తూరు హరిజనవాడ... శాశ్వత పరిష్కారమే లక్ష్యం -- దండి నరేంద్ర



శ్రీకాళహస్తి నియోజకవర్గం, (21.07.2026):శ్రీకాళహస్తి మండలం, కమ్మకొత్తూరు హరిజనవాడలో గత 80 సంవత్సరాలుగా ప్రత్యేక శ్మశానవాటిక స్థలం మరియు అక్కడికి చేరుకునే శాశ్వత రహదారి లేకపోవడం అత్యంత విచారకరమని, ప్రతి మనిషికి గౌరవప్రదమైన అంతిమ సంస్కారాలు నిర్వహించుకునే అవకాశం కల్పించడం ప్రాథమిక మానవ హక్కు, అలాంటి కనీస సౌకర్యం దశాబ్దాలుగా లేకపోవడం సమర్థనీయం కాదు అని శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన నాయకులు దండి నరేంద్ర ఆవేదన వ్యక్తం చేసారు. ప్రస్తుతం గ్రామస్తులు అంత్యక్రియల కోసం దూర ప్రాంతానికి వెళ్లి, వ్యవసాయ పొలాల మీదుగా ప్రయాణించాల్సిన పరిస్థితి ఉందని, ముఖ్యంగా వర్షాకాలంలో ఈ సమస్య మరింత తీవ్రంగా మారి, బాధిత కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన చెందారు. స్థానిక జనసైనికులు, గ్రామ ప్రజల నుంచి సమస్యను తెలుసుకున్న అనంతరం వారితో సమగ్రంగా చర్చించి, అనువైన స్థలాన్ని స్వయంగా పరిశీలించానని, శాశ్వత పరిష్కారం కోసం అనుసరించాల్సిన చట్టబద్ధమైన విధానంపై గ్రామస్తులకు మార్గనిర్దేశం చేయగా, వారు ఏకాభిప్రాయంతో ముందుకు సాగేందుకు సిద్ధమయ్యారని ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించే వరకు సంబంధిత అధికారులతో నిరంతరం సమన్వయం చేస్తూ, ఎన్డీఏ ప్రభుత్వ సహకారంతో కమ్మకొత్తూరు హరిజనవాడకు ప్రత్యేక శ్మశానవాటిక స్థలం మరియు శాశ్వత రహదారి ఏర్పాటు జరిగేలా తన వంతు కృషిని కొనసాగిస్తానని హామీ ఇచ్చారు. ప్రజల ప్రాథమిక అవసరాల పరిష్కారమే తమ ప్రాధాన్యమని, ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన జీవనం, గౌరవప్రదమైన అంతిమ సంస్కారాలు అందే సమాజ నిర్మాణమే తమ సంకల్పం అని ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీకి నిధులు ఎక్కడి నుంచి వస్తాయి?.. సొంత ఆదాయం పెంచడంలో ఎందుకు వెనుకబాటు?




కౌతాళం, ప్రతినిధి: జులై 21)గ్రామ పంచాయతీ అభివృద్ధి పూర్తిగా ప్రభుత్వ నిధులపైనే ఆధారపడాల్సిన అవసరం లేదు. చట్టం ప్రకారం పంచాయతీలు తమ పరిధిలోని పన్నులు, ఫీజులు, అద్దెలు మరియు ఇతర వనరుల ద్వారా కూడా సొంత ఆదాయాన్ని సమకూర్చుకోవచ్చు. అయితే అనేక గ్రామాల్లో ఈ ఆదాయ వనరులను పూర్తిస్థాయిలో వినియోగించకపోవడంతో అభివృద్ధి పనులు మందగిస్తున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.పంచాయతీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వివిధ పథకాల కింద నిధులు వస్తాయి. అదేవిధంగా ఇంటి పన్ను, ఖాళీ స్థల పన్ను, వ్యాపార లైసెన్స్ ఫీజులు, దుకాణాలు లేదా పంచాయతీ భవనాల అద్దెలు, మార్కెట్ ఫీజులు, నీటి వినియోగ రుసుములు వంటి మార్గాల ద్వారా కూడా ఆదాయం పొందే అవకాశం ఉంది. ఈ ఆదాయాన్ని పెంచేందుకు పంచాయతీలు ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది.అయితే కొన్ని చోట్ల పన్నుల వసూళ్లు సక్రమంగా జరగకపోవడం, పంచాయతీ ఆస్తులను ఆదాయ వనరులుగా మార్చడంలో నిర్లక్ష్యం, బకాయిల వసూళ్లపై దృష్టి లేకపోవడం, ఖాళీగా ఉన్న పంచాయతీ స్థలాలు మరియు భవనాలను వినియోగించకపోవడం వంటి కారణాలతో సొంత ఆదాయం ఆశించిన స్థాయికి చేరడం లేదని స్థానికులు అంటున్నారు.నిపుణుల అభిప్రాయం ప్రకారం, ప్రతి గ్రామ పంచాయతీ ఏటా సొంత ఆదాయం పెంచేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, పన్నుల వసూళ్లను పారదర్శకంగా నిర్వహించి, పంచాయతీ ఆస్తులను సమర్థంగా వినియోగిస్తే ప్రభుత్వ నిధులపై ఆధారపడే పరిస్థితి కొంతవరకు తగ్గే అవకాశం ఉంది.

### ప్రజలు లేవనెత్తుతున్న ప్రశ్నలు:

కౌతాళం పంచాయతీకి ఏడాదికి ఎంత సొంత ఆదాయం వస్తోంది?ఇంటి పన్ను, నీటి పన్ను, ఇతర బకాయిల వసూళ్లు ఎంత శాతం పూర్తయ్యాయి?పంచాయతీకి చెందిన దుకాణాలు, భవనాలు, ఖాళీ స్థలాల ద్వారా ఎంత ఆదాయం వస్తోంది?సొంత ఆదాయం పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ ఎందుకు చేపట్టలేదు పన్నులు చెల్లిస్తున్న ప్రజలకు తగిన మౌలిక సదుపాయాలు ఎందుకు కల్పించలేకపోతున్నారు?గ్రామాభివృద్ధి అనేది కేవలం ప్రభుత్వ నిధులతోనే సాధ్యమయ్యేది కాదు. పంచాయతీ తనకు ఉన్న ఆదాయ వనరులను సమర్థంగా వినియోగించి, సొంత ఆదాయాన్ని పెంచితేనే గ్రామంలో రహదారులు, డ్రైనేజీలు, తాగునీటి సౌకర్యాలు, పారిశుద్ధ్యం వంటి మౌలిక వసతులను మెరుగుపరచడం సాధ్యమవుతుంది. కౌతాళం పంచాయతీ కూడా ఈ దిశగా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## రైతులు ఆరుతడి పంటలపై దృష్టి సారించేలా ప్రోత్సహించాలి.

సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి.

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) జూలై 21ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురుస్తున్నందున రైతులు ఆరుతడి పంటలపై దృష్టి సారించేలా వ్యవసాయ శాఖ అధికారులు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి వ్యవసాయం, విద్యుత్, వైద్యం, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో గూగుల్ మీట్ ద్వారా మాట్లాడారు. ప్రతి గ్రామంలో కూరగాయల విత్తనాల ప్యాకెట్లను ఉచితంగా అందజేయడం జరిగిందని, రైతులు కూరగాయల సాగుతో పాటు ఆయిల్ పామ్ తోటల సాగు చేసేందుకు సహకరించాలన్నారు. విబిజి రాంజీ పథకంపై అవగాహన కలిగించాలని, వనమహోత్సవంలో భాగంగా లక్ష్యం మేరకు మొక్కలను నాటాలన్నారు. పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో కమ్యూనిటీ ఇంకుడు గుంతల నిర్మాణంతోపాటు అవసరమైన చోట బోర్ వెల్స్ రీఛార్జెస్ చేయించాలన్నారు. పైప్ లైన్స్ లీకేజీలతో తాగునీరు కలుషితం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈనెల 22న మండల స్థాయిలో, 23 నుంచి గ్రామస్థాయిలో సభలు నిర్వహించి ఈ అంశాలపై ప్రజలకు అవగాహన కలిగించాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరప్ప, డిఎంహెచ్వో సంధ్య కిరణ్మయి, డిఆర్డిఓ ముషాహిదా బేగం, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి వెంకటనారాయణ, డిపిఓ శ్రీకాంత్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు. .

## యువకుడు ఆత్మహత్య

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)పెళ్లి కావడం లేదనే మనస్తాపంతో యువకుడు ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.మందమర్రి ఎస్సై సురేష్ తెలిపిన వివరాల ప్రకారం అందుగుల పేటకు చెందిన ట్రాక్టర్ డ్రైవర్ మృతుడు కొమ్ము రాజు(32),అతనికి 32ఏళ్లు వచ్చినా ఇంకా వివాహం కాకపోవడం,ఎన్ని సంబంధాలు చూసినా కుదరకపోవడంతో గత కొంతకాలంగా తీవ్ర మనస్తాపంతో ఉన్నాడని తెలిపారు.ఈనెల 21న ఉదయం కుటుంబ సభ్యులు సమీపంలోని పొలంలోకి వెళ్లిన సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు.తమ్ముడు కొమ్ము సాగర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని,మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## మంచిర్యాల పోలీస్ స్టేషన్ సందర్శించిన డీసీపీ..



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ డీసీపీ ఎ భాస్కర్ మంచిర్యాల పట్టణ పోలీస్ స్టేషన్‌ను మంగళవారం సందర్శించారు.ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను,సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు.అనంతరం రిసెప్షన్,స్టేషన్ రికార్డులను తనిఖీ చేసి సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు,సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు.స్టేషన్ పరిధిలో అధికంగా నమోదవుతున్న నేరాలు,రౌడీ షీటర్ల వివరాలు,అనుమానితుల ప్రస్తుత పరిస్థితులపై ఆరా తీశారు.స్టేషన్‌వారీగా బ్లూ కోల్ట్స్,పెట్రో కార్ సిబ్బంది పనితీరు,వారి విధుల నిర్వహణ సమయాలను కూడా తెలుసుకున్నారు.తెలంగాణ ప్రభుత్వం,డీజీపీ ఆదేశాల మేరకు కేసుల వివరాలను సీసీటీఎన్ఎస్ లో సకాలంలో నమోదు చేయాలని,సాక్ష్యాధారాలను డిజిటల్ రూపంలో అప్‌లోడ్ చేయాలని,వీడియో ఆధారిత దర్యాప్తుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.సంఘటన స్థలాల వీడియో చిత్రీకరణ,సాక్షుల వాంగ్మూలాల వీడియో రికార్డింగ్ వంటి అంశాలు కేసుల్లో శిక్షలు పడేందుకు దోహదపడతాయని తెలిపారు.ప్రతి స్టేషన్ అధికారి తప్పనిసరిగా రౌడీ షీటర్ల నివాసాలను సందర్శించి వారి స్థితిగతులపై ప్రత్యక్షంగా ఆరా తీయాలని సూచించారు.గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాల క్రయవిక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించి,మత్తు పదార్థాల నియంత్రణకు నిరంతరం కృషి చేయాలని స్టేషన్ అధికారులను ఆదేశించారు.నేరాల నియంత్రణకు విజిబుల్ పోలీసింగ్ అత్యంత అవసరమని,పోలీసులు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించడంతో పాటు ఆకస్మిక వాహన తనిఖీలు చేపట్టాలని సూచించారు.మంచిర్యాల పట్టణం వ్యాపార కేంద్రంగా,రైల్వే అనుసంధానం కలిగిన ప్రాంతంగా ఉండటంతో ఆస్తి సంబంధిత నేరాల నివారణకు బీట్ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయాలని అధికారులను ఆదేశించారు.బంగారు దుకాణాలు,బ్యాంకులు,ఏటీఎంలు,ఆర్థిక సంస్థల వద్ద పగలు,రాత్రి వేళల్లో ఆయుధాలతో ప్రత్యేక పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు.ప్రజలు,వ్యాపార సంస్థల యజమానులు తప్పనిసరిగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని,కాలనీలు,జనసాంద్రత అధికంగా ఉన్న ప్రాంతాల్లో కమ్యూనిటీ సీసీ టీవీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## లక్ష్యసాధనకు ఆత్మవిశ్వాసమే ఆయుధం: బషీరా బేగం



హైదరాబాద్, జూలై 21(లోకల్ గైడ్) ఆత్మవిశ్వాసం, అంకితభావం, కష్టపడి పోరాడే తత్వం ఉంటేనే జీవితంలో ఉన్నత విజయాలు సాధించగలమని మాజీ డీఎస్పీ, హైదరాబాద్ మహిళా జైలు మాజీ సూపరింటెండెంట్ బషీరా బేగం పేర్కొన్నారు. మలక్‌పేట్‌లోని డాన్ హైస్కూల్‌లో మంగళవారం "విద్యార్థినులు--ఉజ్వల భవిష్యత్తు" అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రస్తుతం పోటీ ప్రపంచంలో విద్యార్థినులే ముందంజలో ఉన్నారన్నారు. విద్యతో పాటు వైద్యం, ఇంజినీరింగ్, సాంకేతికత, పరిశోధన తదితర రంగాల్లో మహిళలు విశేష ప్రతిభ కనబరుస్తూ సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని చెప్పారు. అన్ని రంగాల్లో మహిళల భాగస్వామ్యం పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థినులు కూడా ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని సూచించారు.రాష్ట్రస్థాయి నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో జరిగే పోటీ పరీక్షలకు సిద్ధమై ప్రతిభను చాటాలని ఆమె పిలుపునిచ్చారు. డాన్ విద్యాసంస్థలు బాలికల విద్యకు ఇస్తున్న ప్రాధాన్యాన్ని అభినందించిన ఆమె, తాను మహిళా జైలు సూపరింటెండెంట్‌గా ఉన్న సమయంలో మహిళా ఖైదీలతో పాటు ఉన్న ఐదేళ్లలోపు చిన్నారులకు డాన్ హైస్కూల్ ఉచితంగా విద్య అందించడం అభినందనీయమని పేర్కొంటూ సంస్థ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.మహిళా ఖైదీల



సాధికారత కోసం చంచల్‌గూడ మహిళా జైలు ఆధ్వర్యంలో తొలిసారిగా పెట్రోల్ బంకు ఏర్పాటు చేసేందుకు చేపట్టిన చర్యలను కూడా ఈ సందర్భంగా ఆమె గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో డాన్ విద్యాసంస్థల చైర్మన్ ఫజల్ ఉర్ రహ్మాన్ ఖుర్రం, షజియుల్లా ఫిరాసత్, రంగారెడ్డి జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యులు, తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ సయ్యద్ ఇక్రాముల్లా హుసైనీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలి...

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సూచించారు.మంగళవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు,ఈఆర్ఓ లు,ఎఈఆర్ఓ లతో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియ పురోగతిపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను అన్ని జిల్లాలలో వేగవంతంగా పూర్తి చేసి,భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన కాలపట్టికను ఖచ్చితంగా అమలు చేయాలని తెలిపారు.అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు,అనర్హుల పేర్ల తొలగింపు,ఓటరు వివరాల సవరణ వంటి ప్రక్రియలను పారదర్శకంగా,నిబంధనల ప్రకారం నిర్వహించాలని తెలిపారు.బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి సమగ్ర సమాచారాన్ని సేకరించాలని,ప్రజలకు అవసరమైన అవగాహన కల్పిస్తు దరఖాస్తులను స్వీకరించి త్వరితగతిన పరిశీలించాలని తెలిపారు.అందిన ఫారాలు,దరఖాస్తులను ఎలాంటి జాప్యం లేకుండా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని తెలిపారు.ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఎటువంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రతి దరఖాస్తును నిష్పక్షపాతంగా పరిశీలించి,భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.జిల్లాల వారీగా పురోగతిని ప్రతిరోజు సమీక్షిస్తూ,పెండింగ్ దరఖాస్తులను వేగంగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతు భారత ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను అధికారుల సమన్వయంతో వేగవంతం చేస్తున్నామని,నిర్ణీత గడువులోగా ప్రక్రియ పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.బూత్ స్థాయి అధికారులు, మబూత్ స్థాయి ఏజెంట్లు,వాలంటీర్లు,యువత సమన్వయంతో ప్రక్రియ వేగవంతానికి కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య,మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు,ప్రత్యేక ఉపపాలన అధికారి చంద్రకళ,జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ గురుకుల విద్యా సంస్థల్లో మిగిలిన సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్లు.



రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యా సంస్థల్లో మిగిలిన సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్ల కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కో ఆర్డినేటర్ మంగళవారం ఓ ప్రకటనలో వెల్లడించారు. రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ మల్కాజ్గిరి, హైదరాబాద్ జిల్లాలోని గిరిజన గురుకుల విద్యాలయాలలోని 2026-27 విద్యా సంవత్సరానికి గాను 5 నుంచి 9 తరగతులలో మిగిలిన సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్ల ద్వారా భర్తీ చేయనున్నట్లు తెలిపారు. 5వ తరగతిలో మిగిలిన ఉన్న ఖాళీల సీట్లకు అన్ని కేటగిరిల అభ్యర్థులకు 6 నుంచి 9వ తరగతి వరకు గిరిజన (ఎస్ టి) విద్యార్థులకు మాత్రమే స్పాట్ అడ్మిషన్ల కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. పూర్తి సమాచారం కోసం ఫోన్ నెంబర్లు రంగారెడ్డి జిల్లా 9490233477, వికారాబాద్ జిల్లా 9441731398, హైదరాబాద్, మేడ్చల్ 9440829022, సంగారెడ్డి జిల్లా 9849237238 లలో సంప్రదించాలని సూచించారు.

## ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా తాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి .

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్. క్షేత్రస్థాయిలో ప్రత్యేక అధికారులు వారానికి రెండుసార్లు తప్పనిసరిగా పర్యటించి హాస్టళ్లు, గ్రామపంచాయతీలు, పీహెచ్‌సీలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, వ్యవసాయ కేంద్రాలను పరిశీలించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో ఎక్కడా తాగునీటి కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారులు తమ పరిధిలోని హాస్టళ్లు, ప్రభుత్వ పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలను వారానికి రెండుసార్లు సందర్శించి నివేదికలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కు సమర్పించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిని పరిశీలించడంతో పాటు, గుడిసెల్లో నివసిస్తున్న అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. హాస్టళ్లు, అంగన్‌వాడీ కేంద్రాలు, కేజీబీవీలు, గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, మోడల్ స్కూళ్లలో తాగునీటి సమస్య లేకుండా చూడాలని, మిషన్ భగీరథ నీటి సరఫరా షెడ్యూల్ ప్రకారం అందించాలని ఆదేశించారు.మునుగోడు ప్రాంతంలో తాగునీటి సమస్య ఎక్కువగా ఉన్నందున బోర్ల మరమ్మతులు చేసి ప్రత్యామ్నాయ నీటి వనరులు సిద్ధంగా ఉంచాలని, గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీల్లో అవసరమైన చోట ప్రత్యామ్నాయ నీటి సరఫరా చర్యలు చేపట్టాలని అన్నారు.ప్రతి అధికారి తనిఖీలకు సంబంధించిన 7 రిజిస్టర్లను తప్పనిసరిగా నిర్వహించాలని, రికార్డులు సక్రమంగా లేకపోతే షోకాజ్ నోటీసులు జారీ చేస్తామని హెచ్చరించారు. జిల్లా స్థాయిలోనే కాకుండా క్షేత్రస్థాయిలో కూడా ఫుడ్ సేఫ్టీ ప్రమాణాలు పాటించాలని, ఆహారం మరియు తాగునీటి నాణ్యతను నిరంతరం తనిఖీ చేయాలని ఆదేశించారు. పాఠశాలలు, హాస్టళ్లలో కిచెన్ గార్డెన్లను ప్రోత్సహించాలని సూచించారు.వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పంటల మార్పుపై అవగాహన కల్పించాలని, నీటి లభ్యత తక్కువగా ఉన్నందున ఆరుతడి పంటలు సాగు చేసేలా ప్రోత్సహించాలని చెప్పారు. కందులు, పెసర్లు వంటి విత్తనాలను అందుబాటులో ఉంచాలని, అవసరమైన రైతులకు వెంటనే సరఫరా చేయాలని ఆదేశించారు.మిషన్ భగీరథ ద్వారా రైతు వేదికలు, గ్రామాలు, ప్రభుత్వ సంస్థలకు నిరంతర తాగునీటి సరఫరా ఉండేలా చూడాలని సూచించారు. చిట్యాల ప్రాంతంలో రహదారులపై చెత్త పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలని,2 బీహెచ్‌కే కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని తెలిపారు.,ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులను ప్రత్యేక దృష్టితో స్వీకరించి, త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూళ్లలో ఖాళీగా ఉన్న సీట్లను పేద విద్యార్థులకు వెంటనే భర్తీ చేసి వారికి విద్యావకాశాలు కల్పించాలని చెప్పారు.

,,అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో టాయిలెట్లు, కిచెన్లు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైన మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలని సూచించారు. వి బి జి రామ్ ద్వారా అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టాలని ఆదేశించారు.పట్టణ ప్రాంతాల్లో నూతన గృహాలు నిర్మించే వారు తప్పనిసరిగా ఇంకుడు గుంతలు నిర్మించుకునేలా మున్సిపాలిటీలు ప్రచారం నిర్వహించాలని, అనుమతుల జారీ సమయంలో ఈ నిబంధనను అమలు చేయాలని సూచించారు.వీఓ భవనాల నిర్మాణంలో జిల్లాకు 981 భవనాలు మంజూరవగా, ఇప్పటికే 720 . శంకు స్థాపన, చేశామని మిగిలిన వాటిని త్వరగా పూర్తి చేస్తే రాష్ట్రంలో జిల్లా అగ్రస్థానంలో నిలుస్తుందని తెలిపారు. ఈ భవనాల ద్వారా మహిళా సంఘాలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, ధాన్యం నిల్వ సౌకర్యం కూడా కలుగుతుందని పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని, ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో సుమారు

4,000 . టార్గెట్ ఆయిల్ పామ్ మొక్కల లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు ఆసక్తి గల రైతులను ప్రోత్సహించాలని సూచించారు. అవసరమైన మొక్కలు, విత్తనాలు, మార్కెటింగ్ సదుపాయాలను శాఖ ద్వారా కల్పిస్తామని, రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు . ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి ,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి,

మిషన్ భగీరథ ,ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ నాగేశ్వరరావు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## జోగులాంబ గద్వాల్ పోలీస్

గద్వాల్ రూరల్ పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీ.. సేవాభావంతో ప్రజల విశ్వాసమే పోలీసింగ్‌కు బలం: జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావులి

స్టేషన్ పరిశుభ్రత, రికార్డులు, సిబ్బంది కిట్, క్రైమ్ వాహనాల తనిఖీ.. నూతన కాంపౌండ్ వాల్, పార్కింగ్ షెడ్ ప్రారంభంలి

నాణ్యమైన దర్యాప్తు, కమ్యూనిటీ పోలీసింగ్, సాంకేతిక పరిజ్ఞాన వినియోగం తో నేరాల నియంత్రణకు ఎస్పీ దిశానిర్దేశంలి



జోగులాంబ గద్వాల ప్రతినిధి (లోకల్ గైడ్ ) జులై 21వార్షిక తనిఖీలలో భాగంగా మంగళవారం గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్ ను సందర్శించి, పోలీసుల సిబ్బంది గౌరవ వందనం స్వీకరించి, పార్కింగ్ షెడ్, న్యూ కాంపౌండ్ వాల్ లను ఇనాగ్రేషన్ చేయడశీతో పాటు, మెన్ యూనిఫామ్ టర్న్ ఔట్, కిట్ ఆర్టికల్స్, స్టేషన్ రికార్డ్స్, పరిసరాలను జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాస రావు, ఐ. పి. ఎస్., తనిఖీ చేశారు. పోలీసు ఉద్యోగం కేవలం విధి నిర్వహణ మాత్రమే కాకుండా, అది ప్రజల పట్ల ఉన్న బాధ్యత, సేవా భావం, మరియు చట్ట పరిరక్షణ అధికారాల సమన్వయంతో కూడిన పవిత్రమైన సేవ అని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిసరాల శుభ్రత, సిబ్బంది బ్యారెక్స్, స్టేషన్ రికార్డుల మెయింటేనెన్స్ ను పరిశీలించారు. సిబ్బంది కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేస్తూ.. కిట్ ఆర్టికల్స్ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న స్వాధీనం చేసుకున్న/ కేసులో ఉన్న వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ రికార్డులను తనిఖీ చేస్తూ ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తును చేయాలని, ఆస్థి సంబంధిత నేరాలకు సంబంధించి, అధిక నేరాలు జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పార్ట్స్ లు గా గుర్తించి, పగలు, రాత్రి బీట్ డ్యూటీల ద్వారా నిఘా కట్టుదిట్టం చేయాలని సూచించారు. రిసెప్షన్ సిబ్బంది స్టేషన్ కు వచ్చిన ప్రతి దరఖాస్తును ఆన్లైన్ లో నమోదు చేయాలని, ఫిర్యాదిదారులతో మర్యాదగా మాట్లాడాలని అన్నారు. పోలీస్ అధికారులు తమకు కేటాయించిన గ్రామాలపై పూర్తి అవగాహన ఉండాలని, గ్రామ పెద్దలతో, యువతతో సత్సంబంధాలు కలిగి ఉండాలని అన్నారు. స్టేషన్ పరిధిలో గల రౌడీ, సస్పెక్ట్, హిస్టరీ షీటర్లను చెక్ చేస్తూ ఆన్లైన్ రికార్డులో నమోదు చేయాలన్నారు. ఇతర ప్రాంతాల్లో ఉండే వారి షీట్స్ ను సంబంధిత ప్రాంతాలలోని స్టేషన్ హౌస్ ఆఫీసర్ లకు పంపాలని తెలిపారు. అలాగే పాపిలోన్ డివైస్ ను వినియోగించి అనుమానిత వ్యక్తుల వేలిముద్రలను చెక్ చేస్తూ.. పాత నేరస్తులను గుర్తించాలని అన్నారు. నేరాల అదుపు, జరిగిన నేరాలను ఛేదించడంలో ఉపయోగపడే సిసి కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ.. ప్రజలే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా వారికి అవగాహన కల్పించాలని అన్నారు. స్టేషన్ రికార్డులైన ఎస్.సి.ఎచ్. పార్ట్ 1 -- 5, జనరల్ డైరీ, ఎఫ్.ఐ.ఆర్. ఇండెక్స్, ఆల్ఫాబీటికల్ ఇండెక్స్, డ్యూటీ రోస్టర్, విస్టింగ్ నోట్ బుక్స్, రౌడీ, సస్పెక్ట్ షీట్స్, గన్ లైసెన్స్ రిజిస్టర్, ఎల్.ఎల్.ఐ., గవర్నమెంట్ ప్రాపర్టీ రిజిస్టర్, ప్రాసెస్ రిజిస్టర్, మొదలగున్నవి చెక్ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. సిబ్బందికి వర్టికల్ వారీగా విధులను కేటాయించాలని ఎస్సై కి సూచించడం జరిగింది. రోడ్డు ప్రమాదాల నివారణకు, సైబర్ నేరాల నివారణకు వివిధ స్కూల్స్ కళాశాలలు, పని ప్రదేశాలలో కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా అవగాహన కల్పించాలని అన్నారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా ప్రతి రోజు వాహనాల తనిఖీ నిర్వహిస్తూ, ట్రాఫిక్ నియమాలు పాటించని వాహనదారులపై చర్యలు తీసుకోవాలని, అనుమానిత వాహనాలను అదుపులోకి తీసుకోవాలని అన్నారు. బ్లూ కోల్ట్స్ సిబ్బంది ప్రతి పాయింట్ ను తనిఖీ చేయాలని, డయల్ -100 కాల్స్ కు త్వరితగతిన స్పందించాలని సూచించారు. మారుతున్న సమాజానికి అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ అందుబాటులోకి తీసుకువచ్చిన సీసీటీఎన్ఎస్ - 2.0, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, టీఎస్-కాప్, ఈ-సాక్ష్య, టెక్ డాటం, ఐరాడ్ దర్పణ్, సీఈఐఆర్, సైబర్ క్రైమ్ నేరాల నియంత్రణ, సీడీఆర్, సిఇఐఆర్ పోర్టల్, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్, బాడీ ఓన్ కెమెరాల వంటి సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లు నేరాల అదుపునకు, జరిగిన నేరాలను ఛేదించడానికి ఉపయోగకరంగా ఉన్నాయి. ఇట్టి అప్లికేషన్ల పై పూర్తి స్థాయిలో పట్టు సాధించి, నేరాల నియంత్రణలో కీలకంగా వ్యవహరించాలని సిబ్బందికి సూచించడం జరిగింది, ఇప్పుడు నేర్చుకున్న పని మీ సర్వీస్ మొత్తం ఉపయోగపడుతుందన్నారు. సిబ్బంది తో జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ..... పోలీసు ఉద్యోగం కేవలం విధి నిర్వహణ మాత్రమే కాకుండా, అది ప్రజల పట్ల ఉన్న బాధ్యత, సేవా భావం, మరియు చట్ట పరిరక్షణ అధికారాల సమన్వయంతో కూడిన పవిత్రమైన సేవ అని తెలిపారు. పోలీసు సిబ్బంది ప్రతి చర్య ప్రజల నమ్మకాన్ని గెలుచుకునేలా ఉండాలని, సేవాభావం మరియు నిజాయితీతో విధులు నిర్వర్తించడం ద్వారా సమాజంలో మంచి మార్పు తీసుకురావచ్చని సూచించారు. విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేయాలని. ఎవరికి కేటాయించిన విధులను వారు సక్రమంగా నిర్వర్తించి నప్పుడే పోలీసు శాఖకు మంచి పేరు వస్తుందని అన్నారు. డ్యూటీ పరంగా లేదా వ్యక్తిగతంగా ఎలాంటి సమస్య ఉన్న నేరుగా నా దృష్టికి తీసుకు రావచ్చు అన్నారు. ఓకే చోట పని చేస్తున్నప్పుడు ఫ్రెండ్స్ లాగా కలిసి మెలసి ఉండాలని, పాజిటివ్ ఆలోచనలతో పని చేయాలని అన్నారు. ప్రజలు పోలీస్ యూనిఫామ్ కు ఎంతో గౌరవం ఇస్తారో అంతే గౌరవం తో బాధ్యతగా విధులు నిర్వహించాలని అన్నారు. విధులను, పర్సనల్ లైఫ్ ను బాలన్స్ చేసుకొని ముందుకెళ్లాలని సూచించారు. పోలీస్ స్టేషన్, రికార్డుల మెయింటెనెన్స్, సిబ్బంది పనితీరు పై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం గద్వాల్ రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో జిల్లా ఎస్పీ గారు, డిఎస్పీ మొక్కలు నాటారు...

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\